Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శనివారం, నవంబర్ 30, 2024 | సంపుటి - 20 | సంచిక 61 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.




## పెరిగిన చలి తీవ్రత

**న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతగా నమోదు**



హైదరాబాద్ : రాష్ట్రంలో చలి తీవ్రత పెరగుతున్నది. సంగారెడ్డి జిల్లాలోని న్యాల్కల్‌లో రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్ర వారం ఉదయం న్యాల్కల్‌లో 7.9 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత రికార్డయింది. కోహిర్‌లో 9.2 డిగ్రీలు, గుమ్మడిదలలో 9.2, సత్వార్‌లో 9.3, మెదక్ జిల్లా శివ్వంపేటలో 8.9, సిద్దిపేట జిల్లా పోతిరెడ్డిపేటలో 10.9 డిగ్రీలు నమోదయింది.

2లో



## పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఆందోళనలు

### సోమవారానికి సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ : భారత పారిశ్రామికవేత్త అదానీ అవినీతి అంశం, యూపీలోని సంభల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలు పార్లమెంట్ శీతాకాల సమావేశాలను కుదిపేస్తున్నాయి. ఈ అంశాలపై విపక్షాలు నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. సభలో చర్చకు పట్టు బడుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తున్నారు. దీంతో పార్లమెంట్ ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి.

# ఐక్యతే మన ఆయుధం

## పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం

- ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి
- పార్టీ విజయమే తమ గెలుపుగా భావించాలి
- మూడు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు ఆశించినట్లుగా లేవు
- ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది
- పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు తప్పవు
- కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే
- సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక నిర్ణయాలు

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కఠిన నిర్ణయాలు అవసరమని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉపయోగిస్తున్న ఈవీఎంలపై కూడా పలు అనుమానాలు ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. శుక్రవారం దిల్లీలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు.**



న్యూఢిల్లీ : మహారాష్ట్ర, హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని దెబ్బ తగలడంపై కాంగ్రెస్ లోతుగా విశ్లేషిస్తోంది. పార్టీలో ఐక్యత లేకపోవడం, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం వంటివి ఎన్నికల్లో కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాయని, ఈ విషయంలో కఠిన క్రమశిక్షణ అవసరమని ఖర్గే అభిప్రాయపడ్డారు. కలిసికట్టుగా పోరాడకుండా, ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటుంటే ప్రత్యర్థులను ఎలా ఓడించగలం? అని ప్రశ్నించారు. కఠిన నిర్ణయాలు తీసుకోవడం అవసరమన్న ఖర్గే, ఈ ఫలితాల నుంచి ఇప్పటికైనా పాఠాలు నేర్చుకోవాలని పార్టీ నేతలకు హితబోధ చేశారు. "పార్టీలో క్రమశిక్షణ చాలా అవసరం. ఎట్టి పరిస్థితుల్లోనూ అందరం ఐక్యంగా ఉండాలి. ఇదే మన ఆయుధం. పార్టీ విజయమే తమ గెలుపు అని ప్రతి ఒక్కరూ అనుకోవాలి. పార్టీ బలంపైనే మన శక్తి ఆధారపడి ఉంటుందని భావించాలి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ తన పనితీరుతో నూతనోత్సాహంతో పునరాగమనం చేసింది. మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మాత్రం పార్టీ ఆశించినట్లుగా లేవు. 2లో

# మండలి ఎన్నికలకు రంగంసిద్ధం

- ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు
- ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్
- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ




తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి.

హైదరాబాద్ : గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు ముఖేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు ముఖేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు.

మిగతా 2లో


## మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

### బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా.. 9 మంది మృతి



గోండియా : మహారాష్ట్రలో ఘోర ప్రమాదం జరిగింది. ఓ బైక్‌ను తప్పించబోయి బస్సు బోల్తా పడటంతో 9 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గాయపడ్డారు. ఈ ఘటన రాష్ట్రంలోని గోండియా జిల్లాలో చోటు చేసుకుంది. భండారి నుంచి గోండియా వెళుతున్న బస్సుకు కోహ్‌మారా హైవే వద్ద ఎదురుగా బైక్ వచ్చింది. 2లో

## లగచర్ల భూసేకరణ నిలిపివేత



హైదరాబాద్ : గిరిజన, దళిత పేద రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ చేసిన పోరాటంతో రేవంత్ రెడ్డి సర్కార్ దిగొచ్చింది. లగచర్ల భూసేకరణను నిలిపివేసింది. ఈ మేరకు శుక్రవారం నాడు ఒక ప్రకటన విడుదల చేసింది. లగచర్ల ఫార్మాపై అభిప్రాయ సేకరణకు వెళ్లిన కలెక్టర్, అధికారులపై రైతుల దాడి ఘటనను ముందుగా పసిగట్టలేకపోవడం నిఘా వైఫల్యమేనన్న విమర్శలు వెల్లువెత్తాయి. లగచర్ల ఘటన అనంతరం అరెస్టులు, పోలీసుల మోహరింపులతో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగానే ఉన్నది.

మిగతా 2లో

## యూపీలో దారుణం..

### నర్సుపై సామూహిక అత్యాచారం

జలౌన్ : ఉత్తరప్రదేశ్‌లోని జలౌన్ జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. ఇద్దరు వ్యక్తులు ఓ నర్సుపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు.. మరో మరో నలుగురు ఆమెను పట్టుకుని బంధించారు. అనంతరం ఆమెపై కర్రతో దాడి చేశారని, ఆపై ఆమె ప్రైవేట్ పార్ట్స్‌లో కారం పొడి పోసి, కర్రను చొప్పించి తీవ్రంగా దాడిచేసినట్లు బాధితురాలి కుటుంబం పేర్కొంది. ఈ దారుణ ఘటన చురి? పోలీస్ స్టేషన్ ప్రాంతంలో జరిగింది.. అయితే ఆ మహిళ మరో వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందని, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారని పోలీసులు చెబుతున్నారు. ఆమె కొన్ని తీవ్ర ఆరోపణలు చేసిందని, దాని ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు 2లో

# బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితందక్కుతుంది

## బోనస్ తీసుకున్న రైతుల్లో ఆనందం

- రైతుబంధు కంటే బోనస్సే ఇవ్వాలని రైతుల అభిప్రాయం
- రైతులంటే అందరికీ దానం చేసే జాతి
- వాతావరణానికి అనుగుణంగా పంటలు పండించాలి
- రైతు పండుగ వేదికలో తుమ్మల నాగేశ్వరరావు



హైదరాబాద్ : రైతులంటే అందరికీ దానం చేసే జాతి అని, వాతావరణానికి అనుగుణంగా అన్నదాతలు పంటలు పండించాలని స్టేట్? అగ్రికల్చర్? మినిస్టర్? తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో జరిగిన రైతు పండుగ వేదికగా మంత్రి తుమ్మల మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు మహబూబ్‌నగర్‌కు జీవనాడిగా అభివర్ణించారు. పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు ఉందని, ఇకపై పాలమూరుకు వేరే ప్రాంతాల నుంచి వలసలు రావాలని కోరారు. ఇక్కడి నుంచి వెళ్లకూడదన్న ఆయన, రైతులకు ఎన్ని బాధలున్నాయో.. ప్రభుత్వానికి అన్ని సమస్యలున్నాయని పేర్కొన్నారు. 2లో

# తెలంగాణరాష్ట్రసమితికి జన్మస్థలం కరీంనగర్

- పరిస్థితుల కారణంగా మరోసారి పోరుబాట
- రాష్ట్ర సాధనలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యం
- మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్ అనిపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. కరీంనగర్ జిల్లా అలుగునూరు చౌరస్తాలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ కార్యక్రమానికి కేటీఆర్ హాజరై ప్రసంగించారు. రాష్ట్రంలోని పరిస్థితుల కారణంగా మరోసారి పోరాట బాట పట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ కృషి అనన్యసామాన్యమైనదని కేటీఆర్ కొనియాడారు. కేసీఆర్ పదవులు ఆశించకుండా తెలంగాణ కోసం కృషి చేశారని తెలిపారు. కేసీఆర్ అనేది పేరు కాదు.. తెలంగాణ పోరు అని పేర్కొన్నారు. కేసీఆర్ పోరాటంతోనే తెలంగాణ సాధించామని తెలిపారు. కానీ ఆనాడు ఉద్యమంలో అడ్రస్ లేని వాళ్లు ఇవాళ తెలంగాణ గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు.

మిగతా 2లో

# పెరిగిన చలి తీవ్రత

ఇక ఆదిలాబాద్‌లో 9.7 డిగ్రీలు, పటాన్‌చెరులో 12.2, హనుమకొండలో 13.5, రామగుండంలో 13.8, నిజామాబాద్‌లో 14.3 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. కాగా, రాష్ట్రంలోని 31 జిల్లాల్లో 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రతలు నమోదు కావడం చలి తీవ్రతకు అద్దంపడుతున్నది. ఉదయం 8 దాటినా ప్రజలు ఇండ్ల నుంచి బయటకు రావాలంటే వణికిపోతున్నారు. చలిమంటలు వేసుకుని కాచుకుంటున్నారు. గురువారం ఆదిలాబాద్ జిల్లా భీమ్‌పూర్-టీలో అత్యల్పంగా 8.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన విషయం తెలిసిందే. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ)లో 8.8 డిగ్రీలు, సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్‌లో 9.4 డిగ్రీలు, మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.5 డిగ్రీలు, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో 10 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత నమోదైంది. నిజామాబాద్ జిల్లా జుక్కల్‌లో 10.4 డిగ్రీలు, సిద్దిపేట జిల్లా కోట్‌గిరిలో 10.4, కొండపాకలో 10.6 డిగ్రీలు, నిర్మల్ జిల్లా పెంబిలో 10.7 డిగ్రీలు, వికారాబాద్ జిల్లా మరిపల్లిలో 10.8 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

# పార్లమెంట్ శీతాకాల సమావేశంలో ఆందోళనలు

గత మూడు రోజులుగా ఎగువ, దిగువ సభల్లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. నాలుగోరోజైన శుక్రవారం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. లోక్‌సభ మధ్యాహ్నం 12 వరకూ వాయిదా పడగా.. రాజ్యసభ ఏకంగా సోమవారానికి వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు ఉభయసభలు ప్రారంభమయ్యాయి. సమావేశాలు మొదలవ్వగానే ఎగువ సభలో ప్రతిపక్ష ఎంపీల నిరంతర నినాదాలతో సభా కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో చైర్మన్ జగదీప్ ధన్‌ఖర్ సభ్యుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సభను డిసెంబర్ 2వ తేదీ (సోమవారానికి)కి వాయిదా వేశారు. సోమవారం 11 గంటలకు తిరిగి సమావేశం కానున్నట్లు ప్రకటించారు. అటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి. అదానీ వ్యవహారంపై చర్చకు విపక్షాల పట్టుతో గందరగోళం తలెత్తింది. దీంతో స్పీకర్ ఓం బిర్లా సభను మధ్యాహ్నం 12 వరకు వాయిదా వేశారు.

# యూపీలో దారుణం..

చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చురీ? పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతంలో ఆమె స్టాఫ్ నర్స్‌గా పనిచేస్తున్నట్లు మహిళ భర్త తెలిపారు. ఆమె గురువారం ఉదయం 9 గంటల సమయంలో స్కూటర్‌పై ఆసుపత్రికి వెళుతుండగా కొంతమంది వ్యక్తులు ఆమెను అడ్డగించి పొలాల్లోకి బలవంతంగా తీసుకెళ్లినట్లు తెలిపారు. ఆమె తనకు ఫోన్ చేసి జరిగిన విషయం చెప్పిందని.. ఒక వ్యక్తి, అతని మేనల్లుడు.. మరికొందరు ఆమెను కొట్టినట్లు చెప్పిందన్నారు.. నలుగురు వ్యక్తులు ఆమెను పట్టుకొనగా.. ఇద్దరు వ్యక్తులు ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పిందని తెలిపారు. ఈ ఘటనపై అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (జలాన్) ప్రదీప్ కుమార్ వర్మ మాట్లాడుతూ.. ఒక మహిళను కొట్టినట్లు సమాచారం అందుకున్న పోలీసు బృందం సంఘటనా స్థలానికి చేరుకుని ఆమెను చికిత్స కోసం ఆసుపత్రికి తీసుకెళ్లిందన్నారు. మహిళ అదే గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహేతర సంబంధం కలిగి ఉందన్నారు.. ఆ వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు ఆమెను కొట్టారన్నారు. పోలీసు బృందం ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లిందని.. ఈ క్రమంలో ఆమె కొన్ని తీవ్రమైన ఆరోపణలు చేసిందన్నారు.. ఈ ఘటనపై తాము కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని.. అసలు విషయం త్వరలోనే తెలుస్తుందని చెప్పారు.
సహకార సొసైటీలు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు సమానంగా ఐఆర్

# యూనివర్సిటీ, ప్రభుత్వ రంగ సంస్థ ఉద్యోగులకు వర్తింపు

## సమాన మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం

## మూల వేతనంపై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

హైదరాబాద్ : తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గత కొన్నిరోజులుగా ప్రజా విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లతో సమానంగా సహకార సొసైటీలు, ప్రభుత్వ రంగ సంస్థలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ఐఆర్/మధ్యంతర భృతి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మూల వేతనంపై 5 శాతం ఐఆర్ (మధ్యంతర భృతి) మంజూరు చేస్తూ ఆర్థిక శాఖ శుక్రవారం నాడు ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ రంగ సంస్థలు, సహకార సొసైటీలు, యూనివర్సిటీ ఉద్యోగులకు ప్రస్తుతం అందుతున్న మూలధన వేతనంపై 5 శాతం మధ్యంతర భృతి మంజూరు చేస్తూ తెలంగాణ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. ఈ రంగంలోని ఉద్యోగులకు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. క్రితం ఏడాది అక్టోబర్ లో ప్రభుత్వ ఉద్యోగులు, ఫించన్ దారులకు తెలంగాణ ప్రభుత్వం మధ్యంతర భృతిని పెంచింది. అప్పుడు ప్రభుత్వ ఉద్యోగులు మాత్రమే ఆ నిర్ణయంతో లబ్ధి పొందారు. కాగా.. వారికి సైతం అప్పట్లో 5 శాతమే మధ్యంతర భృతిని అందించారు. ఇప్పుడు.. ప్రజా విజయోత్సవాల నేపథ్యంలో మిగతా ఉద్యోగుల నుంచి వస్తున్న వినతులను పరిగణలోకి తీసుకున్న తెలంగాణ ప్రభుత్వం.. అందరికీ మేలైన నిర్ణయం తీసుకోవాలని భావించింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ రంగ ఉద్యోగులకు సైతం మధ్యంతర భృతిని మంజూరు చేస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# శాస్త్రవేత్తల వినూత్న ఆవిష్కరణ

## రొయ్య పొట్టుతో విత్తనం జట్టు

హైదరాబాద్ : వృథాగా పడేసే రొయ్య పొట్టుకు పలు సేంద్రీయ పదార్థాలను కలిపి విత్తనాలపై పొరలుగా చేసి నాటడం ద్వారా అధిగ దిగుబడితో పాటు చీడపీడల నివారణ, భూసార సంరక్షణతో మొక్కలకు రక్షాకవచంగా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు నిరూపించారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని జాతీయ నూనెగింజల పరిశోధన సంస్థ (ఐఐవోఆర్) శాస్త్రవేత్తలు ఆర్డీ ప్రసాద్, కేఎస్‌వీ పూర్ణచంద్రికలు ఐదు సంవత్సరాల పాటు పరిశోధన చేసి మండలి (ఐకార్) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ టీఆర్ శర్మ, ఐఐవోఆర్ డైరెక్టర్ ఆర్కే మాథుర్‌లు గురువారం రాజేంద్రనగర్‌లోని ప్రధాన కార్యాలయంలో బయో పాలిమర్‌ను ఆవిష్కరించారు. రొయ్య పొట్టును శుద్ధి చేసి, ద్రవంగా మార్చి దానికి మొక్కలకు మేలు చేసే ట్రైకోడెర్మా, ఇతర సూక్ష్మ పోషకాలు, జీవ, సేంద్రీయ పదార్థాలను కలిపి ఆ మిశ్రమాన్ని విత్తనాలకు పొరలుగా చేయించారు. వాటిని వికారాబాద్ జిల్లాలోని గిరిజన తండాల్లో ప్రయోగాత్మకంగా సాగు చేయించగా, మంచి ఫలితాలు వచ్చాయి. బయో పాలిమర్ ఆధారిత సీడ్ కోడింగ్ విధానానికి బయో పాలిమర్ పేరిట దరఖాస్తు చేసుకోగా, వినూత్న ఆవిష్కరణగా పేటెంట్ లభించింది. బయోపాలిమర్‌ను రైతులకు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా హైదరాబాద్‌కు చెందిన శ్రీకర్ బయోటెక్, కోల్‌కతాకు చెందిన ఎదుకా ఆగ్రోటెక్ సంస్థలతో ఐఐవోఆర్ అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు బయోపాలిమర్‌ను ఎకోమెర్ పేరిట శుక్రవారం నుంచి మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నామని శ్రీకర్ బయోటెక్ ఛైర్మన్ శ్రీనివాస రావు వెల్లడించారు.

# ఐక్యతే మన ఆయుధం

ఇండియా కూటమి పార్టీలు నాలుగు రాష్ట్రాలకు గాను రెండు రాష్ట్రాల్లో ప్రభుత్వాలను ఏర్పాటు చేశాయి. కానీ మన పార్టీ పనితీరు ఆశించిన విధంగా లేదు. ఇది భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీకి సవాల్‌గా మారతుంది" అని ఖర్గే తేల్చి చెప్పారు."సమయానుకూలంగా వ్యూహరచన చేసి పార్టీని బలోపేతం చేసేందుకు నేతలంతా మరింతగా కష్టపడాలి. అసెంబ్లీ ఎన్నికలకు కచ్చితంగా ఏడాది ముందు నుంచే సిద్ధం కావాలి. ఓటర్ల జాబితాలను పరిశీలించాలి. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (%జుఎవీ%) ఎన్నికల ప్రక్రియను అనుమానాస్పదంగా మార్చాయి. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా జరిగేలా ఎలక్షన్ కమిషన్? వ్యవహరించాలి. లోక్‌సభ ఎన్నికల్లో మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీ (ఎంవీఏ) కూటమి సాధించిన ఫలితాలు, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లోని ఫలితాలు చూసి రాజకీయ విశ్లేషకులు కన్ఫ్యూజన్‌లో పడ్డారు" అని ఖర్గే అన్నారు. "కాంగ్రెస్ కచ్చితంగా ఎన్నికల వ్యూహాన్ని మెరుగుపరుచుకోవాలి. క్యాంపెయిన్‌ను మెరుగుపరిచేందుకు, తప్పుడు సమాచారాన్ని ఎదుర్కోవడానికి మెరుగైన మార్గాలను అభివృద్ధి చేసుకోవాలి. దేశంలో ప్రజల ఎజెండాను అమలు చేసేందుకు కాంగ్రెస్ అధికారంలోకి రావడం చాలా ముఖ్యం. లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్? పార్టీ ఆశించిన ఫలితాలు సాధించలేదు. ఇది పెద్ద కుదుపే అని చెప్పవచ్చు. కనుక పార్టీ బలోపేతానికి కఠినమైన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. ఈ ఫలితాలతో నిరాశ చెందడం కాకుండా, పార్టీని బలోపేతం చేసేందుకు క్షేత్రస్థాయి నుంచి ఏఐసీసీ వరకు మార్పులు తీసుకురావాలి" అని ఖర్గే సూచించారు.

# బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుంది

వచ్చే నాలుగేళ్లలో మహబూబ్‌నగర్‌లోని ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇరిగేషన్ ప్రణాళిక రూపొందించాల్సి ఉందని, రాష్ట్రానికి పెట్టుబడి పెట్టే జిల్లా మహబూబ్‌నగర్ కావాలని ఆకాంక్షించారు. బోనస్ తీసుకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్న మంత్రి, బోనస్ వల్ల రైతుకు రూ.12 వేల నుంచి రూ.15వేలు వస్తున్నాయని స్పష్టంచేశారు. బోనస్ వల్ల కష్టపడే రైతులకే ఫలితం దక్కుతుందని, రైతుబంధు కంటే బోనస్ బాగుందని కొందరు రైతులు చెబుతున్నారని వ్యాఖ్యానించారు. ఒకానొక సందర్భంలో రైతుబంధు కాదు, బోనస్ ఇవ్వాలని రైతులు అంటున్నారని పలికారు. రైతుల అనుభవాల ప్రకారం నిర్ణయాలు తీసుకుంటామన్న ఆయన, రైతుకు మేలు చేసే నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు. అన్నదాతలు తమకు ఏ పథకం మంచిదో చెబితే, ఆ స్కీములనే కొనసాగిస్తామని అన్నారు. అన్నీ చేస్తామని కల్లబొల్లి కబుర్లు చెప్పమన్న తుమ్మల, అది చేస్తాం.. ఇది చేస్తాం.. అని రైతులను ఆశలు పల్లకిలో ఊరేగించమని పునరుద్ఘాటించారు. న్యాయంగా, ధర్మంగా ప్రభుత్వం చేయాల్సిందంతా చేస్తామని మంత్రి తుమ్మల అన్నారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మంత్రి తుమ్మల తీవ్రంగా ఆరోపించారు. అంతకముందు జరిగిన సభల్లో మంత్రి మాట్లాడుతూ, సన్నబియ్యానికి బోనస్ కచ్చితంగా ఇస్తామని డిసెంబరు 7లోగా రైతు రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేస్తామని, కేబినెట్ సబ్-కమిటీ రిపోర్ట్? వచ్చిన తర్వాత రైతుభరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్, బీజేపీలు ఆయా పార్టీలో అంతర్గత ఆధిపత్యం కోసమో అధికారంలోకి రావాలన్న ఆత్రుతలోనో రైతాంగాన్ని బలిపెట్టవద్దని మంత్రి తీవ్రంగా ధ్వజమెత్తారు.

# తెలంగాణ రాష్ట్ర సమితికి జన్మస్థలం కరీంనగర్

ఆనాడు ఉద్యమంలో మన మీదకు తుపాకీ తీసుకొచ్చినోడు ఇవాళ మాట్లాడుతున్నాడని రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు నాంపల్లి దర్గా దగ్గర అడుక్కుతినే వాళ్లని తెలంగాణ ప్రజల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి ఇవాళ అదృష్టవంతుడు.. అధికారం ఆయన దగ్గర ఉందని కేటీఆర్ అన్నారు. అధికారం నీ దగ్గర ఉండొచ్చు కానీ.. తెలంగాణ ప్రజల అభిమానం మాత్రం కేసీఆర్‌కు, గులాబీ జెండాకే ఉందని స్పష్టం చేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అరచేతిలో వైకుంఠం చూపించారని కాంగ్రెస్ నాయకులపై మండిపడ్డారు. దొంగ మాటలు, నంగనాచి కబుర్లు చెప్పి నువ్వు గెలవచ్చు కానీ.. ఏ రోజుకైనా తెలంగాణ చరిత్ర రాసిన రోజు కేసీఆర్ హిమాలయ పర్వతమంతా ఎత్తులో ఉంటే.. కనీసం ఆయన కాలి గోటికి కూడా సరిపోని పాత్రలో ఉంటావనేది అక్షర సత్యమని చెప్పారు. దమ్ముంటే నీ ఏడాది పాలనపై ప్రజలు ఏమనుకుంటున్నారో తెలుసుకునేందుకు రాష్ట్రంలోని ఏ ఊరికైనా, ఏ తండాకైనా, ఏ బస్తీకైనా వెళ్లమని సవాలు విసిరారు. కాంగ్రెస్ ఏడాది పాలనతో తెలంగాణలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరని కేటీఆర్ అన్నారు. ఆఖరకు గురుకులాల్లో ఉండే పిల్లలు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. హాస్టల్‌లో బువ్వ తిని ఆస్పత్రి పాలయ్యే పరిస్థితి ఉందని మండిపడ్డారు. హాస్టల్ విద్యార్థులు తిండి కోసం అలమటిస్తున్నారని అన్నారు. ఇది ఏడాది పాలనలో రాష్ట్ర పరిస్థితి అని అన్నారు. ఈ పాటి దానికి విజయోత్సవాలు చేసుకుంటున్నారని మండిపడ్డారు. వచ్చే నాలుగేళ్లు ప్రజల పక్షాన ఉద్యమిద్దామని బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు.

# రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ సక్సెస్

## సిద్దిపేటలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసిన హరీశ్‌రావు

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. సిద్దిపేటలో మాజీ మంత్రి హరీష్‌రావు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని రంగదాంపల్లిలో అమరులవీరుల స్థూపం దగ్గర అంజలి ఘటించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న దీక్షా దివస్ కార్యక్రమంలో మాజీ మంత్రి జోగు రామన్న, ఎమ్మెల్యే అనిల్ యాదవ్, జిల్లా బీఆర్ఎస్ ఇన్‌చార్జి గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్ ఆధ్వర్యంలో దీక్షా దివస్ నిర్వహిస్తున్నారు. వరంగల్‌లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా జరుగుతోంది. నారాయణపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్‌లో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. నల్లగొండ జిల్లా క్లాక్ టవర్ సెంటర్‌లో జిల్లా ఇన్‌చార్జి మన్నెం శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు. మహబూబాబాద్ జిల్లాలో మాజీ మంత్రి రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ తదితరులు దీక్షా దివస్‌లో పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, ఇతర నేతలు దీక్షా దివస్ నిర్వహించారు. ములుగు జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మాజీ ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుగుతోంది. మెదక్‌లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిల ఆధ్వర్యంలో దీక్షా దివస్ వేడుకలు జరుగుతున్నాయి. జనగామ జిల్లాలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో దీక్షా దివస్ జరుపుకుంటున్నారు.

# ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

## రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి

### 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు

### నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్

### నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..

హైదరాబాద్ : అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు, పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12 రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

# మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ.

## లగచర్ల భూసేకరణ నిలిపివేత

అర్ధరాత్రి వేళ రేవంత్ సర్కార్ అండతో పోలీసులు చేసిన దమనకాండతో రాష్ట్రం అట్టుడికింది. దీంతో బాధితులకు బీఆర్ఎస్ అండగా నిలిచింది. వారిని జాతీయ మానవ హక్కుల కమిషన్ దగ్గర వరకూ తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్‌ఆర్సీ దీనిపై విచారణ కూడా చేపట్టింది. ఇలాంటి సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గడం గమనార్హం.

# మహారాష్ట్రలో ఘోర ప్రమాదం

ఈ బైక్‌ను తప్పించే క్రమంలో డ్రైవర్ బస్సును మరోవైపుకు తిప్పాడు. దీంతో బస్సు బోల్తా పడిందని ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. బోస్సు బోల్తా పడిన తర్వాత డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. పోలీసులు డ్రైవర్ కోసం గాలిస్తున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంపై బీజేపీ సీనియర్ నేత దేవేంద్ర ఫడ్నవీస్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం దురదృష్టకరమన్నారు. మృతులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు అవసరమైన వైద్య సాయం అందించాలని అన్నారు. ప్రమాదం విషయం తెలియగానే అధికారులు, వైద్యులు సంఘటన స్థలానికి వెళ్లారు.

# ములుగు జిల్లాలో మరో కొత్త మండలం

## మంత్రి సీతక్క చొరవతో నెరవేరిన కల

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, కాగా నూతనంగా ఏర్పాటైన మల్లంపల్లి మండల పరిధిలో మల్లంపల్లి, ఎండీ గౌడ్ పల్లి, పందికుంట, రాంచంద్రాపురం, కొడిశలకుంట, శివతండా, ముద్దునూరు తండా, దేవ నగర్, గుర్తూరు తండా, శ్రీనగర్ గ్రామపంచాయతీలు కొనసాగనున్నాయి. ప్రత్యేక మండలం ఏర్పాటు కోసం ఇక్కడి ప్రజలు కొన్నేళ్లుగా ఎదురు చూస్తుండగా.. ప్రభుత్వం ఇచ్చిన జీవో తో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. వాస్తవానికి మల్లంపల్లిని ములుగు మాజీ జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ నేత, దివంగత కుసుమ జగదీష్ పేరున ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. కానీ ప్రభుత్వం మల్లంపల్లి పేరుతోనే జీవో విడుదల చేయగా.. కొందరు బీఆర్ఎస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే స్థానికులు మాత్రం మల్లంపల్లిని ప్రత్యేక మండలం చేయాలనే డిమాండ్ తో చేసిన పాదయాత్రలు, ధర్నాలు, నిరసనలకు ఎట్టకేలకు మోక్షం కలిగిందంటూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇచ్చిన హామీని నెరవేర్చిన రాష్ట్ర మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ముస్లింల ఓటు హక్కు రద్దు చేయాలి

### మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీ

### స్వామీజీపై పోలీసులు కేసు నమోదు

న్యూఢిల్లీ, నవంబర్ 29 : ముస్లింలకు ఓటు హక్కు వద్దని... వారి ఓటు హక్కును రద్దు చేయాలంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటకలోని విశ్వ ఒక్కలిగ మహా సంస్థానం మఠాధిపతి కుమార చంద్రశేఖరనాథ స్వామీజీపై పోలీసులు కేసు నమోదు చేశారు. గత మంగళవారం భారతీయ కిసాన్ సంఘ్ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... ముస్లింలకు ఓటు లేకుండా చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. కనిపించిన భూములన్నీ తమవేనని వక్ఫ్ బోర్డు లాక్కోవడం ధర్మం కాదని చెప్పారు. మరోవైపు తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంతో చంద్రశేఖర స్వామీజీ క్షమాపణలు చెప్పారు.

# రైతును రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## • ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**బెజ్జంకి (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలోని తలారివానిపల్లి, వడ్లూరు, బేగంపేట, నర్సింహులపల్లి, దేవక్కపల్లి గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్ వాడి భవనం, మహిళా సంఘం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం భూమి పూజ చేశారు. అనంతరం బెజ్జంకి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు మేలు చేసే విధంగా కృషి చేస్తుందని, అందుకే రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూడడంకోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ అమలు చేసి, సన్నవడ్లకు 500 రూపాయల బోనస్ కూడా చెల్లిస్తున్నామని, సంక్రాంతి నాటికి రైతులకు రైతు భరోసా మొత్తాలను అందజేస్తామని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగా కాకుండా రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుగానే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రైతుల సౌలభ్యం కోసం సబ్సిడీ ఎరువులను, పనిముట్లను అందజేస్తున్నామని గత, ప్రస్తుత, ప్రభుత్వాల వైఖరులను బేరీజు వేసుకొని కాంగ్రెస్ పనితీరును గమనించి ప్రభుత్వానికి రైతులు అండగా నిలవాలని ప్రతిపక్షాల మాటలు నమ్మి రైతులు అధైర్య పడవద్దు అని వచ్చే నాలుగేళ్లలో ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రైతులకు ధీమా వ్యక్తంచేశారు.

# రోగులకు మెరుగైన సేవలు అందించాలి

## • ఆసుపత్రిలో రోగులకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలి
## • పెద్దపల్లి ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి లోకి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించాలనిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని ఆయుష్మాన్ భారత్ ఓపి రిజిస్ట్రేషన్, కంటి శస్త్ర చికిత్సల థియేటర్, ల్యాబ్, జనరల్ వార్డు, ఆపరేషన్ థియేటర్, డెంటిస్ట్ విభాగం, ఫిజియో థెరపీ విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆస్పత్రి ఎంట్రన్స్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఫిజియోథెరపీ క్రింద ప్రతి రోజు 15 రోగులకు చికిత్స అందిస్తున్నామని, ఈ సంఖ్య రెట్టింపు చేసే దిశగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థోపెడిక్, ఆపరేషన్లు జరిగిన రోగులకు అవసరమైన ఫిజియోథెరపీ మన వద్ద జరిగే విధంగా చూడాలని, ఫిజియోథెరపీ ఆర్థోపెడిక్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రామగిరి మండల కేంద్రంలో 'చలో హైదరాబాద్ మాలల సింహగర్జన' పోస్టర్లు ఆవిష్కరణ





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 29:** రామగిరి మండల కేంద్రంలో చలో హైదరాబాద్ "మాలల మహా సింహ గర్జన" కరపత్రం ను మాల నాయకులు విడుదల చేశారు. రామగిరి మండల కేంద్రంలోని డాక్టర్ "బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు "ఎస్సీ ఉప వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఈ మాలల ఆత్మీయ మహా సభకు ప్రతి ఒక్క మాల కంకణబద్ధులై తమ గురుతర భాద్యత ను నిర్వహించేందుకు కలిసికట్టుగా ఉంటాము అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా రామగిరి మండలం,కమాన్ పూర్ మండలం మాల నాయకులు కలిసికట్టుగా ప్రమాణం చేస్తూ మాలల మహా సింహ గర్జన కర పత్రాన్ని విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల మాల నాయకులు కాటం సత్యం, ఎరుకల ఓదెలు,రాసురి పెంటయ్య, ఎరుకల మనోహర్, జంజర్ల సంతోష్, రాంనగర్ శంకర్, మాణిక్యం, కమాన్ పూర్ మండల మాల నాయకులు భూపెల్లి మల్లేష్, దాసరి రామస్వామి, దాసరి రాంచందర్, గంట శ్రీనివాస్ మంథని మండల నాయకులు కొవ్వూరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని, జంజర్ల సుదర్శన్, నూకల సురేందర్, రావుల నాగేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలుస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## - అనారోగ్య బాధితులకు మంత్రి శ్రీధర్ బాబు భరోసా
## - రెండు లక్షల యాభై వేల ఎల్వోసీ మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 29:** రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ కి తెలంగాణ రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ రెండు లక్షల యాభై వేల ఎల్వోసీ మంజూరు చేసి ఇప్పించారు. మంథని నియోజకవర్గం రామగిరి మండల%శీ%లోని కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ కి ఊపిరితిత్తుల వైద్య చికిత్సకు సంబంధించి నిమ్స్ ఆసుపత్రి లో అనారోగ్యంతో చికిత్స పొందుతున్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి తెలుపగా వెంటనే సీఎమ్ఆర్ఎఫ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తం వీరికి రెండు లక్షల యాభై వేల ఎల్వోసీ మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది. రెండు లక్షల యాభై వేల రూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



# డిసెంబర్ 2 నుంచి టాస్క్ సెంటర్‌లో టెక్నికల్ ట్రైనింగ్ బ్యాచ్

## - డిగ్రీ/బీటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు టాస్క్ ట్రైనింగ్‌ని సద్వినియోగం చేసుకోవాలి
## - జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో ఏర్పాటు చేసిన టాస్క్ కేంద్రంలో మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు డిసెంబర్ 2 తారీఖు నుంచి ప్రారంభమవుతాయని, ఆసక్తిగల యువతీ యువకులు టాస్క్ రీజనల్ సెంటర్ లో క్లాసులకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. టాస్క్ అనేది పరిశ్రమకు నాణ్యమైన మానవ వనరులు, సేవలను అందించే లక్ష్యంతో పరిశ్రమలకు అకాడెమియా మధ్య సమన్వయాన్ని తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన లాభాపేక్ష లేని సంస్థ టాస్క్.పెద్దపల్లి రీజినల్ సెంటర్ లో డిసెంబర్ 2 నుండి బ్యాచ్ డిగ్రీ / బిటెక్ ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం పేరు నమోదు చేసుకొని, తరగతులకు హాజరు కావాలని టాస్క్ రీజినల్ హెడ్ సవీన్ రెడ్డి తెలిపారు.టాస్క్ ద్వారా 10 రోజులు సాఫ్ట్ స్కిల్స్ , ప్రోగ్రామింగ్ స్కిల్స్ పై శిక్షణ పూర్తి అయిన తరువాత ఉద్యోగ అవకాశాన్ని కల్పించడం జరుగుతుందని టాస్క్ ప్రతినిధులు తెలిపారు. మరిన్ని వివరాలకు తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ - టాస్క్ పెద్దపల్లి (పాత జాగృతి మండల సమాఖ్య భవనం) 9182117078 - 9395113738 సంప్రదించాలని తెలిపారు.

# గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రాములు యాదవ్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడుగా పెద్దపల్లి మండలం పెద్దకల్వలకు చెందిన సలేంద్ర రాములు యాదవ్ ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షులు పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ తెలిపారు. రాష్ట్ర కార్యదర్శిగా వేల్పుల నాగరాజు యాదవ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా తాత రాజు యాదవ్ ల నియామకం చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ గొర్రెల కాపరులు ఆర్థికంగా ఎదగాలనే ప్రధాన ఉద్దేశంతో ఏర్పడిన సంఘమే గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు పలమారు మల్లేష్ యాదవ్, గొడుగు రాజ కొమురయ్య, మామిండ్ల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, దాడి చంద్రమౌళి యాదవ్, మెండే అంజయ్య యాదవ్, తమ్మినవేని కొమురయ్య యాదవ్, బండ నిఖిల్ యాదవ్, అల్లి సురేష్ యాదవ్, అమ్ముల భూమయ్య యాదవ్, తాతరాజు యాదవ్, కే. శ్రీనివాస్ యాదవ్, జంగ మహేందర్ యాదవ్, పోల్ రాజు యాదవ్, శంకర్ యాదవ్, సమ్మయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్, నర్ల సాయి యాదవ్, బత్తుల లింగం యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



**సుల్తానాబాద్, నవంబర్ 29( ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని సుల్తానాబాద్ తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంఈఓ రాజయ్యలు అన్నారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల హైస్కూల్ ను అధికారులు సందర్శించారు. ప్రభుత్వం విద్యార్థులకు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, వారానికి రెండుసార్లు కోడి గుడ్లను విద్యార్థులకు అందించాలని నిర్వాహకులకు సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశామని తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో ఎంఈఓ అరేపల్లి రాజయ్య, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ద్వైపాక్షిక సంబంధాల పట్ల తుర్కియె ఆసక్తి: మంత్రి శ్రీధర్ బాబు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా (భారత్)తో ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపర్చుకునేందుకు ఆసక్తితో ఉన్నామని తుర్కియె దేశపు రాయబారి ఫిరట్ సునెల్ వెల్లడించారు. శుక్రవారం నాడు ఆయన ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సచివాలంయలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు అరగంట సేపు పరస్పర సహకారంపై చర్చించారు.తుర్కియె తెలంగాణాల మధ్య చారిత్రక, సాంస్కృతిక సంబంధాలు ఎంతో కాలంగా కొనసాగుతున్నాయని శ్రీధర్ బాబు అన్నారు. వ్యవసాయం, ఫార్మా, లైఫ్ సైన్సెస్, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులకు అనుకూల వాతారణం ఉందని ఆయన తెలిపారు. తుర్కియె పారిశ్రమిక ప్రతినిధుల బృందాన్ని పంపిస్తే వారు ఇక్కడి ఎకోసిస్టమ్ ను పరిశీలించే అవకాశం ఉంటుందన్న అభ్యర్థనకు రాయబారి ఫిరట్ సునెల్ సుముఖత వ్యక్తం చేసారు. భేటీలో తుర్కియె కాన్సుల్‌జనరల్‌ఓర్హాన్ యమన్ ఓకన్ కూడా పాల్గొన్నారు.

# సంపాదకీయం

## తెలంగాణలో మళ్లీ సెంటిమెంట్ రాజకీయం

అధికారంలో ఉన్నపుడు రాజకీయ పార్టీలకు గతం గుర్తుకు రాదు. పవర్ ఒకసారి చేజారాకే వాటికి తత్వం బోధపడుతుంది. ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో నెల కొన్న రాజకీయ పరిస్థితులు అందుకు తాజా ఉదాహరణ. ఆంధ్రప్రదేశ్ విషయాన్ని ప్రస్తుతానికి అటుంచితే...ప్రస్తుతం తెలంగాణలో రాజకీయాలు వాడివేడిగా సాగుతున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన నాటి టీఆర్ఎస్ ..ప్రస్తుత బీఆర్ఎస్ నేతలు గత ఎన్నికల్లో ఓటమిని ఇప్పటికీ జీర్ణించుకున్నట్టు లేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే నెల నాటికి ఏడాది పూర్తవుతుంది. కాబట్టి, తెలంగాణలో సమీపంలో ఎన్నికలు లేవు. మరో నాలుగేళ్ల తర్వాత ఎన్నికలు వస్తాయి. కేంద్రం జమిలీ ఎన్నికలు ఆలోచన చేస్తే.. మరో ఐదారు నెలలు ఆలస్యం అవుతుంది. ఎందుకంటే తెలంగాణ ఎన్నికలను లోక్ సభతోనే కలుపుతుంది కానీ ముందే నిర్వహించరు. అయినా రాజకీయాలు మాత్రం వేడి తగ్గడం లేదు. పోటాపోటీగా అధికార విపక్షాలు రాజకీయాలు చేస్తున్నాయి. తాజాగా సెంటిమెంట్ రాజకీయాలు కూడా ప్రారంభించాయి. తెలంగాణ సాధనలో కీలక ఘట్టం బావించే కేసీఆర్ ఆమరణ దీక్షను ప్రారంభించిన రోజును 'దీక్షా దివస్'గా బీఆర్ఎస్ పార్టీ సెలబ్రేట్ చేసుకుంటోంది. ఇందులో విశేషం ఏమీ లేదు. నిజానికి బీఆర్ఎస్ పార్టీ అస్థిత్వమే తెలంగాణ సెంటిమెంట్. దీక్షాదివస్ వెనక ఉన్నది తెలంగాణ ప్రజల్లో మరోసారి తెలంగాణ సెంటిమెంట్ ని రగిలించటం మినహా మరొకటి కాదు. అధికారంలో ఉన్నప్పుడు కూడా దీక్షా దివస్ నిర్వహించేవారు. కానీ అప్పట్లో క్యాడర్ సాదాసీదాగా చేసుకునేది. అధికార పార్టీగా ఉండటంతో అంత ఊపు ఉండేది కాదు. కానీ ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రభుత్వంపై పోరాటం చేయాల్సిన అవసరంలో ఉన్నారు. రాజకీయంగా యాక్టివ్ గా ఉండటానికి ఇది చాలా అవసరం. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు క్రెడిట్ మొత్తం తనదే అని దీని ద్వారా గులాబీ పార్టీ చెప్పదలుచుకుంది. ఆ పార్టీ నేతల ప్రకటనలను చూస్తే ఈ విషయం అర్థమవుతుంది. తెలంగాణలో ఏడాది కాంగ్రెస్ పాలన లోని వైఫల్యాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ కు ఈ సందర్భం ఒక వేదికైంది. మరోవైపు, తెలంగాణ ఏర్పాటు ఘనత తమదే అని కాంగ్రెస్ పార్టీ బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే కార్యక్రమం చేపట్టింది. తెలంగాణ ఏర్పాటుపై నాటి హోం మంత్రి చిదంబరం తెలంగాణ ప్రకటన రోజు 2009, డిసెంబర్ 9ని బీఆర్ఎస్ దీక్షా దివస్ కన్నా బలంగా ..ఘనంగా నిర్వహించాలన్న పట్టుదలతో కాంగ్రెస్ ఉంది. అంటే ఇప్పుడు తెలంగాణలో ఉత్సవాల రాజకీయం జోరుగా నడుస్తోందన్నమాట. చిదంబరం ప్రకటన వెలువడిన రోజును కాంగ్రెస్ తెలంగాణ ఇచ్చిన రోజుగా సంబరాలు చేయబోతున్నారు. సెక్రటేరియట్లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కూడా ఆవిష్కరించబోతున్నారు. తెలంగాణ తల్లి విగ్రహం ఎట్టి పరిస్థితుల్లోనూ గతంలో బీఆర్ఎస్ ÷నైల్ చేసిన విగ్రహం కాదు. అంతే కాదు పాలనలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా మూడో తేదీన బహిరంగసభ నిర్వహించాలనే ఆలోచనలో ఉన్నారు. అసలు తెలంగాణ అంటేనే ఓ ఎమోషన్ . పొలిటికల్ గా అది చాలా బలమైన ఆయుధం. ఇప్పుడు రెండు పార్టీలు మళ్లీ ఈ ఆయుధాన్ని తమ వద్దకు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాయని అర్థమవుతోంది. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడం ద్వారా చాలా నష్టపోయామని అనుకుంటున్న టీఆర్ఎస్ మరోసారి పాత చరిష్మాను పొందాలంటే ఉద్యమ గుర్తులన్నీ మళ్లీ ప్రజల ముందు ఉంచాలని అనుకుంటోంది. అందులో భాగమే దీక్షాదివస్. కాంగ్రెస్ కూడా సోనియా గాంధీ అంగీకరించకపోతే అసలు తెలంగాణ వచ్చేదే కాదని తెలంగాణ తల్లి సోనియా అని అంటున్నారు. వీరి పోటాపోటీ రాజకీయం మరోసారి తెలంగాణ రాజకీయాలను వేడెక్కిస్తోంది.

# పేదల బియ్యం స్మగ్లింగ్ కేంద్రంగా కాకినాడ



కాకినాడ ఓడ రేవు నుంచి బుధవారం పెద్దమొత్తంలో పేదల రేషన్ బియ్యం తరలింపు వ్యవహారం అలజడి రేపింది. యాంకరేజీ పోర్ట్ నుంచి పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 టన్నుల బియ్యంతో పాటు అదే పోర్టులో మరో నౌకలోకి బియ్యం ఎక్కించేందుకు వెళ్తున్న బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యాన్ని బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గుర్తించారు. మొత్తంగా ఆ బియ్యం విలువ 6 కోట్ల 64 లక్షల 60 వేల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే బియ్యం (పీడీఎస్) అడ్డదారిన కాకినాడ పోర్టు ద్వారా తరలిపోతోందని జిల్లా కలెక్టర్‌కు పక్కాగా సమాచారం వచ్చింది. వెంటనే ఆయన బార్జ్‌లు నిలిపే ప్రాంతం నుంచి పోలీస్, పోర్ట్, మెరైన్, రెవెన్యూ పౌర సరఫరాల బృందంతో కలిసి ఐదు నాటికల్ మైళ్ల (సుమారు తొమ్మిది కిలోమీటర్ల) దూరం సముద్రంలో ప్రయాణించి స్టెల్లా ఎల్ నౌక వద్దకు చేరుకున్నారు. ఆ నౌక పశ్చిమ ఆఫ్రికాకు వెళ్లేందుకు సిద్ధంగా ఉంది. సుమారు 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న ఈ నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడ్ కాగా అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం అని గుర్తించారు. నౌకలోని ఐదు కంపార్ట్‌మెంట్లలో ఉన్న బియ్యం నమూనాలను అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ రెండు నెలల కిందట జరిపిన తనిఖీల్లో సీజ్ చేసిన బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారెంటీతో విడుదల చేశారు. ఇప్పుడు పట్టుకున్న బియ్యం నిల్వలు అప్పటివేనా? లేదా లెక్కలోకి ఎక్కని వేరే నిల్వలా? అనే దానిని అధికారులు పరిశీలిస్తున్నారు. నౌకలో ఉన్న 640 టన్నుల బియ్యానికి సంబంధించి 22 ఎగుమతి కంపెనీల రశీదులు ఉన్నాయి. బార్జ్ ఐవీ 0073లో ఉన్న 1064 టన్నుల బియ్యం మరో రెండు కంపెనీలకు చెందినదిగా అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. అయితే, పట్టుబడిన బియ్యం ఇంకా సీజ్ చేయలేదు. ఆ బియ్యం రశీదులు తనిఖీ చేస్తున్నారు. తనిఖీలు పూర్తయ్యాక నిర్ణయం తీసుకుంటామని అధికారులు తెలిపారు. పేదల బియ్యం స్మగ్లింగ్‌కు కాకినాడ కేంద్రంగా మారినట్లు తమ ప్రభుత్వం మొదట్లోనే గుర్తించింది. అందుకే అక్కడి బియ్యం రవాణా కార్యకలాపాలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ బియ్యం విషయం తెలపగానే స్పష్టమైన ఆదేశాలు చ్చారు. కాకినాడ పోర్టులో ఇకపై కూడా ఇలాంటి దాడులు నిరంతరం కొనసాగుతాయని మంత్రి నాదెళ్ల మనోహర్ అంటున్నారు. కాగా, చిన్న జలమార్గంలోనే ఓ బార్జ్ ఉంచి.. అక్కడి నుంచే బియ్యం బస్తాలు లోడ్ చేసి షిప్ వద్దకు తీసుకెళ్తున్నారు. పోర్టు నుంచి లోడింగ్ జరగడం లేదు. అంటే, గతంలో ఏ స్థాయిలో బియ్యం అక్రమ రవాణా జరిగిందో అర్థం చేసుకోవచ్చు. ఇలాంటి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని ప్రభుత్వం అంటోంది. బియ్యం స్మగ్లింగ్‌పై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని ప్రకటించింది.

# దుబాయ్‌లా భారత్‌లో టాక్స్ ఫ్రీ స్టేట్

కేంద్ర ప్రభుత్వం కొంత కాలంగా పన్ను విధానంలో మార్పులు చేయలేదు. అయితే కొత్త పన్ను విధానంలో మాత్రం.. కీలక మార్పులు చేస్తోంది. ఇటీవల స్టాండర్డ్ డిడక్షన్ కూడా పెంచింది. ఇదే సమయంలో పన్ను శ్లాబుల్ని కూడా సవరించింది. మరింత సరళీకృతం చేసింది. దీంతో మధ్య తరగతి ప్రజలకు, మధ్య ఆదాయ వర్గానికి ఉపశమనం కలిగింది. మన దేశంలో నిర్దిష్ట పరిమితికి మించి సంపాదించే డబ్బుపై ప్రభుత్వానికి ఇన్‌కంటాక్స్ చెల్లించాల్సి వస్తుంది. ఇక ఎంత ఆదాయంపై టాక్స్ ఎంత కట్టాలి అనేది .. ఆయా టాక్స్ శ్లాబులపై ఆధారపడి ఉంటుంది. పాత పన్ను విధానంలో.. కొన్ని టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లతో పన్ను మినహాయింపులు పొందొచ్చు. రపంచంలోనే అత్యంత ధనిక నగరాల్లో ముందు వరుసలో ఉన్న దుబాయ్‌లో టాక్స్ ఉండదన్న సంగతి తెలిసిందే. ఇక మన దేశంలో కూడా ఇలాంటి ఒక రాష్ట్రం ఉంది. సిక్కిం రాష్ట్ర ప్రజలు.. కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి పన్ను కట్టాల్సిన పని లేదు. వీరికి టాక్స్ పేమెంట్స్ నుంచి మినహాయింపు ఉంది. మన దేశంలో అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం కూడా ఇదే. భారత్‌లో 22వ రాష్ట్రంగా గతంలో విలీనమైంది. 1975లో ప్రత్యేకంగా ఒక రెఫరెండం నిర్వహించి మరీ సిక్కింను దేశంలో విలీనం చేశారు. అప్పుడే సిక్కింను పరిపాలిస్తున్న రాజు.. విలీనం కోసం ఒక షరతు పెట్టారు. ఇప్పటివరకు అంటే 1975కు ముందు పన్ను చెల్లింపుల్లో తాము ఎలాంటి చట్టాలు, నిబంధనలు పాటిస్తున్నామో.. విలీనం అయిన తర్వాత కూడా అలాగే ఉండాలని సూచించారు. అంటే.. ఒక ప్రత్యేక హోదా కిందే దేశంలో విలీనానికి ఒప్పుకుంది. 1975కు ముందు నుంచే సిక్కిం.. తమ సొంత పన్ను చట్టం- 1948 అనుసరిస్తూ వస్తుంది. దీని ప్రకారమే కేంద్రానికి వీరు పన్ను చెల్లించరు. 2008లో మాత్రం కేంద్రం.. సిక్కింలో ఉన్న ఇన్‌కంటాక్స్ యాక్ట్‌ను రద్దు చేసింది. రాష్ట్రంలో ప్రత్యేకంగా ఆర్టికల్ 371 (ఎఫ్) విధించింది. టాక్స్ పేమెంట్స్ కోసం కొత్తగా సెక్షన్ 10 (26 ఏఏఏ) తెచ్చింది. దీని ప్రకారం కూడా.. సిక్కింలోని 94 శాతం జనం పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపులు పొందుతున్నారు. ఈ సెక్షన్ ప్రకారం.. ఇతర ప్రాంతాల నుంచి స్వీకరించే డివిడెండ్లు, సెక్యూరిటీలపై కూడా వడ్డీల వంటి విషయంలో సిక్కిం ప్రజలు టాక్స్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సిక్కింతో పాటుగా.. ఇతర ఈశాన్య రాష్ట్రాలైన్న త్రిపుర, మణిపుర్, నాగాలాండ్, అసోం, అరుణాచల్ ప్రదేశ్, జమ్ముకశ్మీర్, లద్దాఖ్ వంటి ప్రాంతాల్లో నివసిస్తున్న షెడ్యూల్ తెగల ప్రజలకు కూడా పన్ను చెల్లింపుల నుంచి మినహాయింపు ఉంది. సెక్షన్ 10(26) ప్రకారం కొన్ని ప్రత్యేక ప్రాంతాల ప్రజలకు ఈ టాక్స్ వర్తించదు.




# ములుగులో ఉద్రిక్తత

## బీఆర్ఎస్ జెండాలను తొలగించిన గ్రామ పంచాయతీ అధికారులు

ములుగు : ములుగు జిల్లా కేంద్రంలో ఉద్రిక్తత ఏర్పడింది. దీక్షా దివస్ నేపథ్యంలో టౌన్‌లోని బస్టాండ్ నుంచి సాధన స్కూల్ వరకు జాతీయ రహదారి డివైడర్‌కు ఇరువైపులా బీఆర్ఎస్ నాయకులు బీఆర్ఎస్ జెండాలు, తోరణాలు కట్టారు. అయితే అనుమతి లేకుండా జెండాలు పెట్టారనే కారణంతో శుక్రవారం తెల్లవారుజామున గ్రామ పంచాయతీ అధికారులు తొలగించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు అక్కడి చేరు కుని.. సిబ్బందిని అడ్డుకున్నారు. దీంతో వారు తోరణాలను తొలగించడాన్ని ఆపేశారు. ఈ క్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి, పార్టీ నాయకులు పోరిక గోవింద్ నాయక్, విజయరామ్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్ మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నది. ప్రభుత్వానికి, మంత్రి సీతక్కకు వ్యతిరేకంగా పెద్దపెట్టున నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బీఆర్ఎస్ జెండాలు, కేసీఆర్ ఫొటోల తొలగింపుపై తెలంగాణ వాదులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చంద్రబాబు వస్తే బ్యానర్లు ఉంటయి, రాహుల్ గాంధీ వస్తే బ్యానర్లు ఉంటయి, సీఎం సోదరుల పుట్టిన రోజు బ్యానర్లు ఉంటయి, డిప్యూటీ సీఎం భార్య బ్యానర్లు ఉంటయి. వీళ్లకు పర్మిషన్లు ఉండవు, ఆంక్షలు ఉండవు. కానీ తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసీఆర్ ఆమరణ దీక్ష రోజైన దీక్షా దివస్ బ్యానర్లు మాత్రం తొలగిస్తారా అని మండిపడుతున్నారు. తెలంగాణకు అడ్డం పడ్డోళ్లకు తెలంగాణలో చోటుంటది కానీ, రాష్ట్రాన్ని సాధించిన తొలి సీఎంకి చోటు లేదా అని ప్రశ్నిస్తున్నారు.

# కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సిద్ధించింది

## రాష్ట్ర ఏర్పాటు కోసం మృత్యువును సైతం ముద్దాడిన మహనీయుడు కేసీఆర్ : హరీశ్‌రావు

హైదరాబాద్, నవంబర్ 29 (ఆర్ఎన్ఎ): కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నవంబర్ 9 అని చెప్పారు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భమన్నారు. ఇన్నేండ్లు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని పేర్కొన్నారు. కేసీఆర్ త్యాగాల ఫలం తెలంగాణ, కేసీఆర్ ఉద్యమ ఫలితం తెలంగాణ అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ గారు తెగించిన రోజు నేడు. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి..స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా నా ముందు కదలాడుతూనే ఉన్నాయి.

# పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట

హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. లగచర్ల ఘటనకు సంబంధించి ఆయనపై నమోదైన మూడు ఎఫ్ఐఆర్‌లలో రెండింటిని హైకోర్టు కొట్టేసింది. ఒక కేసును మాత్రం కొట్టివేయకుండా వదిలేసింది. లగచర్ల ఘటన నేపథ్యంలో బొంరాస్‌పేట పోలీసులు నరేందర్ రెడ్డిపై మొత్తం మూడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే ఘటనపై వేర్వేరు కేసులు నమోదు చేయడాన్ని ఆయన హైకోర్టులో సవాల్ చేశారు. ఆయన పిటిషన్‌పై విచారణ జరిపి తీర్పును రిజర్వ్‌లో పెట్టిన హైకోర్టు శుక్రవారం ఉదయం తాజా ఉత్తర్వులు ఇచ్చింది.

# ప్రయత్నంతోనే సత్ఫలితం

అడిగే పద్ధతి తెలియకే ఎన్నో విలువైనవి ఇవ్వకుండానే ఆగిపోతున్నాయి. అందుకే ప్రభువు 'మీకు ఇవ్వనివి అడగండి' అని సెలవిచ్చాడు. ఇంతకూ మనం వేదికే అంశం ఏమిటి? అది మన కోసమేనా? అందులో పరహితం ఏమైనా ఉందా? అనేది ప్రశ్న. అడిగినవి ఇవ్వకుంటే, వెదికినవి దొరకకపోతే, తట్టినప్పుడు తలుపు తీయకపోతే.. దూషించడం, నిరుత్సాహ పడటం అవివేకం. వెదికే విధానం తెలియకనే ఏ మూల దాగిన వస్తువు ఆ మూలనే దాగి పోతున్నాయి. అందుకే 'వెదకండి.. మీకు దొరుకుతుంది' అంటున్నాడు ప్రభువు. ఈ వెదుకులాట ఐహికం, స్వార్థం అయితే, ఎలా దొరుకుతాయి? మనిషి జీవితం సాధించుకోవడంతోనే సార్థకం అవుతుంది. ఆ సాధనలో పరుల హితం కూడా భాగమైతే మరింత రాణిస్తుంది. ప్రభువు నిర్దేశించినట్టు ప్రయత్నంతోనే ఫలితం సాధ్యమవుతుంది.



ఆధ్యాత్మికం

# సిఎం ప్రోగ్రాం సందర్బంగా ముందస్తు చర్యలు

## - మీటింగ్, హెలిప్యాడ్, వివిపి, జనరల్ పబ్లిక్ పార్కింగ్, రూట్ మార్గాలను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపీఎస్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లిలో డిసెంబర్ 04న తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేయనున్నారు. దానిలో భాగంగా పెద్ద కల్వలలో సీఎం సభ ఏర్పాట్లకు సంబందించి రామగుండం పోలిస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సభ వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, విఐపి, జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించి, పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులతో పోలీస్ కమిషనర్ చర్చించి పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్‌లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి శ్రీమథ్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు




**సుల్తానాబాద్, నవంబర్ 29 (ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లాస్థాయి శ్రీమథ్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఆరుగురు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. సుల్తానాబాద్ పట్టణ కేంద్రం ఎస్వీఆర్ గార్డెన్ లో గీతా జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీమథ్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్మితిక శ్రీ మూడవ తరగతి, సంజన శ్రీ ఐదవ తరగతి, టి సాయి చరణ్ ఆరవ తరగతి, ఈ. శ్రీ నిత్య ఆరో తరగతి,ఈ. అక్షయ ఎనిమిదో తరగతి, టి. సాహిత్య తొమ్మిదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసినట్లయితే అందులోని సారాంశం జీవితంలో ఎంతో ఉపయోగ పడుతుందని, సంస్కృతి, ఇతిహాస విలువలను విద్యార్థులలో పెంపొందించడానికి భగవద్గీత కంఠస్థ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల నిరసన




**ముత్తారం.నవంబర్.29.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దరియాపూర్ ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు 010 సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం భోజన విరామ సమయంలో ప్లకార్డులతో నిరసన తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని అన్నారు. ఈ నిరసనలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రాజగోపాల్, కృష్ణవేణి, శ్రీనివాస్, శాంతి, చైతన్య, అశోక్, సునీత, నిర్మల, తదితరులున్నారు.

## హాకీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన సబ్బని వెంకట్..



**హుజూరాబాద్ నవంబర్ 29 (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర పరిధిలోని హైస్కూల్స్ బాల బాలికల రాష్ట్ర స్థాయి హాకీ టోర్నమెంట్ హుజురాబాద్ పట్టణం లోని హై స్కూల్ గ్రౌండ్ లోని క్రీడా మైదానంలో ప్రముఖ సామజిక వేత్త, జెన్ పాక్ట్ వైస్ ప్రెసిడెంట్ "సబ్బని వెంకట్ " ప్రారంభించారు. అంతే కాకుండా టోర్నమెంట్ నిర్వహణకు 25,000/- ( ఇరవై ఐదు వేల రూపాయల) ఆర్థిక సహాయం చేసారు. ఈ సందర్భంగా నిర్వాహకులు సబ్బని వెంకట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## రామగిరి ఖిల్లాను సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)నవంబర్ 29:** రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసి అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి వెను వెంటనే తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశానుసారం దేవాదాయ శాఖ అధికారులు ఖిల్లాను సందర్శించి ఇక్కడి కట్టడాలు శ్రీ రామచంద్రుని ఆలయం, ఆంజనేయస్వామి ఆలయలను సందర్శిచారు.అధికారులు సుమారు 4కిలోమీటర్ల మేర నడుచుకుంటూ సర్వే నిర్వహించి క్షేత్రానికి కావాల్సిన సదుపాయాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సంతోష్ రెడ్డి, స్థపతి వెంకటేశ్వర్లు, ఆలయ పూజారి సత్యనారయణ చార్యులు వారితో పాటు మాజీ జడ్పీటీసీ గంటా వెంకటరమణ రెడ్డి మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల కాంగ్రెసు పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్, పన్నూరు గ్రామ శాఖ కాంగ్రెసు అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# 14 రైతు వేదికలలో రైతు పండుగ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్- 29 ( ది క్రైమ్ న్యూస్ ):** రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ మహాసభ కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 14 రైతు వేదిక లలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.నవంబర్ 30వ తేదీన శనివారం రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం జిల్లాలో ఉన్న 14 రైతు వేదిక లలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో గుండారం, ముత్తారం, గుంజ పడుగు, రత్నాపూర్, ఎలిగేడు, తెలుకుంట,రాఘవ పూర్, కాట్నపల్లి, శ్రీరాంపూర్, ఓదెల, బ్రాహ్మణపల్లి, ఎలకలపల్లి, మేడిపల్లి, బోట్ల వనపర్తి రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంఉంటుందన్నారు.జిల్లాలోని రైతు సోదరులు అందరూతమ గ్రామాలకు సమీపంలో ఉన్న రైతు వేదికలకు తరలివచ్చి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి





**సుల్తానాబాద్, నవంబర్ 29( ది క్రైమ్ న్యూస్ ):** పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలం కనగర్తి గ్రామంలో ఛత్రపతి యువసేన ఆధ్వర్యంలో నెలకొల్పిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ శివానంద స్వామి ధర్మశాస్త్ర పీఠం కొత్తకోట బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ తో కలిసి ప్రారంభించిన నల్ల ఫౌండేషన్ చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి ఈ కార్యక్రమంలో గొట్టిముక్కుల సురేష్ రెడ్డి గంట రాములు , మీస అర్జున్ రావు , ఆది సతీష్ , శిలారపు పర్వతాలు , కావేటి రాజగోపాల్ విగ్రహ దాత బాబురావు , కారెంగుల శ్రీనివాస్, పాల్గొన్నారు.

## జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

### - కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ ప్రారంభించిన ఎన్.హెచ్.ఏ.ఐ

### - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి , నవంబర్-29: ( ది క్రైమ్ న్యూస్ ):** వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అథారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించినభూమినిజాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అథారిటీ నేడు ప్రారంభించిందని, జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచిపూర్తి సహకారంఅందిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

# కెసిఆర్ అంటే పేరు కాదు.. తెలంగాణ పోరు

## - బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూలో 2009లో కరీంనగర్ లో కేసీఆర్ చేపట్టిన నిరాహార దీక్షను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీ నవంబర్ 29ని దీక్షా దివాస్ గా జరుపుకుంటున్న నేపథ్యంలో కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భారీ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరై తిమ్మాపూర్ వద్ద ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించి బైక్ ర్యాలీతో సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీకి జన్మనిచ్చిన పురిటిగడ్డ కరీంనగర్ అని 2001 మే 17న కరీంనగర్ లో జరిగిన సింహ గర్జన తోనే కెసిఆర్ గురించి దేశం మొత్తం తెలిసిందని, 2006లో ఎక్కడుంది తెలంగాణ అని ఈసడించుకున్న కాంగ్రెస్ వాళ్లకు రెండు లక్షల ఓట్లతో సమాధానం చెప్పి పునర్జన్మనిచ్చిన గడ్డ కరీంనగర్ అని 2009లో తెలంగాణ వాదం మాసపోతున్న క్రమంలో ఇదే కరీంనగర్ గడ్డపై నా శవయాత్రనో లేక తెలంగాణ జైత్రయాత్రనో అని కెసిఆర్ మళ్లీ ఇదే అలుగునూరులో నిరాహార దీక్ష చేయడంతో కరీంనగర్ గడ్డ ఉద్యమానికి ఊపిరి పోసిందని ఉద్యమంలో పాల్గొన్న వారికి పేరుపేరునా వందనాలు తెలియజేశారు.2001లో కేసీఆర్ పార్టీ పుట్టినప్పుడు ఆయన వయసు 46 అని, అన్నింటికి తెగించి పదవుల కోసం



నాయకులు ఉద్యమాన్ని తాకట్టు పెడతారన్న అపోహను తొలగించేందుకే తన3 పదవవులను త్యాగం చేసి తెలంగాణ రాష్ట్ర సమితిని ఏర్పాటు చేశారని 14 ఏళ్లపాటు ఎన్నో ఎదురుదెబ్బలు ఎన్నో అపజయాలు ఎదుర్కొని తెలంగాణ సాధన కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. తెలంగాణ ఉద్యమానికి వ్యతిరేకంగా ఉద్యమకారులపై తుపాకీ పెట్టి సోనియమ్మ తెలంగాణ ఈయకపోతే తెలంగాణ ప్రజలు నాంపల్లి దర్గా వద్ద అడుక్కు తినేవారని అన్న రేవంత్ రెడ్డి అదృష్టంతో అధికారంలోకొచ్చి గద్దెనెక్కినా కూడా ప్రజల అభిమానం కెసిఆర్ పై గులాబీ జెండాపై మాత్రమే ఉందని, అరచేతులో వైకుంఠం చూపించినట్టు దొంగ హామీ ఇచ్చి రేవంత్ రెడ్డి గెలిచినా తెలంగాణ చరిత్రలో కెసిఆర్ హిమాలయ శిఖరాల ఎత్తులో ఉంటే రేవత్ రెడ్డి కెసిఆర్ కాలిగోటికి సరిపోడని హెచ్చరించారు.దశాబ్దాల పాటు కాంగ్రెస్ అధికారంలో ఉండి క్రూరమైన పాలనతో చెలగాటమాడి ప్రజల జీవితాలను చెల్లాచెదురు చేసిందని, అదే కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలతో మళ్ళీ అధికారంలోకి వచ్చిందని, కెసిఆర్ పోరాటస్ఫూర్తితో తెలంగాణ ప్రజలు మళ్లీ ఉద్యమించి ఇదే కరీంనగర్ గడ్డ నుండి దీక్షతో కదంతొక్కాలని, కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలయ్యేంత వరకు నాలుగు సంవత్సరాల పాటు బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాజీ ఎమ్మెల్యేలు రసమయి బాలకిషన్ సుంకర శంకర్ కరీంనగర్ మేయర్ సునీల్ రావు మాజీ జడ్పీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, మాజీ జెడ్పిటిసిలు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, సిద్ధం వేణు మాజీ గ్రంథాలయ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి కరీంనగర్, మానకొండూర్, హుజురాబాద్, హుస్నాబాద్, చొప్పదండి నియోజకవర్గాలలోని అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లిలో ఘనంగా బీ ఆర్ ఎస్ దీక్ష దివాస్

**పెద్దపల్లి నవంబర్ 29 ( ది క్రైమ్ న్యూస్ ):** స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన రోజు కేసీఆర్ ఆమ రణ నిరాహార దీక్ష చేపట్టిన 2009 నవంబర్ 29వ తేదీ. 'కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని నినదించి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారు. కట్టలు తెగుతున్న ప్రజాగ్రహాన్నీ, ప్రజాసంఘాల పటు త్వాన్నీ రాజకీయ ప్రక్రియగా మరల్చి, కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యం నెరవేర్చిన ఆయన సంకల్ప దీక్ష చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. తెలంగాణ ఉన్నంత కాలం కేసీఆర్ ఉంటరు. చెరిపేయడం రేవంత్ తరం కాదు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగి నేటితో 15 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా దీక్షా దివస్ జరుపుతున్నాయి. ఈ సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ర్యాలీలు, సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతున్నాయి. దివస్ మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపుతిప్పి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు బాటలు వేసిన రోజు.ఈ సందర్భంగా మాజీ తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అని నినాదమిచ్చి రాష్ట్ర సాధన కోసం మృత్యువును సైతం ముద్దాడేందుకు కేసీఆర్ తెగించిన రోజు అని.. తెలంగాణ ప్రజలే శ్వాసగా, తెలంగాణ ప్రజల ప్రయోజనాలే పరమావధిగా ఉద్యమం సాగించి.. స్వరాష్ట్ర స్వప్నాన్ని సాకారం చేసిన సందర్భం అని.. ఇన్నేళ్ళు గడిచినా ఆ నాటి పరిస్థితులు ఇంకా తన ముందు కదలాడుతూనే ఉన్నాయని.. కేసీఆర్ చిత్తశుద్ధి, నిబద్ధత వల్లే రాష్ట్రం సాధ్యమైందని పేర్కొన్నారు. దీక్షా దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్న మాజీ మంత్రి జిల్లా ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన



రోజు కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రోజు నవంబర్ 29.వ తేదీ..కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని నినదించి 11 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట చంద్రశేఖర్ రావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారు.. తెలంగాణ ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్యలకు స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని అసెంబ్లీ సాక్షిగా చెప్పి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు.2001 నుండి తెలంగాణ వచ్చేవరకు ఎన్నో ఉద్యమాలు కార్యక్రమాలు కట్టలు తెగుతున్న ప్రజా ఆగ్రహాన్ని ప్రజా సంఘాల, ఉద్యమ కారులతో కలిసి ప్రభుత్వాన్ని రాజకీయ ప్రక్రియగా మర్చి కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యాన్ని నేరవేర్చిన నాయకుడు కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ అంటే భీడు భూములు, వలసలు, ఆకలి చావులు..! కే సిఆర్ ఆ రోజు ఒక మాట చెప్పింద్రు ఈ ఉద్యమాన్ని అనేక మంది చేసింద్రు కాని విఫలమయ్యారు..! అధికారంలో ఉన్న ఆంధ్ర పాలకులు అనచివేసిద్రు అప్పటికే 1969 ఉద్యమంలో చేదు అనుభవం 371 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకుంది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.ఇక చేసే ఉద్యమం శాంతియుతంగా ముందుకు పోవాలని.. మడమ తిప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొవలనే ఉద్దేశంతోనే అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అందులో





భాగంగానే మానవహారం, చలో ఢిల్లీ, రాజీవ్ రహదారి దిగ్బంధం, వంటావార్పు, రైలు రోకో కార్యక్రమం, సకలజనుల సమ్మె, అందులో భాగంగానే నవంబర్ 29 దీక్షా దివస్ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి దీక్షా దివస్ ఒక మలుపు తిప్పింది.. ఇది చరిత్ర లో లిఖించదగిన విషయం..! రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు..! రాబోయే నాలుగేళ్లు ప్రజల కోసం పోరాటం చేద్దాం. ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుదాం..!

# రాష్ట్ర ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయాలి

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు



**హుజురాబాద్ (ది క్రైమ్ న్యూస్):** బిజెపి ముఖ్య కార్యకర్త సమావేశం ఈరోజు హుజురాబాద్ బిజెపి నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా మోసం చేయడం జరిగిందని సంపత్ రావు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు తెలియజేయడం కోసం డిసెంబర్ 2,3 తేదీలలో హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా బైక్ ర్యాలీ చేయడం జరుగుతుందని తెలిపారు. డిసెంబర్ 5వ తేదీ రోజున హుజురాబాద్ పట్టణంలో బహిరంగ సభ నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజే యనునట్టు సంపత్ రావు తెలిపారు. బైక్ ర్యాలీ బహిరంగ సభలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయడం కోసం బిజెపి కార్యకర్తలు పనిచేయాలని సంపత్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ పుప్పాల రఘు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షులు ఆదిరెడ్డి, గంగిశెట్టి రాజు, జీడీ మల్లేష్, తిరుపతి రెడ్డి, జిల్లా మోర్చా జనరల్ సెక్రటరీ ఆకుల రాజేందర్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొనటం జరిగింది.

# ఆనందోత్సాహంతో దప్పును వాయించిన జీవి రామకృష్ణారావు



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం అలుగునూరులో తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో బిఆర్ఎస్ పార్టీ దీక్షా దివాస్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా అలుగునూరులో నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమానికి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా వచ్చిన సందర్భంగా 2009 నాటి కెసిఆర్ తో నిరాహార దీక్షా స్మృతులను గుర్తు చేసుకుని ఆనందోత్సాహంతో కళాకారులతో కలిసి డప్పును వాయిస్తూ కేటీఆర్‌కు ఘనస్వాగతం పలికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

# గురుకులాలలో నిరంతర తనిఖీలు అవసరమే...!

## సేవారత్న అవార్డు గ్రహీత మొగురం రమేష్



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** గురుకులాలతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో, సంక్షేమ హాస్టల్లలో ఫుడ్ పాయిజన్ కావడాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీరియస్ గా తీసుకొని గురువారం జిల్లా కలెక్టర్లకు అనేక సూచనలు చేయడాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవరత్న అవార్డు గ్రహీత , ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మొగురం రమేష్ స్వాగతిస్తున్నానని ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి, మండల స్థాయిలో ఫుడ్ సేఫ్టీ కమిటీలను కూడా ఏర్పాటు చేస్తామని ప్రకటించడం హర్షనీయమని, గురుకులాల్లో పరిశుభ్రమైన పౌష్టికాహారం అందించాలనే ముఖ్యమంత్రి దృఢ సంకల్పాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు స్వాగతిస్తున్నారని తెలిపారు.గురుకులాల పిల్లలు ఉన్నతంగా చదువుకోవాలని వారికి కడుపునిండా భోజనం పెట్టాలనే గొప్ప మనసుతో 40% మెనూను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా మనసున్న గొప్పవాడని, అధికారుల నిర్లక్ష్యంతో విద్యార్థుల ప్రాణాలు బలవుతుండగా అధికారులు తప్పులు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామనడం మంచిదేనని, ఇకముందు అలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులతో పాటు తల్లిదండ్రుల కమిటీలకు ఆ బాధ్యత ఎంతైనా ఉందని పేర్కొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సభా స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి, నవంబర్- 29 ( ది క్రైమ్ న్యూస్ ):** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద కల్వల సబ్ స్టేషన్ సమీపంలో) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు. ముఖ్యమంత్రి సభా స్థలి వద్ద వాహనాల పార్కింగ్ చేసేందుకు ఎంపిక చేసిన స్థలం పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ బీ భావ్ సింగ్, ఈ ఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకు ఇజ్రాయెల్ సాంకేతిక పరిజ్ఞానం

## - మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టుకు సాంకేతిక పరిజ్ఞానం అందించడానికి ఇజ్రాయెల్ సంసిద్ధత వ్యక్తం పట్ల ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేసారు. సచివాలయంలో తనను కలిసిన ఆ దేశపు రాయభారి రువెన్ అజర్ కు ఆయన ఈమేరకు కృతజ్ఞతలు తెలిపారు. రెండు దేశాల మధ్య పరస్పర సహకారానికి ఇజ్రాయెల్ ఎంతో ఆసక్తి కనబర్చడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానించారు. కృత్రిమ మేథ, సైబర్ సెక్యూరిటీలో ఇజ్రాయెల్ ప్రపంచంలోనే అగ్రగామిగా ఉందని, ఆ రంగాల్లో తెలంగాణాకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. డిఫెన్స్, వ్యవసాయం, నీటి వినియోగంలో ఆధునిక సాంకేతికత, నూతన పరిశోధనలు, పారిశ్రామిక అభివృద్ధిలో తోడ్పాడునందించాలని మంత్రి చేసిన అభ్యర్థనకు రువెన్ అజర్ సానుకూలంగా స్పందించారు. 200 ఎకరాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని శ్రీధర్ బాబు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, శిక్షణనిచ్చే వారికి అత్యాధునిక శిక్షణ (ట్రెయినింగ్ టు ట్రెయినర్స్) లో మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. వ్యర్థ జలాల పునర్వినియోగ సాంకేతికలో తమకు సహకరించాలని శ్రీధర్ బాబు కోరారు. రాష్ట్రంలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసామని ఇజ్రాయెల్ దేశం ఏ పరిశ్రమ పెట్టడానికి ముందుకొచ్చినా నైపుణ్యం కలిగిన మానవ వనరులు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. నూతన పరిజ్ఞానం, పరిశ్రమల ఏర్పాటులో సాయపడితే ఇక్కడి నుంచే ఉత్పత్తులను ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు. డిఫెన్స్, ఏరో స్పేస్ లో స్టార్టప్ సంస్థలకు టెక్నాలజీ సమకూర్చి ముందుకు నడపాలని శ్రీధర్ బాబు కోరారు. మౌలిక వసతుల నిర్మాణంలో రెండు దేశాలు సహకరిం చుకోవాలన్న ఇజ్రాయెల్ రాయభారి ప్రతిపాదనకు ఆయన ఆమోదం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబులు తమ దేశాన్ని సందర్శించాలని రాయబారి రువెన్ ఆహ్వానం పలికారు. భేటీలో ఇండో ఇజ్రాయెల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కెన్ ఉదయ కుమార్, డైరెక్టర్ డా. రాధాకృష్ణ, సిఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, ఐటీ సలహాదారు సాయికృష్ణలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్ ప్రవీణ్‌తో గురుకులాల్లో సైకోరావు కుట్రలు

- ఫుడ్ పాయిజన్ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర - ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపిస్తున్నది
- సైకోరావు కుట్రలెన్ని చేసినా.. ఐదేండ్లు రేవంతన్న పాలనే - ప్రజలు ఆశీర్వదీస్తే మరో పదేండ్లు కాంగ్రెస్ పాలనే
- కవిత, హరీష్ ఏకమై కేటీఆర్ ని పక్కనబెడుతున్నారు - కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు
- టైం వచ్చినప్పుడ కేసీఆర్ కేటీఆర్ అరెస్టు అవుతారు - మీడియాతో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలు



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఆర్ఎస్ ప్రవీణ్ కుమారుతో గురుకులాల్లో సైకోరావు కేటీఆర్ కుట్రలు చేస్తున్నారని తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ అంటూ దుష్ప్రచారపు ఘటనల్లో ఆర్ఎస్పీ పాత్ర ఉందని మంత్రి చెప్పారు. ఈ విషయంపై తమకు అన్ని విషయాలు తెలుస్తున్నాయని%ౌ% అందుకే, దీనిపై సమగ్రంగా విచారణ జరిపిస్తున్నామని వివరించారు. సైకోరావు(కేటీఆర్) కుట్రలెన్ని చేసినా.. రాష్ట్రంలో ఐదేండ్లు రేవంతన్న పాలనే అంటూ ఉద్ఘాటించారు. తెలంగాణ ప్రజలు ఆశీర్వదీస్తే%ౌ% మరో పదేండ్లు కాంగ్రెస్ పాలనే అంటూ చెప్పుకొచ్చారు. ఇక బీఆర్ఎస్ పార్టీలో కవిత, హరీష్ ఏకమై%ౌ% కేటీఆర్ ని పక్కనబెడుతున్నారనీ, కేటీ ఆర్తో పార్టీకి నష్టం జరుగుతున్నదనే భావనలో కేసీఆర్ ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం కేసీఆర్ కుటుంబంలోనే పదవుల కోసం గొడవలు జరుగుతున్నాయని చెప్పారు. శుక్రవారం ఆమె డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం పోవడం నిన్న పార్లమెంట్ ఎన్నికల్లో మొత్తం బీఆర్ఎస్ తుడిచిపెట్టుకపోవడంతో సైకోరావు కేటీఆర్ పిచ్చిపట్టినట్టు ప్రవర్తిస్తున్నాడని మంత్రి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రజా పాలనపై బురద జల్లే కుట్రలో భాగంగా రాష్ట్ర ప్రజలకు లేని పోని అపోహలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మంచి చేస్తుంటే, కేటీఆర్ తన పెయిడ్ సోషల్ మీడియాతో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చేలా కుటీల యత్నాలు పన్నుతున్నారని విమర్శించారు. వాంకిడి ఘటనలో చనిపోయిన విద్యార్థి శైలజ మరణం బాధాకరం అని%ౌ% ఆమె మరణం తర్వాత కుటుంబానికి రూ. రెండు లక్షల పరిహారం, ఒక ఇందిరమ్మ ఇల్లు, ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇస్తున్నామని చెప్పారు. అయినా, గురుకుల విద్యార్థిని మరణాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని సైకోరావు చూస్తున్నారని మంత్రి ఆగ్రహించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇది మొదటి ఇన్సిడెంట్ అని%ౌ% అయినా తమకు ఈ అంశంలో చాలా బాధ ఉందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. నిమ్స్ ఆసుపత్రిలో ఆ అమ్మాయికి స్పెషల్ ట్రీట్ మెంట్ ఇచ్చామని, అయినా, ఆ అమ్మాయి చనిపోవడం బాధాకరం అన్నారు. అసలు బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇలాంటి ఘటనలు జరిగితే ఎవరినైనా ఆదుకున్నారా? ఒక్కసారైనా బాధిత కుటుంబాలను పరామర్శించారా? అని మంత్రి సురేఖ నిలదీశారు. అంత బాధ మీకుంటే ఆ అమ్మాయి కుటుంబానికి సైకోరావు ఒక కోటి రూపాయలు ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వంలో చాలా ఇన్సిడెంట్ లు అయ్యాయి కానీ ఒక్క సారి కూడా అక్కడికి వెళ్ళలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో వాంకిడి ఘటన జరిగిన వెంటనే తాము స్పందించామని%ౌ%మంత్రులుగా తానూ, సీతక్క, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ బాధిత కుటుంబాన్ని పరామర్శించామని గుర్తుచేశారు. ఘటనకు బాధ్యులైన అధికారుల ను కూడా సస్పెన్షన్ చేశామన్నారు. ఫుడ్ పాయిజన్ అంటూ అదృశ్య శక్తి ప్రభుత్వంపై దుష్ప్రచారం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ హయాంలో జరుగుతున్న ప్రగతిని ఓర్వలేక గురుకులాలలో ఫుడ్ పాయిజన్ వెనుక ఒక అదృశ్య శక్తి పనిచేస్తుందని మంత్రి కొండా సురేఖ అనుమానం వ్యక్తం చేశారు. ఈ అంశంపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని నడవకుండా చేయాలని ఒక ప్రణాళికతో డ్రామాలు చేస్తున్నారని వివరించారు. వికారాబాద్ లగచర్లలో కలెక్టరును మర్డర్ చేయాలని చూశారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో లక్షల కోట్లు అప్పు చేస్తే తాము వాటికి వడ్డీలు కడుతూ మరీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ కు బుద్ధి చెప్పినా సైకోరావుకు ఇంకా సిగ్గు రాలేదన్నారు. మల్లన్న సాగర్ భూ నిర్వాసితుల ఉసురు పోసుకోలేదా అంటూ బీఆర్ఎస్ ను ప్రశ్నించారు. గతంలో మహబూబ్ బాద్ లో గిరిజనులను కొట్టించి మళ్ళీ అక్కడ మహా ధర్నా ఎలా చేస్తారని మంత్రి సురేఖ ప్రశ్నించారు. ప్రజా స్వామ్యబద్ధంగా ఎన్నుకున్న ప్రభుత్వం ఐదు ఏండ్లు అధికారంలో ఉంటుందన్న విషయం కేటీఆర్ కు తెల్వదా అంటూ నిలదీశారు. కేటీఆర్ చెల్లె కవిత జైలులో ఉన్నన్ని రోజులు మంచిగానే ఉన్నాడని, కానీ బయట వచ్చిన నాటి నుండి ఆయనకు భయం పట్టుకుందని సురేఖ చెప్పారు. కవిత, హరీష్ ఒక్కటయ్యారని కేటీఆర్ భయ పడుతున్నట్టు చెప్పారు. కేసీఆర్ కూడా కవితకే ప్రాధాన్యత ఇవ్వడంతో కేటీఆర్ ఆందోళన పడుతున్నట్టు చెప్పారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమి చేశామో తాము చెబుతామన్నారు. గురుకులాల్లో ఆర్ఎస్ ప్రవీణ్ దోపిడీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారని పేర్కొన్నారు. గతంలో ఆయనపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్, గ్యాదరి కిషోర్ లు స్వయంగా అసెంబ్లీలోనే ఫిర్యాదు చేశారని గుర్తు చేశారు. రూ. 99 కోట్ల టెండర్లు ప్రభుత్వ అనుమతి లేకుండా ఖర్చు చేశారని అందులో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్టు సురేఖ వ్యాఖ్యానించారు. 103 గురుకుల పాఠశాలల భవనాలు బీఆర్ఎస్ నేతల బంధువుల బిల్డింగులో నడిచాయని వాటికి సంబంధించిన కమిషన్ ఎవరి జేబులోకి వెళ్ళిందో అందరికీ తెలుసు అన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తన అనుచరగణం లక్షల రూపాయలు వసూలు చేసి గురుకులాల్లో నియామకాలు, టెండర్లు చేశారని అన్నారు. వారంతా ఆర్ఎస్ ప్రవీణ్ కు ఖర్చుల కింద ఇచ్చేవారని%ౌ%. తమ ప్రభుత్వం రాగానే వారిని టైట్ చేయడంతో ఈ కుట్రలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దళిత ఓటర్లను తన వైపు కు తిప్పుకొని కాంగ్రెస్ పార్టీకి దూరం చేసేందుకు బీఎస్పీ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ చేశారని%ౌ% ఎన్నికలు అయ్యాకనే ఆయన బీఆర్ఎస్ లో జాయిన్ అయ్యారన్నారు. ఇప్పుడు గురుకులాల్లో జరుగుతున్న ఫుడ్ పాయిజన్ అంటూ జరుగుతున్న దుష్ప్రచారం వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపించారు. ఎందుకంటే, గతంలో గురుకులాలను ప్రవీణ్ కుమార్ ఒక మాఫీయాగా నడిపారని అన్నారు. అన్ని గురుకులాల్లోనూ ఆయన పెట్టుకున్న టీమ్లు ఉన్నాయని చెప్పారు. కమ్యూనిటీ రిలేషన్ ఆఫీసర్ ను పెట్టుకుని పెద్ద ఎత్తున్న అవినీతికి పాల్పడ్డారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. దీనిపై లోతుల్లోకి వెళ్లి ఆరా తీస్తున్నామన్నారు. ఇక తమ ప్రభుత్వంపై తప్పుడు వార్తలు ప్రచారం చేస్తున్న పెయిడ్ సోషల్ మీడియా వాళ్లకు భార్యలు, తల్లులు లేరా అంటూ ప్రశ్నించారు. పరిమితికి మించి ప్రభుత్వంపై కామెంట్స్ చేయడం ఎంత వరకు సబబు అనేది వాళ్లే ఆలోచించుకోవాలన్నారు. విదేశాల నుంచి కొందరు బీఆర్ ఎస్ కు అనుబంధం సోషల్ మీడియాను నడుపుతూ పోస్టులు పెడుతున్నారనీ, కాంగ్రెస్ ప్రజాప్రభుత్వాన్ని బదనాం చేయాలని చూస్తున్నారని చెప్పారు. అలాంటి వారిపై కచ్చితంగా చర్యలుంటాయని స్పష్టం చేశారు. ఇంకా నాలుగేండ్లు తమకు అవకాశం ఉందని తాము ఇచ్చిన అన్ని హామీలు అమలు చేస్తామన్నారు.

# మండలి ఎన్నికలకు రంగం సిద్ధం

## - ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక మొదలు - ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్- ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టీపీసీసీ

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణలో మండలి ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్ల స్థానాలకు ఎంపిక షురూ అయ్యింది. కరీంనగర్-నిజామాబాద్-మెదక్-ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత జీవన్‌రెడ్డికే ఛాన్స్ ఇవ్వాలని తీర్మానం చేసింది టీపీసీసీ. వచ్చే ఏడాది శాసనమండలిలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. అందులో ఒకటి గ్రాడ్యుయేట్ కాగా, మరో రెండు టీచర్ల స్థానాలు ఉన్నాయి. గ్రాడ్యుయేట్ అభ్యర్థిగా మరోసారి సీనియర్ నేత ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేరును ఖరారు చేయాలని కాంగ్రెస్ ముఖ్యనేతలు పార్టీ హైకమాండ్‌ను కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసింది. గురువారం గాంధీభవన్‌లో జరిగిన సమావేశానికి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సహా సీనియర్ నాయకులు హాజరయ్యారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పలువురు మంత్రులు హాజరయ్యారు. జీవన్ రెడ్డి పోటీకి రెడీగా ఉంటే ఆయన పేరు హైకమాండ్ కు పంపిస్తామన్నారు అధ్యక్షుడు మహేష్ కుమార్. ఒకవేళ ఆయన పోటీకి ఆసక్తి చూపకుంటే మరో అభ్యర్థి ఎంపిక కోసం ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అప్పుడు సీనియర్ మంత్రులతో కలిసి ఓ కమిటీ వేస్తామన్నారు. ఈలోగా సాధ్యమైనంత ఎక్కువమంది పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించేలా ఆ జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలన్నారు. జీవన్‌రెడ్డి 2018లో ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. వచ్చే ఏడాది మార్చితో ఆయన పదవీకాలం ముగియనుంది. ఎమ్మెల్సీ ఎన్నికలను అధికార పార్టీకి ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ నియోజకవర్గం 42 అసెంబ్లీ సెగ్మెంట్‌లను కలిగి ఉంది. పార్టీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించింది టీపీసీసీ

# టైం వచ్చినప్పుడు కేటీఆర్ అరెస్టు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఇక మంత్రి కేటీఆర్ అరెస్ట్అరెస్ట్ అంటూ నిద్రలో కలవరిస్తున్నాడని ఎవరికి సమయం వస్తే వాళ్ళు అప్పుడు అరెస్ట్ అవుతారని మంత్రి సురేఖ చెప్పారు. ఆయన చెల్లె కి సమయం వచ్చినప్పుడు ఆమె అరెస్ట్ కాలేదా అని వ్యాఖ్యానించారు. కేటీఆర్ ఆయన తండ్రి కేసీఆర్ కి కూడా సమయం వస్తే వారు కూడా అరెస్టు అవుతారని చెప్పారు. ఇక సైకో రావు అండ్ బీఆర్ఎస్ కో కాంగ్రెస్ ప్రభుత్వంపై బట్టగాల్చి మీద వేస్తున్నారన్నారు. హాస్టల్ లలో ఉండే విద్యార్థులను సొంత పిల్లల లెక్క ప్రభుత్వం చూడాలి కానీ గత పదేళ్ళలో ఏనాడు చూడలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఈ ఘటన ఒక్కటే జరిగిందని అది కూడా బాధాకరమన్నారు. ఆ అమ్మాయి శైలజకి మెరుగైన చికిత్స అందించినా ఆమె మరణించడం బాధాకరమని వ్యాఖ్యానించారు. అమ్మాయి చనిపోతే బీఆర్ఎస్ పార్టీ ఏమైనా ఆదుకున్నారా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం హయంలో కస్తూర్బా ఘటన, గురుకులాల్లో ఘటనలు, పెద్ద సంఖ్యలో జరిగాయన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన ప్రతీ ఘటనలో 30 మంది, 20 అంటూ ఇబ్బందులు పడ్డారన్నారు. ఇక కేటీఆర్ కి పిచ్చి ముదిరిందని మంచి సైక్రియా టిస్ట్ కు చూపించుకో కోవాలని సలహానిచ్చారు.

# అసంతృప్తిలో షిండే వర్గం

## - షిండేకు ఉపముఖ్యమంత్రిపై అసంతృప్తి

**న్యూఢిల్లీ: (ది క్రైమ్ న్యూస్):** మహారాష్ట్ర సీఎం ప్రకటనే తరువాయి అనుకుంటున్న సమయంలో.. ఒక్కసారిగా మహాయుతి నేతల కీలక సమావేశం రద్దవ్వడం హాట్ టాపిక్‌గా మారింది. అయితే అమావాస్య కారణంగానే మహాయుతి మీటింగ్ రద్దైనట్లు తెలుస్తోంది. రెండ్రోజులపాటు శుభముహూర్తాలు లేకపోవడం సమావేశాన్ని క్యాన్సిల్ చేసినట్లు సమాచారం అందుతోంది. ఆదివారం రాత్రి ఢల్లీ లేదా ముంబై ఈ సమావేశం నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. మీటింగ్ రద్దవ్వడంతో షిండే సతారాలోని తన స్వగ్రామానికి వెళ్లిపోయారు. రెండ్రోజులపాటు అక్కడే ఉండి%చి% ఆదివారం నాటి మీటింగ్‌కు హాజరవుతారంటూ శివసేన నేతలు చెబుతున్నారు. అయితే షిండే ఇంకా అసంతృప్తితో ఉన్నారని పొలిటికల్ సర్కిల్‌లో రకరకాల చర్చలు వినిపిస్తున్నాయి. షిండే అలిగారని%చి% ప్రభుత్వ ఏర్పాటు చర్యలపై ఆయన అసంతృప్తితో ఉన్నారన్న ప్రచారం జరుగుతోంది. ఇదే విషయంపై ఎమ్మెల్యే, శివసేన అధికార ప్రతినిధి సంజయ్ శిర్సత్ కీలక వ్యాఖ్యలు చేశారు. షిండేకు ఉపముఖ్యమంత్రి పదవి తగదని%చి% ఇదివరకే ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తికి అది సరికాదంటూ సంజయ్ అనడం చర్చనీయాంశమైంది. ఇక కూటమిలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి పదవులపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. కొన్ని మంత్రి పదవుల కేటాయింపు విషయంలో మిత్రపక్షాల మధ్య ఇంకా స్పష్టత రానట్లు తెలుస్తోంది. గతంలో మాదిరి ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉండనున్నట్లు తెలుస్తోంది. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా అజిత్ పవార్, షిండేలు పదవులు చేపట్టడం దాదాపు ఖరారు అయినట్లే కనిపిస్తుంది. కేబినెట్‌లో బీజేపీకి 22 బెర్తులు, శివసేనకు 12, ఎన్సీపీకి 9 పోర్ట్‌ఫోలియోలు దక్కే అవకాశం ఉంది. కీలక హోంశాఖను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలుస్తోంది. అలాగే శివసేనకు పట్టణాభివృద్ధి, ప్రజాపనుల శాఖలు.. ఎన్సీపీకి ఆర్థిక శాఖను కేటాయించే ఛాన్స్ ఉంది. డిసెంబరు 2న ప్రమాణ స్వీకారం ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీజేపీ నేతృత్వంలోని మహాయుతి కూటమిలోని మూడు రాజకీయ పార్టీల నాయకులు.. శివసేనకు చెందిన ఏక్ నాథ్ షిండే, బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడ్నవీస్, ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ఢల్లీ వెళ్లి వచ్చిన మర్నాడే షిండే అన్ని మీటింగ్స్ ను రద్దు చేసుకుని సొంతూరుకు వెళ్లడం గమనార్హం. ఢల్లీలో వీరు బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా లతో చర్చలు జరిపారు. వచ్చే వారం ప్రారంభంలో ప్రమాణ స్వీకారం చేయబోయే కూటమిలోని మూడు పార్టీలకు ఇవ్వాల్సిన కేబినెట్ బెర్త్ లపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. ఢల్లీలో అమిత్ షా సమక్షంలో కుదిరిన ఒప్పందం ప్రకారం.. బీజేపీకి ముఖ్యమంత్రి పదవి దక్కనుండగా, మహాయుతి కూటమిలోని శివసేన, ఎన్సీపీ (ఏపీ) లకు ఉప ముఖ్యమంత్రి పదవులు దక్కుతాయి. ఈ ప్రతిపాదనకు అమిత్ షా ఆమోదం తెలిపినట్లు తెలుస్తోంది.ఒక్కో మిత్రపక్షం శివసేన, ఎన్సీపీల నుంచి ఒక్కొక్కరు చొప్పున డెప్యూటీ సీఎంగా ఉంటారని అమిత్ షా ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పదవికి తుది పేరును తర్వాత జరిగే సమావేశంలో నిర్ణయిస్తామని షిండే స్పష్టం చేశారు. "సమావేశం చాలా బాగా జరిగింది. సానుకూలంగా సాగింది. ఇది మొదటి సమావేశం. అమిత్ షా, జేపీ నడ్డాతో చర్చించాం. మరోమారు మహాకూటమి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఎవరనే దానిపై నిర్ణయం తీసుకుంటాం.ఆ సమావేశం ముంబైలో జరుగుతుంది" అని సమావేశం అనంతరం ఏక్ నాథ్ షిండే విలేకరులకు తెలిపారు.

# ప్రారంభానికి సిద్ధమైన చర్లపల్లి రైల్వే స్టేషన్

**రూ. 428 కోట్లతో స్టేషన్ అభివృద్ధి**

**19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు**

**నేడు ప్రారంభించనున్న కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్**

**నేటి నుంచే ప్రయాణికులకు అందుబాటులోకి..**

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** అత్యాధునిక హంగులు, సకల వసతులు, రూ.428 కోట్లతో నిర్మించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి సిద్ధమైంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను నేడు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రారంభించనున్నారు. దీంతో నేటి నుంచే ఇది ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ రైల్వేస్టేషన్ మీదుగా ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు తోడు.. మరో 25 జతల రైళ్లు రాకపోకలు సాగించనున్నాయి. వాస్తవానికి ప్రధాని మోదీ దీన్ని ప్రారంభిస్తారని మొదట్లో చెప్పారు. కానీ.. ఇప్పుడు రైల్వే మంత్రి ప్రారంభిస్తారని అధికారులు చెబుతున్నారు.ఈ కొత్త టెర్మినల్ ఓపెన్ అయ్యాక హైదరాబాద్, సికింద్రాబాద్, కాచిగూడ రైల్వే స్టేషన్లలో రద్దీ తగ్గే అవకాశం ఉంటుందని రైల్వే శాఖ అధికారులు చెబుతున్నారు. మొత్తం రూ. 428 కోట్లతో ఈ స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. ఐదు లిఫ్టులు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాట్లు చేశారు. మొత్తం 19 లైన్ల సామర్థ్యంతో 10 కొత్త లైన్లు ఏర్పాటు చేశారు. ప్రయాణికుల రాకపోకలకు అనుగుణంగా భవనం, సౌందర్య వంతమైన ముఖ్య ద్వారం నిర్మించారు. ఈ స్టేషన్ భవనంలో గ్రౌండ్ ఫ్లోర్లో ఆరు టికెట్ బుకింగ్ కౌంటర్లు, లేడీస్ వెయిటింగ్ హాల్, పురుషుల వెయిటింగ్ హాల్, ఎగువ తరగతి వెయిటింగ్ హాల్, ఎగ్జిక్యూటివ్ లాంజ్, మొదటి అంతస్తులో కేఫ్టేరియా, రెస్టారెంట్, స్త్రీలు,పురుషుల కోసం విశ్రాంతి గదులు ఉంటాయి. స్టేషన్ ముఖద్వారానికి అత్యాధునిక లైటింగ్వ్యవస్థ ఏర్పాటు చేశారు.చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభానికి సిద్ధమైన నేపథ్యంలో.. రైల్వే బోర్డు పలు అనుమతులు ఇచ్చింది. చర్లపల్లి స్టేషన్ నుంచి 6 ఎక్స్ ప్రెస్ రైళ్లను నడిపేందుకు అనుమతి వచ్చింది. మరో 12రైళ్లు ఈ స్టేషన్‌లో ఆపేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీన్ని ప్రారంభించిన తర్వాత ఇక్కడి నుంచి రైళ్లను నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సిద్ధం అవుతున్నారు.

# ప్రారంభానికి సిద్ధమవుతోన్న కొత్వాల్‌గూడ ఎకో పార్కు

**డిసెంబర్? 9న ముహూర్తం!**

## ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా చకచకా ఏర్పాట్లు

**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):** ఔటర్ రింగ్‌రోడ్డు వెంబడి హిమాయత్‌సాగర్ చెంత సిద్ధం చేసిన కొత్వాల్‌గూడ ఎకో పార్కు సందర్శకుల కోసం సిద్ధమవుతోంది. ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా డిసెంబరు 9న దీన్ని ప్రారంభించేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ (హెచ్?ఎండీఏ) చకచక ఏర్పాట్లు చేస్తోంది. వీటితో పాటు హెచ్‌ఎండీఏ పరిధిలో నిర్మాణం చేస్తున్న కాలనీ పార్కులనూ అందుబాటులోకి తేనున్నారు. ఐటీ కారిడార్, శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అనుసంధానం చేసే ఔటర్ రింగ్‌రోడ్డుకు ఆనుకొని దాదాపుగా 85 ఎకరాల విస్తీర్ణంలో కొత్వాల్‌గూడ ఎకో పార్కుకు శ్రీకారం చుట్టారు. రెండేళ్ల కిందట హెచ్‌ఎండీఏ ఈ పార్కు నిర్మాణాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ పార్కులో మొదటి దశ పనులు లక్ష్యం మేరకు పూర్తయ్యాయి. మొత్తం రూ.300 కోట్ల భారీ అంచనా వ్యయంతో దీనినిఅంతర్జాతీయస్థాయిలోరూపొందిస్తున్నారు.నగరశివారు ప్రాంతంలో ఉన్న కొత్వాల్ గూడ ఎకో పార్కును పక్కనే హిమాయత్‌సాగర్ ఉంది. ఏడాది పొడవునా నిండుగా ఉండటంతో చుట్టు పక్కల ప్రాంతాల నుంచి వేలాది మంది సందర్శకులు ఈ జలాశయం చూసేందుకు వస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలోనే హెచ్‌ఎండీఏ చేపట్టిన ఎకో పార్కుతోఎంతోమందికి కనులవిందుగామారనుంది.ఇందులోభాగంగానే అతిపెద్ద అక్వేరియం అత్యంత ప్రత్యేకంగా ఉండనుంది. ఎకో పార్కులో తొలి విడతలో ఎలివేటెడ్ వాక్‌వే(నడక దారి),పక్షులగ్యాలరీ,వివిధరకాలపూలతోకూడినఉద్యానవనం,బటర్‌ఫ్లైపార్కు,పార్కులోఅందం గాతీర్చిదిద్దిన పచ్చికబయళ్లను (గడ్డి) సందర్శకులకు అందుబాటులోకి తేనున్నారు.

# ఐటీఆర్ ఫైలింగ్‌లో ఆ ఫామ్ కీలకం..
## ఆన్‌లైన్‌లో ఈజీగా సబ్మిట్ చేసే అవకాశం




ఆదాయపు పన్ను రిటర్న్ అనేది నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మీ ఆదాయాలు, తగ్గింపులు, పన్ను చెల్లింపుల వివరాలను పన్ను శాఖకు సమర్పించే పత్రం. ఈ విధానాన్ని ఆదాయపు పన్ను దాఖలు అంటారు. ఐటీఆర్‌ను ఫైల్ చేయడం వల్ల సంవత్సరానికి మీ పన్ను బాధ్యతను గణించవచ్చు. ఏవైనా అదనపు పన్నులు చెల్లించాల్సి ఉంటుంది లేదా మీరు ఎక్కువ పన్నులు చెల్లించినట్లయితే వాపసు కోసం కోరవచ్చు. అంతేకాకుండా మీ మొత్తం ఆదాయం ప్రాథమిక మినహాయింపు థ్రెషోల్డ్‌ను అధిగమిస్తే లేదా మీరు మూలధన లాభాలు లేదా విదేశీ ఆదాయాలు వంటి నిర్దిష్ట రకాల ఆదాయాన్ని ఆర్జించినట్లయితే చట్ట ప్రకారం ఐటీఆర్‌ను సమర్పించడం తప్పనిసరి. ఐటీఆర్-1 సహజ్‌ని ఎవరు ఫైల్ చేయవచ్చు? ఐటీఆర్ ఫారమ్ 1 (సహజ్), ఫారం 4 (సుగమ్) అనేది చిన్న మరియు మధ్యస్థ పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన గణనీయమైన భాగాన్ని కల్పించేందుకు రూపొందించిన సరళీకృత సంస్కరణ. రూ.50 లక్షల వరకు ఆదాయం ఉన్న నివాసితులకు సహజ్ వర్తిస్తుంది. జీతం, ఒకే ఇంటి ఆస్తి, ఇతర వనరులు (వడ్డీ వంటివి), రూ. 5,000 వరకు వ్యవసాయ ఆదాయం నుండి పొందడం ద్వారా వ్యక్తులు, హిందూ అవిభక్త కుటుంబాలు, సంస్థలు (పరిమిత బాధ్యత భాగస్వామ్యాలు, నివాసితులు, మొత్తం ఆదాయం రూ. సెక్షన్ 44ఏడీ, 44ఏడీఏ, లేదా 44 ఏఈ కింద లెక్కించిన వ్యాపారం, వృత్తి ద్వారా వచ్చే ఆదాయంతో పాటుగా 50 లక్షలు సుగమ్‌ను ఫైల్ చేయవచ్చు. ఐటీఆర్-1 సహజ్‌కు అవసరమైన పత్రాలు మీకు ఫారం 16, ఇంటి అద్దె రసీదులు, పెట్టుబడి చెల్లింపు ప్రీమియం రసీదులు అవసరం. అయినప్పటికీ ఐటీఆర్ అనుబంధాలు లేని ఫారమ్‌లు, కాబట్టి మాన్యువల్‌గా లేదా ఎలక్ట్రానిక్‌గా ఫైల్ చేసినా మీ రిటర్న్‌తో పాటుగా ఎలాంటి డాక్యుమెంట్‌లను (పెట్టుబడి రుజువులు లేదా టీడీఎస్ సర్టిఫికెట్‌లు వంటివి) సమర్పించాల్సిన అవసరం లేదు. అయితే, అసెస్‌మెంట్‌లు లేదా విచారణలు వంటి పన్ను అధికారుల ద్వారా అభ్యర్థించే సందర్భాల్లో ఈ పత్రాలను ఉంచుకోవడం చాలా అవసరం. ఐటీఆర్-1 సహజ్ ఫైల్ చేయడం ఇలా ఈ-ఫైలింగ్ పోర్టల్‌లో నమోదిత వినియోగదారులు ఐటీఆర్-1 కోసం ప్రీ-ఫిల్లింగ్, ఫైలింగ్ సేవకు యాక్సెస్ కలిగి ఉంటారు. ఈ సేవ వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు తమ ఐటీఆర్-1ని ఆన్‌లైన్‌లో ఈ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా లేదా ఆఫ్‌లైన్ యుటిలిటీని ఉపయోగించి సమర్పించడానికి అనుమతిస్తుంది. ఈ వినియోగదారు మాన్యువల్ ఆన్‌లైన్ మోడ్ ద్వారా ఐటీఆర్-1ని ఫైల్ చేయడానికి మార్గనిర్దేశం చేస్తుంది. మీ యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ని ఉపయోగించి ఈ-ఫైలింగ్ పోర్టల్‌కి లాగిన్ చేయాలి. మీ డ్యాష్‌బోర్డ్‌లో ఈ-ఫైల్ ∩ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైల్ చేయాలి. ఆన్‌లైన్‌లో అసెస్‌మెంట్ ఇయర్, ఫిల్లింగ్ మోడ్‌ని ఎంచుకుని ఆపై కొనసాగించు క్లిక్ చేయాలి. ఒకవేళ మీరు ఇప్పటికే రిటర్న్‌ని పూరించి అది సమర్పణ కోసం పెండింగ్‌లో ఉంటే 'రెజ్యూమ్ ఫైలింగ్' క్లిక్ చేయాలి. ఒకవేళ మీరు సేవ్ చేసిన రిటర్న్‌ను విస్మరించి రిటర్న్‌ను మళ్లీ సిద్ధం చేయాలనుకుంటే 'కొత్త ఫైలింగ్ ప్రారంభించు' ఎంపికను ఎంచుకోవాలి. మీకు వర్తించే స్థితిని ఎంచుకుని, తదుపరి కొనసాగించడానికి 'కొనసాగించు' క్లిక్ చేయాలి. మీకు వర్తించే ఐటీఆర్‌ను మీరు ఎంచుకున్న తర్వాత అవసరమైన పత్రాల జాబితాను గమనించి, 'లెట్స్ గెట్ స్టార్ట్' క్లిక్ చేయాలి. ఫైల్ చేయడానికి గల కారణానికి సంబంధించి మీకు వర్తించే చెక్‌బాక్స్‌లను ఎంచుకుని, 'కొనసాగించు' క్లిక్ చేయాలి. మీ ముందే పూరించిన డేటాను సమీక్షించాలి. అవసరమైతే దాన్ని సవరించండి. మిగిలిన/అదనపు డేటాను నమోదు చేయాలి. ప్రతి విభాగం చివరిలో 'నిర్ధారించు' క్లిక్ చేయాలి. వివిధ విభాగాలలో మీ ఆదాయం, తగ్గింపు వివరాలను నమోదు చేయాలి. ఫారమ్‌లోని అన్ని విభాగాలను పూర్తి చేసి నిర్ధారించిన తర్వాత, 'ప్రొసీడ్' క్లిక్ చేయండి. పన్ను బాధ్యత ఉంటే మొత్తం పన్ను బాధ్యతపై క్లిక్ చేసిన తర్వాత మీరు అందించిన వివరాల ఆధారంగా మీ పన్ను గణనకు సంబంధించిన సారాంశం మీకు చూపుతారు. గణన ఆధారంగా చెల్లించాల్సిన పన్ను బాధ్యత ఉంటే, మీరు పేజీ దిగువన 'ఇప్పుడే చెల్లించండి'. 'తర్వాత చెల్లించండి' ఎంపికలను పొందుతారు. పన్ను బాధ్యత లేకపోతే (డిమాండ్ లేదు / వాపసు లేదు) లేదా మీరు 'రీఫండ్'కి అర్హులైతే 'ప్రివ్యూ రిటర్న్' క్లిక్ చేయండి. చెల్లించాల్సిన పన్ను బాధ్యత లేకుంటే లేదా పన్ను గణన ఆధారంగా వాపసు ఉంటే, మీరు 'ప్రివ్యూ' మరియు 'మీ రిటర్న్‌ను సమర్పించండి' పేజీకి వెళ్తారు. మీరు 'ఇప్పుడే చెల్లించండి'పై క్లిక్ చేస్తే పన్ను చెల్లింపులు చేయడానికి మీరు ఇష్టపడే బ్యాంకును ఎంచుకోవచ్చు. 'కొనసాగించు' క్లిక్ చేయాలి. ఈ-ఫైలింగ్ పోర్టల్ ద్వారా విజయవంతమైన చెల్లింపు తర్వాత ఒక విజయవంతమైన సందేశం ప్రదర్శించబడుతుంది. ఐటీఆర్ ఫైల్ చేయడం పూర్తి చేయడానికి 'రిటర్న్ టు ఫైలింగ్' క్లిక్ చేయాలి. 'ప్రివ్యూ రిటర్న్' క్లిక్ చేయాలి. 'ప్రివ్యూ, సబ్‌మిట్ యువర్ రిటర్న్' పేజీలో, డిక్లరేషన్ చెక్‌బాక్స్‌ని ఎంచుకుని, 'ప్రొసీడ్ టు ప్రివ్యూ' క్లిక్ చేయండి. మీ రిటర్న్‌ని ప్రివ్యూ చేసి, 'ప్రొసీడ్ టు ప్రాసిడ్' క్లిక్ చేయాలి. ధ్రువీకరించబడిన తర్వాత మీ 'ప్రివ్యూ-సమర్పించండి మీ రిటర్న్' పేజీలో, 'ధ్రువీకరణకు కొనసాగండి' క్లిక్ చేయాలి. మీ ధ్రువీకరణ పేజీని పూర్తి చేసిన తర్వాత మీకు నచ్చిన ఎంపికను ఎంచుకుని 'కొనసాగించు' క్లిక్ చేయాలి. ఈ-ధృవీకరణ పేజీలో మీరు రిటర్న్‌ను ఈ-వెరిఫై చేయాలనుకుంటున్న ఎంపికను ఎంచుకుని, 'కొనసాగించు' క్లిక్ చేయండి.

## కారు బీమాతో ఆర్థిక ధీమా.. క్లెయిమ్ చేసే సమయంలో ఆ తప్పలు చేస్తే ఇక అంతే..!

మీ వాహనానికి ప్రమాదాలు లేదా నష్టాల కారణంగా సంభవించే ఆర్థిక నష్టాలకు ఆటో బీమా కవరేజీని అందిస్తుంది. అయినప్పటికీ క్లెయిమ్‌ల ప్రక్రియను నావిగేట్ చేయడం ఎల్లప్పుడూ సులభం కాదు. క్లెయిమ్ చేసే సమయంలో అనేక లోపాలు తిరస్కరణకు దారితీయవచ్చు. ఈ విలక్షణమైన ఆపదలతో మిమ్మల్ని మీరు పరిచయం చేసుకోవడం వల్ల మీ పాలసీలో పేర్కొన్న సరైన పరిహారం పొందే అవకాశాలను పెంచుకోవచ్చు. ప్రమాదాలు లేదా వాహనం దెబ్బతినడం వల్ల ఉత్పన్నమయ్యే ఆర్థిక వైఫల్యాలకు వ్యతిరేకంగా కారు బీమా రక్షణ కవచంగా పని చేస్తుంది. ఈ ఆపదలను గురించి తెలుసుకోవడం వల్ల ప్రక్రియను సమర్థవంతంగా నావిగేట్ చేయడానికి, మీ పాలసీ ప్రకారం మీకు అర్హమైన పరిహారం పొందేందుకు మీకు అధికారం లభిస్తుంది. మీరు కారు బీమాకు సంబంధించిన సంక్లిష్టతలను మరింత సమర్థవంతంగా నావిగేట్ చేయవచ్చు. అలాగే క్లెయిమ్‌లు తిరస్కరించినప్పుడు సంభవించే ఆర్థిక వైఫల్యాల నుంచి మిమ్మల్ని మీరు రక్షించుకోవచ్చు. ఈ నేపథ్యంలో కారు బీమా క్లెయిమ్ చేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలుసుకుందాం. పాలసీ వివరాలు కారు ఇన్సూరెన్స్ క్లెయిమ్ తిరస్కరణలకు ప్రధాన కారణం పాలసీ ప్రత్యేకతల గురించి అవగాహన లేకపోవడమే. కారు బీమా పాలసీలు స్పష్టమైన అవగాహన లేకుండా నావిగేట్ చేయడం కష్టం. తగ్గింపులు, కవరేజీ పరిమితులు, మినహాయింపులు, వాహన వినియోగానికి సంబంధించిన ఫైన్ ప్రింట్ వంటి కీలక అంశాలను పూర్తిగా అర్థం చేసుకోవాలి. మినహాయింపులు మీ కారు బీమా పాలసీలో మినహాయింపుల గురించి తెలుసుకోవాలి. మీ కారును వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం లేదా ఉద్దేశపూర్వకంగా నష్టం కలిగించడం వంటి సాధారణ మినహాయింపులు. వీటిని తెలుసుకోవడం వల్ల మీరు క్లెయిమ్ తిరస్కరణకు దారితీసే కొన్ని కార్యకలాపాలను నివారించవచ్చు. క్లెయిమ్ జాప్యం మీ క్లెయిమ్ సమయం చాలా కీలకం. చాలా బీమా పాలసీలకు ఏదైనా సంఘటన జరిగిన వెంటనే క్లెయిమ్‌లను నివేదించడం అవసరం. ఆలస్యాలు క్లెయిమ్ ప్రక్రియను క్లిష్టతరం చేస్తాయి, ఎందుకంటే నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయడం లేదా లోపాన్ని గుర్తించడం కష్టం అవుతుంది. తక్షణ రిపోర్టింగ్ సున్నితమైన క్లెయిమ్‌ల ప్రక్రియను సులభతరం చేయడమే కాకుండా మీ బీమా ప్రొవైడర్ ద్వారా నిర్దేశించబడిన విధానపరమైన సమయపాలనకు మీరు కట్టుబడి ఉండేలా కూడా నిర్ధారిస్తుంది. అసంపూర్ణ సమాచారం మీరు కారు బీమా క్లెయిమ్‌ను ఫైల్ చేసినప్పుడు ప్రతి వివరాలు ముఖ్యమైనవి. అసంపూర్ణమైన లేదా సరికాని సమాచారాన్ని అందించడం వల్ల దావా తిరస్కరణకు దారితీయవచ్చు. ఇది సంఘటనకు సంబంధించిన వివరణ నుంచి వ్యక్తిగత సమాచారం, నష్టానికి సంబంధించిన వివరాల వరకు ప్రతిదీ కలిగి ఉంటుంది. కచ్చితత్వాన్ని నిర్ధారించడం సంభావ్య వివాదాలు లేదా ఆలస్యాన్ని నిరోధించడంలో సహాయపడుతుంది. మాదక ద్రవ్యాల ప్రభావం మద్యం లేదా మాదకద్రవ్యాల ప్రభావంతో డ్రైవింగ్ చేయడం చట్టవిరుద్ధం మాత్రమే కాకుండా కారు బీమా పాలసీలు ఆ కారణంగా తిరస్కరిస్తారు. ప్రమాదం జరిగినప్పుడు మీరు ప్రభావంతో ఉన్నారని నిర్ధారిస్తే మీ క్లెయిమ్ దాదాపుగా తిరస్కరిస్తారు. బీమా కంపెనీలు, పరివాహన్ డిపార్ట్‌మెంట్ దీనిని తీవ్రమైన రిస్క్‌గా, పాలసీ నిబంధనల ఉల్లంఘనగా భావించి, భారీ జరిమానాలు, క్లెయిమ్ తిరస్కరణకు దారి తీస్తుంది. ప్రీమియంల చెల్లింపు ప్రీమియం చెల్లింపులు మీ కారు బీమా పాలసీకి వెన్నెముక. ఈ చెల్లింపులను సకాలంలో చేయడంలో విఫలమైతే కవరేజీలో లోపం ఏర్పడవచ్చు. అంటే కవరేజీ లేని కాలంలో ఎటువంటి క్లెయిమ్‌లు గౌరవించబడవు. స్వయంచాలక చెల్లింపులు లేదా రిమైండర్‌లను సెటప్ చేయడం ఈ పర్యవేక్షణను నివారించడంలో సహాయపడుతుంది. అనధికార వాహన వినియోగం మీ పాలసీలో అంగీకరించని ప్రయోజనాల కోసం (వాణిజ్య ప్రయోజనాల కోసం వ్యక్తిగత వాహనాన్ని ఉపయోగించడం వంటివి) మీ వాహనాన్ని ఉపయోగించడం వల్ల మీ దావా చెల్లదు. మీ కారు భీమా వ్యక్తిగతమైనా, వాణిజ్యమైనా లేదా రెండింటికీ తగిన వినియోగాన్ని కవర్ చేస్తుందని నిర్ధారించుకోండి. మీ బీమా సంస్థతో దీన్ని స్పష్టం చేయడం వలన వాహన వినియోగానికి సంబంధించిన అపార్థాలు, తిరస్కరించే క్లెయిమ్‌లను నిరోధించవచ్చు.



## సీనియర్ సిటిజన్లు ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైల్ చేయాల్సిన అవసరం లేదా..? అసలు విషయం తెలిస్తే షాక్

గరిష్ట మినహాయింపు పరిమితిని మించి ఆదాయం ఉన్న వ్యక్తులకు ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేయడం తప్పనిసరి. 60 ఏళ్లలోపు వారికి ఆర్థిక సంవత్సరంలో వారి స్థూల మొత్తం ఆదాయం రూ. 2.5 లక్షలు దాటితే తప్పనిసరిగా ఐటీఆర్‌ను దాఖలు చేయాలి. ఈ ప్రాథమిక మినహాయింపు పరిమితి పాత, కొత్త పన్ను విధానాలలో ఈ వ్యక్తులకు స్థిరంగా ఉంటుంది. ఆదాయపు పన్ను ప్రయోజనాల కోసం మునుపటి సంవత్సరంలో ఎప్పుడైనా 60 ఏళు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తి 80 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తి సీనియర్ సిటిజన్‌గా వర్గీకరిస్తారు. సూపర్ సీనియర్ సిటిజన్ అంటే మునుపటి సంవత్సరంలో ఎప్పుడైనా 80 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వ్యక్తి నివాసిగా నిర్వచిస్తారు. అయితే ఆదాయపు పన్ను చట్టం, 1961లోని సెక్షన్ 194పి, ఏప్రిల్ 1, 2021 నుండి అమల్లోకి వచ్చింది. 75 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న సీనియర్ సిటిజన్‌లు ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం నుండి మినహాయించబడే పరిస్థితులను వివరిస్తుంది. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను షరత్తుల గురించి వివరాలను తెలుసుకుందాం. ఆదాయపు పన్ను మినహాయింపు కోసం షరతులు సీనియర్ సిటిజన్ తప్పనిసరిగా 75 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు కలిగి ఉండాలి. ఒక సీనియర్ సిటిజన్ మునుపటి సంవత్సరంలో తప్పనిసరిగా 'రెసిడెంట్' అయి ఉండాలి. ఒక సీనియర్ సిటిజన్‌కు పెన్షన్, వడ్డీ ఆదాయం మాత్రమే ఉండాలి. వారు తమ పెన్షన్‌ను పొందే అదే పేర్కొన్న బ్యాంకు నుంచి వచ్చిన/ఆర్జించిన వడ్డీ ఆదాయంతో ఉండాలి. సీనియర్ సిటిజన్ పేర్కొన్న బ్యాంకుకు డిక్లరేషన్ అందజేస్తారు. చాప్టర్ ఏ కింద తగ్గింపులు, 87 ఏ కింద రాయితీని పరిగణనలోకి తీసుకున్న తర్వాత సీనియర్ సిటిజన్‌లకు టీడీఎస్ తీసివేయడానికి కేంద్ర ప్రభుత్వం పేర్కొన్న బ్యాంక్ బాధ్యత వహిస్తుంది. పేర్కొన్న బ్యాంక్ 75 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్‌లకు పన్ను మినహాయించిన తర్వాత వారు ఆదాయపు పన్ను రిటర్న్‌లను అందించాల్సిన అవసరం ఉండదు. వారు తప్పనిసరిగా ఫైల్ చేయాల్సిందే ఒక వ్యక్తి (భారతదేశంలో నివాసి, సాధారణ నివాసి) అతను/ఆమె గరిష్ట మినహాయింపు పరిమితిని మించని ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను రిటర్న్‌ను ఫైల్ చేయాల్సి ఉంటుంది. లాభదాయకమైన యజమానిగా లేదా మరేదైనా భారతదేశం వెలుపల ఉన్న ఏదైనా ఆస్తిని (ఏదైనా సంస్థలో ఏదైనా ఆర్థిక ఆసక్తితో సహా) కలిగి ఉంటుంది. భారతదేశం వెలుపల ఉన్న ఏదైనా ఖాతాలో సంతకం చేసే అధికారాన్ని కలిగి ఉంటుంది భారతదేశం వెలుపల ఉన్న ఏదైనా ఆస్తికి (ఏదైనా సంస్థలో ఏదైనా ఆర్థిక ఆసక్తితో సహా) లబ్ధిదారుడు రిటర్న్ ఫైల్ చేయాల్సి ఉంటుంది. సెక్షన్ 139 (1)కి ఏడవ నిబంధన ప్రకారం అసెస్సీ సెక్షన్ 139(1)లోని ఏడవ నిబంధన కిందకు వస్తే స్థూల మొత్తం ఆదాయంతో సంబంధం లేకుండా ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేయడం తప్పనిసరి. ఈ నిబంధన ప్రకారం వ్యక్తులు తమ ఆదాయం గరిష్ట మినహాయింపు పరిమితిని మించకుండా ఉన్నందున దాఖలు చేయకుండా మినహాయించబడాలి. మునుపటి సంవత్సరంలో వారు కలిగి ఉన్నట్లయితే, రిటర్న్‌ను ఫైల్ చేయాలి.

## పిన్ లేకుండానే యూపీఐ చెల్లింపులు.. పేటీఎంలో అందుబాటులోకి నయా ఫీచర్

భారతదేశంలో ఇటీవల కాలంలో ఆన్‌లైన్ చెల్లింపులు విపరీతంగా పెరిగాయి. ఆన్‌లైన్ చెల్లింపుల్లో యూపీఐ చెల్లింపులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. వివిధ యూపీఐ యాప్స్ చెల్లింపుల్లో వాటి ప్రాముఖ్యతను నిలుపుకుంటున్నాయి. అయితే యూపీఐ చెల్లింపులను చేయడానికి కచ్చితంగా నెట్‌వర్క్ అవసరం కావడంతో కొంతమంది ఇబ్బందిపడుతున్నారు. ఈ నేపథ్యంలో పిన్ అవసరం చిన్నస్థాయి చెల్లింపులు చేసేలా యూపీఐ లైట్ యాప్‌లు వచ్చాయి. తాజాగా ప్రముఖ కంపెనీ పేటీఎం కూడా యూపీఐ లైట్ సేవలను అందిస్తున్నట్లు ఇటీవల ఓ ప్రకటనలో పేర్కొంది. పేటీఎం మాతృ సంస్థ వన్97 కమ్యూనికేషన్స్ యూపీఐ లైట్ వాలెట్‌పై దృష్టి సారిస్తోంది. ఈ వాలెట్ తక్కువ-విలువ రోజువారీ చెల్లింపులను ఇష్టపడే వినియోగదారుల కోసం రూపొందించారు. పేటీఎం యూపీఐ లైట్ వ్యాలెట్ పేటీఎం యూపీఐ లైట్ వాలెట్ వినియోగదారులు ఎటువంటి విఫలమయ్యే ప్రమాదంలేకుండాతక్షణమేరూ.500వరకు లావాదేవీలు చేయడానికి అనుమతిస్తుంది. పేటీఎం పత్రికా ప్రకటనలో పేర్కొన్నట్లుగా వినియోగదారులు రోజుకు రెండుసార్లు తమ వాలెట్కు రూ.2,000వరకు జోడించవచ్చు. మొత్తం రోజుకు రూ.4,000. కిరాణా సామాను కొనుగోలు చేయడం, పార్కింగ్ కోసం చెల్లించడం లేదా రోజువారీ ప్రయాణ ఛార్జీలను కవర్ చేయడం వంటి చిన్న చెల్లింపులుచేసే వ్యక్తులకుఈసేవ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది .యూపీఐ లైట్ చెల్లింపులను యాక్టివేట్ చేయడం ఇలా పేటీఎం యాప్‌ను ఓపెన్ చేసి హోరీమ్ పేజీలో 'యూపీఐలైట్ యాక్టివేట్' చిహ్నాన్ని ఎంచుకోవాలి.యూపీఐ లైట్‌తో ఉపయోగించడానికి కావాల్సినన బ్యాంక్ ఖాతాను ఎంచుకోవాలి.లావాదేవీల కోసం మీరు యూపీఐ లైట్‌కు జోడించాలనుకుంటున్న మొత్తాన్నినమోదు చేయాలి.మీ యూపీఐ లైట్ ఖాతాను సృష్టించడానికి ఎంపిన్‌ను ధ్రువీకరిస్తే యూపీఐ లైట్ ఖాతా ఇప్పుడు సులభమైన వన్-ట్యాప్ చెల్లింపుల కోసం సెటప్ అవుతుంది. యూపీఐ క్యూఆర్ కోడ్‌ను ఉపయోగించడం మీరు ఏదైనా యూపీఐ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారామొబైల్ నంబర్‌ను నమోదు చేయాలి. లేదా మీ పరిచయాల జాబితా నుండి ఎంచుకోవడం ద్వారా చెల్లించడానికి యూపీఐ లైట్ వాలెట్‌ను ఉపయోగించవచ్చు . వన్ 97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ (ఓసీఎల్), యాక్సిస్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), యస్ బ్యాంక్ వంటి టాప్ పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్స్ (పీఎస్‌పీ) మధ్య సహకారం సున్నితమైన చెల్లింపు అనుభవాన్ని అందించడమే లక్ష్యంగా ఉంది.

# వ్యాపారం

## ఆహార ద్రవ్యోల్బణంతో ఆ సమస్యలు మరింత జటిలం



ఆహార ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ట స్థాయిని తాకడం మే నుంచి జూన్ వరకు ఆందోళన కలిగిస్తుందని ఐసీఆర్ఏ చీఫ్ ఎకనామిస్ట్ అదితి నాయర్ ఇటీవల హెచ్చరించారు. హీట్‌వేవ్ ముప్పు పొంచి ఉందని అందువల్ల నిత్యావసర వస్తువుల ధరలను పెరిగి పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తుందని పేర్కొన్నారు. వేసవి ప్రారంభంలో పాడైపోయే వస్తువుల ధరలు పైకి ఎగబాకుతున్నాయి. రాబోయే రెండు నెలల్లో ఆహార ద్రవ్యోల్బణం మరింత పెరుగుతుందని మేము భావిస్తున్నామని ఆమె పేర్కొంది. బేస్ ఎఫెక్ట్ చాలా సహాయకరంగా మారినందున ఈ ఏడాది జూలై-ఆగస్టులో మేము తాత్కాలికంగా పతనమయ్యే రీడింగ్‌లతో ముగుస్తాయి. ఈ నేపథ్యంలో నిపుణులు హెచ్చరికల గురించి వివరాలను తెలుసుకుందాం. గత సంవత్సరం అధిక బేస్ ప్రభావం జూలై, ఆగస్టులో ఉన్నప్పటికీ రుతుపవనాల ప్రభావం తదుపరి నెలల్లో ధర పరిస్థితులను నిర్ణయిస్తుంది. ఇటీవల విడుదల చేసిన గణాంకాల ప్రకారం ఏప్రిల్‌లో టోకు ధరల సూచీ (డబ్ల్యూపీఐ) ఆధారిత ఆహార ద్రవ్యోల్బణం నాలుగు నెలల గరిష్ట స్థాయి 7.74 శాతానికి చేరుకుంది. రిటైల్ ఆహార ద్రవ్యోల్బణం కూడా ఏప్రిల్ 2023లో 3.84 శాతం నుండి 2024 ఏప్రిల్‌లో 8.70 శాతం వద్ద మొండిగా ఉంది. ఆహార ద్రవ్యోల్బణం పథాన్ని నిర్ణయించడంలో వాతావరణం ఒక ముఖ్యమైన అంశంగా నిలుస్తుంది. గతేడాది రుతుపవనాలు అంత అనుకూలంగా లేవని ఈ ఏడాది దేశంలోని కొన్ని ప్రాంతాల్లో వేడిగాలులు ఉన్నాయి. ఆహార ద్రవ్యోల్బణం జూలై-ఆగస్టు 2023లో చాలా ఎక్కువగా ఉంది. ఇది వరుసగా 15.09 శాతం, 11.43 శాతంగా ఉంది. కాబట్టి జూలై, ఆగస్టు నెలల్లో మనకు ఆహార ద్రవ్యోల్బణం చాలా తక్కువగా ఉంటుంది. ఆ తర్వాత పరిస్థితులు సాధారణ స్థితికి వస్తాయి. అప్పటికి వర్షాకాలం సగానికి పైగా ముగుస్తుంది. ఆగస్టు తర్వాత ఆహార ద్రవ్యోల్బణం పథం కోసం ఆ సూచనలు ముఖ్యమైనవిగా మారతాయని నిపుణులు చెబుతున్నారు. అధిక ఆహార ధరలు ఏప్రిల్‌లో డబ్ల్యూపీఐ ద్రవ్యోల్బణాన్ని 13 నెలల గరిష్ట స్థాయి 1.26 శాతానికి పెంచాయి. రిటైల్ ద్రవ్యోల్బణం గణాంకాల ప్రకారం ఆహారం, కూరగాయల ధరలు ఎక్కువగా ఉన్నప్పటికీ ఏప్రిల్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత ద్రవ్యోల్బణం 11 నెలల కనిష్టానికి 4.83 శాతానికి చేరుకుంది.

## భారత్‌లో త్వరలో ఎయిర్ టాక్సీ సేవలు.. ఛార్జీలు ఎలా ఉంటాయో తెలుసా?




తక్కువ సమయంలో సుదూర ప్రయాణాలను పూర్తి చేయడానికి ఎయిర్ టాక్సీలు సహాయపడతాయి. అలాగే దీని కోసం మీరు విమానాశ్రయానికి వెళ్లవలసిన అవసరం లేదు. ఇది కాకుండా, విమాన టిక్కెట్లతో పోలిస్తే ఎయిర్ టాక్సీ ఛార్జీలు కూడా చాలా తక్కువ. అందుకే రాబోయే రోజుల్లో ఇది ఏవియేషన్ స్టార్టప్‌గా పరిగణిస్తాయి.ముందుగా దుబాయ్‌లో ఎయిర్ టాక్సీ సర్వీసును ప్రారంభం: ఏవియేషన్ స్టార్టప్ జాబీ ప్రపంచంలోనే మొట్టమొదటి ఎయిర్ టాక్సీని ప్రారంభించబోతోంది. కంపెనీ త్వరలో దుబాయ్‌లో ప్రపంచంలోనే మొట్టమొదటి ఫ్లయింగ్ టాక్సీ సర్వీస్‌ను ప్రారంభించనుంది. స్టార్టప్ ఈ ఏడాది ప్రారంభంలో గల్ఫ్ ఎమిరేట్స్‌తో తన భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఈ టాక్సీ 2025 నాటికి దుబాయ్‌లో పని చేస్తుంది. టయోటా వంటి ప్రముఖ కార్ కంపెనీ కూడా జాబీ ఏవియేషన్‌లో 394 మిలియన్లు పెట్టుబడి పెడుతోంది. భారతదేశంలో ఎయిర్ టాక్సీ సేవలు ప్రారంభం ఇంట్‌గ్లోబ్ ఏవియేషన్, ఆర్చర్ ఏవియేషన్ సంయుక్తంగా భారతదేశంలో ఎయిర్ టాక్సీ సేవలను ప్రారంభిస్తున్నాయి. ఢిల్లీలోని కన్నాట్ ప్యాలెస్ నుండి గురుగ్రామ్‌కు ఎయిర్ టాక్సీ సర్వీస్ 2026 నాటికి ప్రారంభమయ్యే అవకాశం ఉంది. న్యూఢిల్లీలోని కన్నాట్ ప్లేస్-గురుగ్రామ్ మధ్య ప్రయాణాన్ని ఎయిర్ టాక్సీలో కేవలం 7 నిమిషాల్లో పూర్తి చేయవచ్చు. ఈ ఎయిర్ ట్యాక్సీలో పైలట్‌తో సహా ఐదుగురు ప్రయాణించవచ్చు. ముంబయి, బెంగళూరులో ఎయిర్ ట్యాక్సీలను కూడా ప్రారంభించే యోచనలో ఉంది. టాక్సీ 150 కి.మీ ఇంటర్‌గ్లోబ్ ఎంటర్‌ప్రైజెస్ ఎయిర్ టాక్సీని మిడ్‌నైట్ అంటారు. ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ నుంచి గురుగ్రామ్ వరకు 27 కిలోమీటర్ల ప్రయాణం ప్రస్తుతం 60 నుంచి 90 నిమిషాలు పడుతుందని కంపెనీ తెలిపింది. ఈ ఎయిర్ టాక్సీ ద్వారా ఈ సమయాన్ని 7 నిమిషాలకు తగ్గించడమే మా లక్ష్యం. ఎయిర్ టాక్సీలో పైలట్ కాకుండా నలుగురు ప్రయాణికులు కూర్చోవచ్చు. ఇది ఒక్కసారి ఛార్జ్ చేస్తే దాదాపు 150 కి.మీ ప్రయాణించవచ్చు. ఆర్చర్ ఏవియేషన్ ప్రకారం.. కన్నాట్ ప్లేస్ నుండి గురుగ్రామ్ వరకు ఏడు నిమిషాల విమానంలో సుమారు 2 నుండి 3 వేల రూపాయలు ఖర్చు అవుతుంది.

## బీఎస్ఎన్ఎల్ నుంచి సూపర్‌హిట్ ప్లాన్.. అతి చౌకైన రీఛార్జ్‌తో 35 రోజుల వ్యాలిడిటీ!

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ 35 రోజుల ప్రీపెయిడ్ ప్లాన్ అందుబాటులో ఉంది. ఈ ప్లాన్ ఒక నెల కంటే ఎక్కువ కాలం ఉంటుంది. ఇది బీఎస్ఎన్ఎల్ సరసమైన ప్లాన్. ప్లాన్‌లో తన కస్టమర్‌లకు వాయిస్ కాల్, డేటా ప్రయోజనాలను కూడా అందిస్తోంది. బీఎస్ఎన్ఎల్ కస్టమర్‌లు తమ సిమ్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవడానికి చౌకైన ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ మీకు ఉపయోగకరంగా ఉంటుంది. రూ. 107 రీఛార్జ్ ప్లాన్: బీఎస్ఎన్ఎల్ రూ.107 ప్లాన్ వాలిడిటీ 35 రోజులు. ఈ ప్లాన్‌లో కస్టమర్లకు 3% డేటా లభిస్తుంది. ఈ ప్లాన్ ప్రత్యేకత ఏమిటంటే.. ఈ ప్లాన్ బీఎస్ఎన్ఎల్ చౌకైన ప్లాన్‌లలో ఒకటి. డేటా పరిమితి ముగిసిన తర్వాత దాని వేగ పరిమితి 40%కి తగ్గుతుంది. ఈ ప్లాన్ ఒక నెల కంటే ఎక్కువ వాలిడిటీని ఇస్తుంది. ఈ ప్లాన్‌లో వినియోగదారులు 200 నిమిషాల ఉచిత వాయిస్ కాల్ సేవను పొందుతారు.అంతేకాకుండా ఈ ప్లాన్‌లో 35రోజుల పాటు బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సేవ కూడా అందుబాటులోఉంటుంది.ఈ కస్టమర్లకు ఈ ప్లాన్ ఉత్తమమైనది తక్కువ ఖర్చుతో తమ సిమ్‌ను యాక్టివ్‌గా ఉంచుకోవడానికి ప్లాన్ కోసం చూస్తున్న కస్టమర్‌లకు ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. ఈ ప్లాన్‌లో 200 నిమిషాల కాలింగ్ ఉచితంగా లభిస్తుంది. ఈ ప్లాన్ మీని 35 రోజుల పాటు యాక్టివ్‌గా ఉంటుంది. ఇదే ఈ ప్లాన్ ప్రత్యేకత. మీరు తక్కువ డేటాతో చౌక ప్లాన్ కోసం చూస్తున్నట్లయితే, ఈ ప్లాన్ మీకు సహాయం చేస్తుంది. రూ.107 రీఛార్జ్ ప్లాన్‌తో 35రోజుల పాటువ్యాలిడిటీ ఉంటుంది. అంటే రోజుకు కేవలం3 రూపాయలు మాత్రమే పడుతుందని భావించవచ్చు. అతి తక్కువ ప్లాన్‌తో ఎక్కువ రోజుల వ్యాలిడిటీ ఉండాలని కోరుకునే వారికి ఈ ప్లాన్ అద్భుతంగా పని చేస్తుంది.

# బెండకాయలో ఉన్న ఆరోగ్య ప్రయోజనాలు తెలుసా..?
# ఖాళీ కడుపుతో ఇలా వాడితే బోలెడు లాభాలు..



బెండకాయ చాలా మందికి ఇష్టమైన కూరగాయ. దీంతో ఎన్నో రకాల వంటకాలు తయారుచేస్తాం. బెండకాయ ఫ్రై, బెండకాయ మసాలా, కర్రీ, చారు ఇలా ఎన్నో వంటకాలు. అయితే, రోజూ ఖాళీ కడుపుతో బెండకాయ నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని నిపుణులు చెబుతున్నారు. బెండాకాయను రాత్రంతా నీళ్లలో నానబెట్టి మర్నాడు ఉదయం ఈ నీటిని తాగాలని చెబుతున్నారు. బెండకాయ నీటి కోసం ముందుగా లేత బెండకాయలను నాలుగు తీసుకుని శుభ్రంగా వాష్ చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని నిలువునా, అడ్డంగా ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఒక బౌల్‌లో డ్రింకింగ్ వాటర్ పోసి అందులో కట్ చేసుకున్న బెండకాయ ముక్కలు వేయాలి. రాత్రంతా అవి నీటిలో బాగా నానిపోతాయి. ఆ మర్నాడు బెండకాయ నీటిని వడకట్టి నీటిని తాగండి. ఇక దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు.. బెండకాయలో ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి కలిగి ఉంటాయని చెప్పారు. ఇందులో విటమిన్ బి, సి, ఫోలిక్ యాసిడ్, ఫైబర్ పుష్కలంగా ఉన్నాయి. ఇది ఆకలిని తగ్గిస్తుంది. తద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అలాగే, ఫెన్నెల్ వాటర్ శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి, జీవక్రియను పెంచడానికి సహాయపడుతుంది. బెండకాయలో మాంగనీస్ ఉంటుంది. ఇది జీవక్రియ, రక్తంలో చక్కెర నియంత్రణకు కీలకమైన ఖనిజం. బెండకాయలో కరిగే, కరగని ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. రక్తంలో చక్కెరను నియంత్రించడంలో ఇది ప్రభావవంతంగా ఉంటుంది. ఇది శరీరం నుండి కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదిస్తుంది. జీర్ణక్రియను ఆలస్యం చేస్తుంది. బెండకాయలో విటమిన్ ఎ, సి మరియు యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇది రక్తాన్ని శుద్ధి చేయడంతోపాటు టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. ఇది చర్మం వృద్ధాప్య ప్రక్రియను ఆలస్యం చేయడంలో, మచ్చలు ఇతర చర్మ సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. బెండకాయలో ఫైబర్, ప్రోటీన్, కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఫాస్పరస్ పుష్కలంగా లభిస్తాయి. ఐరన్, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, కాపర్ వంటి పోషకాలు ఉన్నాయి. బెండకాయ రోగనిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. బెండకాయలో ఫ్లేవనాయిడ్స్, పాలీఫెనాల్స్ వంటి యాంటీఆక్సిడెంట్లు అధికం. కళ్లకు , ఎముకలకు బెండకాయ చాలా మంచిది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు బెండకాయ చాలా మంచిది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో బెండకాయ నానబెట్టిన నీటిని తాగితే రక్తంలో చక్కెర స్థాయి అదుపులో ఉంటుంది. కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచడంలో సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బెండకాయలో క్యాన్సర్ నిరోధక గుణాలు ఉన్నాయి. పేగు క్యాన్సర్ వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుచడంలో బెండకాయ సహాయపడుతుంది. బరువు తగ్గడానికి, రక్తపోటు నియంత్రణలో బెండకాయ సహాయపడుతుంది. బెండకాయను ఉడికించేటప్పుడు నూనె తక్కువ వాడితే ఆరోగ్యానికి మంచిది.



# ఆరు గంటల కంటే తక్కువగా నిద్రపోతున్నారా.. అయితే మీ బాడీ ఇక షెడ్డుకే, లేటెస్ట్ సర్వేలో షాకింగ్ నిజాలు

నిద్ర లేమి చాలా మందికి జీవితంలో ఒక భాగమైపోయింది. డిజిటల్ క్రియేటర్స్ అవార్డ్‌లో ఇటీవల జరిగిన ఇంటరాక్షన్ సందర్భంగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కూడా మనిషి నిద్ర ప్రాముఖ్యతను హైలైట్ చేశారు. చాలామంది తమ నిద్ర దినచర్యకు సంబంధించి క్రమశిక్షణతో లేరని నొక్కి చెప్పాడు. ప్రపంచ నిద్ర దినోత్సవం సందర్భంగా లోకల్ సర్కిల్స్ నిర్వహించిన తాజా సర్వేలో గత రెండేళ్లలో, రోజుకు 7 గంటలు కూడా నిరంతరాయంగా నిద్రపోవడంలో అనేక మంది పౌరులు సమస్యలు ఎదుర్కొంటున్నారని వెల్లడించింది. సర్వే ప్రకారం, 61 శాతం మంది భారతీయులు గత 12 నెలల్లో రాత్రిపూట 6 గంటల కంటే తక్కువ నిరంతరాయంగా నిద్రపోగా, 38 శాతం మంది రాత్రిపూట 4 నుండి 6 గంటల నిరంతరాయ నిద్రను పొందుతున్నారు. వారిలో దాదాపు 23 శాతం మంది పౌరులు 4 గంటల వరకు నిద్రపోవడం లేదట. అయితే 50 శాతం మంది ప్రజలు రోజుకు 6 గంటల కంటే తక్కువ నిద్రపోతున్నారట. సర్వేలో అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఇంతకు ముందు నిర్వహించిన సర్వేలతో పోల్చినప్పుడు, ప్రతిరోజూ 6 గంటల కంటే తక్కువ నిద్రపోయే భారతీయ పౌరుల శాతం 2022లో 50 శాతం నుండి 2023లో 55 శాతానికి పెరిగింది. 2024లో నిద్ర లేమి ఫిర్యాదులతో ప్రతివాదులు 61 శాతానికి నిరంతరంగా పెరుగుతున్నారని సర్వే పేర్కొంది. 72 శాతం మంది ప్రతివాదులు నిద్రలో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించడం కోసం మేల్కొంటారని చెప్పారు. అంతరాయం లేని నిద్ర వెనుక మానసిక ఆరోగ్య సమస్యల నుండి శారీరక ఆరోగ్య సమస్యల వరకు ఉండవచ్చు. ఇక దాదాపు 72 శాతం మంది తమ నిద్రలో ఒకసారి లేదా అంతకంటే ఎక్కువ సార్లు వాష్‌రూమ్‌ని ఉపయోగించారు. సర్వేలో దాదాపు 43 శాతం మంది వ్యక్తులు నిద్రపోవడానికి చాలా సమయం తీసుకుంటున్నారని, ఇక ఉదయాన్నే ఇంటి కార్యకలాపాలకు దూరంగా ఉంటారని చెప్పారు. -19 మహమ్మారి సమయంలో వారి నిద్ర నాణ్యత క్షీణించిందని సర్వేలో



పాల్గొన్న 26 శాతం మంది వ్యక్తులు గుర్తించారు. యోగ, ధ్యానం నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మంచి నిద్ర కోసం కొన్ని చిట్కాలు రోజూ నడవడం, గంటపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వల్ల నిద్ర మెరుగుపడుతుంది. ఆరోగ్యంగా తినండి లేదా తేలికపాటి రాత్రి భోజనం చేయండి. రాత్రి భోజనం, నిద్రవేళ మధ్య 3 గంటల గ్యాప్ ఉంచండి. నిద్రకు 3 గంటల ముందు టీ లేదా కాఫీకి దూరంగా ఉండండి. మంచి నిద్ర కోసం మీరు పుస్తకాన్ని చదవవచ్చు. ధ్యానం చేయవచ్చు

## ఈ సూపర్ ఫుడ్స్‌తో మెరిసే చర్మం సొంతం



కాంతులీనే చర్మం కోసం పలువురు రకరకాల చర్మ సంరక్షణ ఉత్పత్తులను వాడుతూ ప్రయోగాలు చేస్తుంటారు. చర్మ సౌందర్యాన్ని సహజ సిద్ధంగా పెంపొందించి చర్మ నిగారింపులో కీలకంగా పనిచేసే ఆహార పదార్ధాలను మాత్రం నిర్లక్ష్యం చేస్తుంటారు. యూఎస్ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హెల్త్  2020 పరిశోధనా కథనంలో ప్రస్తావించిన వివరాల ప్రకారం పోషకాహారానికి చర్మ ఆరోగ్యంతో సంబంధం ఉందని వెల్లడైంది. దెబ్బతిన్న చర్మాన్ని పోషకాహారం, మన ఆహారపు అలవాట్లతో చక్కదిద్దవచ్చని పోషకాహార నిపుణులతో పాటు డెర్మటాలజిస్టులూ చెబుతున్నారు. మీ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలంటే ఐదు భారతీయ సూపర్ ఫుడ్స్‌ను ఎంచుకోవాలని ఎండీ, డెర్మటాలజిస్ట్ డాక్టర్ జుష్య భాటియా సరిన్ ఇన్‌స్టాగ్రాంలో షేర్ చేశారు. నట్స్ నుంచి కూరగాయాలు, మసాలా దినుసులు, తృణధాన్యాల వంటివి వివిధ రెసిపీల్లో వాడితే చర్మ సంరక్షణ, చర్మ ఆరోగ్యం మెరుగవుతుందని చెబుతున్నారు. టమాటాలు చర్మ సౌందర్యానికి అద్భుతంగా పనిచేస్తాయని ఆమె చెబుతున్నారు. ఇందులో ఉండే లైకోపీన్ అనే యాంటీ ఏజింగ్, యాంటీఆక్సిడెంట్స్ చర్మానికి మేలు చేస్తాయి. టమాటా సూప్స్, టమాటా కర్రీ వంటి వండిన టమాటా డిష్‌లను అధికంగా తీసుకోవాలని ఇన్‌స్టాగ్రాం రీల్‌లో ఆమె వివరించారు. ఇంకా రెడ్ క్యారెట్స్, వాటర్ మెలన్స్, పపాయాల వంటివి కూడా చర్మ సంరక్షణకు ఉపయోగపడతాయని తెలిపారు. ఇక చర్మ ఆరోగ్యానికి మేలు చేసే ఐదు ఆహార పదార్ధాలను పరిశీలిస్తే..

## ఆలివ్ షాట్స్.. ఇప్పుడిదే సరికొత్త ట్రెండ్

షాట్స్ అంటే మద్యానికి సంబంధించిన గ్లాసులే గుర్తుకొస్తాయి. కానీ ఇప్పుడో సరికొత్త ట్రెండ్ మొదలైంది. అదే ఆలివ్ ఆయిల్ షాట్స్! ఓ రెండు టేబుల్ స్పూన్ల ఆలివ్ నూనెను గుటుక్కున మింగేయడమే. ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. సాక్షాత్తు కర్దాషిన్, జెన్నిఫర్ లోపెజ్ మద్దతిస్తున్న ట్రెండ్. జెన్నిఫర్‌కు ఆలివ్ ఆయిల్ మీద ఎంత నమ్మకం అంటే తన తరగని అందానికి రహస్యం బొటిక్స్, సర్జరీలు కాదు, ఆలివ్ ఆయిల్ సేవనమే అని చెబుతారు. నిజంగానే ఆలివ్ ఆయిల్‌తో చాలా ఉపయోగాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో ఉండే పాలిఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్స్ చర్మ సంరక్షణకు దోహదం చేస్తాయట. గుండె నుంచి కాలేయం వరకు శరీరంలోని అన్ని అవయవాలకూ ఆలివ్ ఆయిల్ మేలు చేస్తుందనేది నిపుణుల మాట. భోజనానికీ భోజనానికీ మధ్య విరామంలో ఆలివ్ షాట్స్ తీసుకుంటే మంచిదని సూచిస్తున్నారు. దీనికోసం ఎలాంటి రసాయనాలూ కలవని వర్జిన్ ఆలివ్ ఆయిల్‌ని రెండు చెంచాలు వాడాలి. అయితే, ఇలా చేయడం అందరి శరీరాలకు పడకపోవచ్చనీ, వైద్యులను సంప్రదించిన తర్వాతే ఆలివ్ షాట్స్ తీసుకోవాలనీ నిపుణులు సూచిస్తున్నారు.

## మౌత్‌వాష్ వాడటం మంచిదేనా.. నోటిలో పుండ్లు ఉంటే వాడొచ్చా ?




మౌత్‌వాష్‌ను ఒకప్పుడు విలాసంగా భావించేవారు. ఇప్పుడలా కాదు. నలుగురిలో మాట్లాడే టప్పుడు అసౌకర్యంగా ఉండకూడదన్నా, నోరు తాజాగా అనిపించాలన్నా.. మౌత్‌వాష్ వాడేస్తున్నారు. ఫ్లోరైడ్ జోడించిన మౌత్‌వాష్ వల్ల పళ్లకు బలమనీ, ఆల్కహాల్ కలవని మౌత్‌వాష్ వల్ల దుష్ఫలితాలు తగ్గుతాయనీ, అలొవెరా లాంటి సహజ పదార్థాలు జోడించిన మౌత్‌వాష్ మరింత ప్రయోజనకరమని నిపుణులు చెబుతున్నారు. ఇంకా బ్యాక్టీరియాను అరికట్టి, పంటి ఎనామిల్‌ను కాపాడటంలో ఫ్లోరైడ్ కలిగిన మౌత్‌వాష్‌లు సాయపడతాయి. హానికర సూక్ష్మక్రిములను అడ్డుకుని.. చిగుళ్లు గట్టిగా ఉండేలా, వాపులాంటి సమస్యలు రాకుండా చూసుకుంటాయి. పంటి మీద మరకల్ని పోగొట్టి, మెరిసేలా చేస్తాయి. శ్వాసలో దుర్వాసన హరించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. నోటిలో ఏర్పడే పుండ్లను తగ్గించడంలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. అయితే ఏ మౌత్‌వాష్ వాడాలి అనే విషయాన్ని దంతవైద్యుడిని సంప్రదించిన తర్వాతే నిర్ణయించుకోవాలని సూచిస్తున్నారు ఆరోగ్యనిపుణులు.

## గుడ్డు- పాలు..ఇందులో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరం!



గుడ్డు, పాలు రెండూ ఎక్కువ పరిమాణంలో తీసుకుంటారు. అయితే ఎప్పుడూ చర్చకు వచ్చే ప్రశ్న ఒకటుంది. అదేంటంటే రెండు గుడ్లు లేదా పాలల్లో ఏది ఎక్కువ ప్రయోజనకరం. ఈ రెండింటిలోనూ శరీరానికి మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. గుడ్లు, పాలు రెండింటిలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. కండరాల పెరుగుదలను మెరుగుపరచాలనుకునే వ్యక్తులు గుడ్లు, పాలు తీసుకోవడం మంచిది. రెండింటిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి. అయితే మరింత ప్రయోజనకరమైనది ఏమిటో తెలుసుకుందాం. ఒక గుడ్డులో ఎలాంటి పోషకాలు ఉంటాయి? హెల్త్‌లైన్ నివేదికల ప్రకారం, ఒక ఉడికించిన గుడ్డు (1 గుడ్డు)లో 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 5.3 గ్రాముల మొత్తం కొవ్వు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 25 మిల్లీగ్రాముల కాల్షియంతో పాటు విటమిన్  విటమిన్ 2, విటమిన్ 12, విటమిన్ బి5, ఫాస్పరస్, సెలీనియం వంటి అనేక పోషకాలు కూడా ఉన్నాయి. ఇంకో విషయం ఏంటంటే ఇది కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. అయితే ఇది రక్త కొలెస్ట్రాల్‌పై తక్కువ ప్రభావాన్ని చూపుతుంది. అలాగే గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచదు. అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారు గుడ్లు తీసుకునే ముందు వారి వైద్యుడిని లేదా డైటీషియన్‌ను సంప్రదించాలి. ఒక కప్పు పాలలో ఎలాంటి పోషకాలు ఒక కప్పు పాలలో అంటే 250 గ్రాముల పాలు. 8.14 గ్రాముల అధిక నాణ్యత గల ప్రోటీన్, 152 కేలరీలు, 12 గ్రాముల పిండి పదార్థాలు, 12 గ్రాముల చక్కెర, 8 గ్రాముల కొవ్వు, 250 మిల్లీగ్రాముల కాల్షియం, విటమిన్ 12, రిబోఫ్లావిన్, ఫాస్పరస్, అనేక ఇతర పోషకాలు ఉన్నాయి. పాలలో 88 శాతం నీరు ఉంటుంది. ఇది శరీరాన్ని హైడ్రేట్ గా ఉంచడంలో సహాయపడుతుంది. పాలలో కొంత వెయ్ ప్రొటీన్ కూడా ఉంటుంది. ప్రోటీన్‌తో పాటు, పాలు కాల్షియం అద్భుతమైన మూలంగా పరిగణించబడుతుంది. ముఖ్యంగా పాల నుండి లభించే కాల్షియం శరీరం సులభంగా గ్రహించబడుతుంది. రెండింటిలో ఏది ఎక్కువ ప్రయోజనకరం? ఇప్పుడు మనం పాలు, గుడ్లను పోల్చినట్లయితే రెండింటిలో మంచి మొత్తంలో ప్రోటీన్లు ఉంటాయి. కానీ పాలలో గుడ్లు కంటే ఎక్కువ కాల్షియం ఉంటుంది. గుడ్లలో కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉంటుంది. కానీ పాలలో ఉండదు. రెండూ చాలా ఎక్కువ కేలరీలు కలిగి ఉండవు. తినడానికి సురక్షితంగా పరిగణించబడతాయి. కానీ మీరు శాఖాహారులైతే పాలను సమృద్ధిగా తీసుకోండి. కానీ గుడ్లు తింటే వారానికి 4 నుంచి 5 గుడ్లు తినొచ్చు. మరోవైపు మీరు ప్రతిరోజూ పాలు తాగవచ్చు. ఎందుకంటే ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ రావు.

## మందుబాబులు ఇది మీకు తెలుసా..! ఆల్కహాల్.. మెదడుపై ఎంతసేపట్లో ఎఫెక్ట్ చూపుతుంది..?







సాధారణంగా చాలామంది మానసిక ఉల్లాసం కోసం మద్యం సేవిస్తుంటారు. మద్యం అలవాటు, ఆల్కహాల్ తాగడం అనేది కొందరికి హాబీ, కొందరికి అలవాటు. మద్యానికి అలవాటు పడిన చాలా మంది దానికి బానిసలయ్యారు. ఇప్పుడు చాలా పార్టీలలో ఆల్కహాల్ ప్రత్యేక విందుగా, స్టేటస్ సింబల్‌గా ఏర్పాటు చేస్తున్నారు. మద్యం అలవాటుతో మెదడు ఉత్తేజితమవుతుంది. ఆల్కహాల్ తాగిన వెంటనే శరీరంలో ఉత్సాహం పెరుగుతుంది. అయితే మద్యం మెదడుపై ప్రభావం చూపడానికి ఎంత సమయం పడుతుందో తెలుసా? మద్యానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఇక్కడ తెలుసుకుందాం.. మద్యం సేవించిన తర్వాత ఎంతకాలం అది మెదడుపై ప్రభావం చూపుతుందనే విషయంపై అధ్యయనం చేసిన పరిశోధకులు పలు విషయాలను వెల్లడించారు. ఒక పరిశోధన ప్రకారం, మద్యం తాగిన 6 నిమిషాల తర్వాత మెదడుపై ప్రభావం చూపుతుందని తేల్చారు. అప్పుడు శరీరంలో ఉత్పత్తయ్యే డోపమైన్, ఎండార్ఫిన్ లాంటి హార్మోన్లు మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. అలాంటి ఆల్కహాల్ ఎఫెక్ట్ ప్రభావం పురుషులు, స్త్రీలపై సమానంగా ఉంటుందా అనే విషయానికి వస్తే.. మద్యం మత్తు పురుషులు, స్త్రీలను భిన్నంగా ప్రభావితం చేస్తుందని చెప్పారు. ప్రపంచంలోనే బలమైన బీర్‌లో ఆల్కహాల్ ఎంత శాతం ఉందనే దానిపై కూడా పరిశోధకులు విశ్లేషించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బీర్‌లో 67.5 శాతం ఆల్కహాల్ ఉంటుందని వెల్లడించారు. ఇకపోతే, కొందరు మహిళలకు మద్యం అలవాటు ఉంటుంది. అలాంటి వారు గర్భధారణ సమయంలో మద్యపానం చేయటం వల్ల పుట్టబోయే శిశువుపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే విషయంపై కూడా పరిశోధకలు విశ్లేషించారు..గర్భధారణ సమయంలో మద్యం సేవించడం వల్ల బిడ్డకు 428 రకాల వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని గుర్తించారు. అలాగే, మద్యం మత్తు ఎప్పుడు గరిష్ట స్థాయికి చేరుకుంటుందనే విషయాన్ని వారు వెల్లడించారు. ఖాళీ కడుపుతో ఆల్కహాల్ తాగడం వల్ల ఎక్కువ మత్తు వస్తుందని చెప్పారు. అయితే ఆహారంతో పాటు ఆల్కహాల్ తీసుకోవడం వల్ల మత్తుకు ఎక్కేందుకు ఆలస్యం అవుతుందని చెప్పారు. అంతేకాదు..ఆల్కహాల్ తాగడం వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందా..? అనే విషయంపై కూడా పరిశోదించగా, ఆల్కహాల్ తీసుకున్న తర్వాత శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని చాలా మంది అనుకుంటారు. కానీ అలా జరగదు. నిజానికి శరీర ఉష్ణోగ్రత తగ్గుతోందని గుర్తించారు. మద్యం అతిగా తాగటం వల్ల మెదడులో క్రియాశీలత తగ్గిపోతుంది. నాడులు దెబ్బతింటాయి. గుండె కొట్టుకునే వేగం తగ్గుతుంది. శ్వాస క్రియ కూడా నెమ్మదిస్తుంది. అది కొన్నిసార్లు మరణానికి కూడా దారితీయవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అయితే, అత్యధికంగా బీరు తాగిన రికార్డుకెక్కిన వ్యక్తి కూడా ఒకరు ఉన్నారని పరిశోధకులు వెల్లడించారు. అతను రెజ్లర్ ఆండ్రీ ది జెయింట్ అత్యధికంగా బీర్ తాగిన రికార్డును సొంతం చేసుకున్నాడు. కానీ, ఆల్కహాల్ ప్రభావం వివిధ దశలుగా ఉంటుంది. ఆఖరి దశ మరణం. మద్యం ఎంత ఎక్కువగా తీసుకుంటే దుష్ప్రభావాల తీవ్రత అంతగా పెరుగుతుంది. గణాంకాల ప్రకారం, మద్యం సేవించడం వల్ల ప్రతి సెకనుకు ఒకరు మరణిస్తున్నారని చెప్పారు. ఇకపోతే, మద్యం సేవించడం వల్ల కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయని చెప్పారు. మానవులు జీవించడానికి 13 ఖనిజాలు అవసరం, ఈ ఖనిజాలన్నీ ఆల్కహాల్‌లో ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు.

# చందన



## దేశంలోకెల్లా ఫిఫ్త్ రిచెస్ట్ యూట్యూబర్...

నిషామధులిక.. లీడింగ్ యూట్యూబ్ షెఫ్. వెజిటేరియన్ రెసిపీస్‌కి ఫేమస్. యూట్యూబ్ చానెల్ పెట్టేకంటే ముందు ఆమె తన భర్త కంపెనీలో అకౌంట్స్ చూసేవారు. తొలి నుంచి రకరకాల వంటకాలు చేయడమంటే ఆమెకు ఆసక్తి. సెలవు రోజు వచ్చిందంటే చాలు వెరైటీ వంటల ప్రయోగాలకు పోపు పెట్టేవారు. ఓసారి ఇలాగే కొత్త వంటకాన్ని వండుతూ 'ఈ రెసిపీని తనలా కుకింగ్ హాబీ ఉన్నవాళ్లకు షేర్ చేస్తే' అనే ఆలోచన కలిగింది ఆమెకు. వాళ్లబ్బాయితో చెప్పింది. వెబ్‌సైట్ ఒకటి రూపొందించి ఇచ్చాడు తల్లికి కానుకగా. ఇక్క అక్కడి నుంచి ఆమె అభిరుచి ప్రయాణం మొదలైంది. తనకు తెలిసిన, తను ఎక్స్‌పరిమెంట్ చేసిన వంటకాల రెసిపీలతో బ్లాగింగ్ స్టార్ట్ చేశారామె. ఆ తర్వాత మూడేళ్లకే అంటే 2011లో ఆమె పేరు మీదే యూట్యూబ్‌లో వంటల చానెల్‌నూ ప్రారంభించారు. షార్ట్ టైమ్‌లోనే మిలియన్ల సబ్‌స్క్రైబర్స్‌ని సాధించారు. ఈ యేడు ఫిబ్రవరి నాటికి ఆమె చానెల్‌కి ఉన్న సబ్‌స్కైబర్స్ సంఖ్య దాదాపు కోటీ 41 లక్షలు (జాగరణ్ వెబ్‌సైట్ ప్రకారం). దేశంలోకెల్లా ఫిఫ్త్ రిచెస్ట్ యూట్యూబర్. జాగరణ్ వెబ్‌సైట్ ప్రకారం ఆమె యూట్యూబ్ చానెల్ నెట్ వర్త్ 43 కోట్లు. సబ్జెక్ట్ ఏదైనా సరే.. ఇంట్రెస్ట్ ఉంటే టెక్నో యుగం బారియర్ కాదని.. సెకండ్ యూత్ కూడా ఆన్ పార్ విత్ యూత్ ఉండొచ్చని ప్రూవ్ చేశారు నిషామధులిక.

## సూపర్ డ్రింక్స్ ఇవే

గతానికి భిన్నంగా ఈసారి అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతూ జనాలను భయాందోళనకు గురిచేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో అత్యధికంగా 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి అంటే అతిశయోక్తి కాదేమో. మే నెల ఆరంభంలోనే ఇలా ఉంటే ముందు ముందు మరెంత దారుణ పరిస్థితి ఉంటుందో అన్న ఆందోళన నెలకొంది. ఎండల తీవ్రత.. వడదెబ్బ ప్రమాదం.. ఎండల తీవ్రత మాత్రమే కాదు అనేక జిల్లాలలో తీవ్ర వడగాలుల ప్రమాదం కూడా ప్రధానంగా కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాలలో చాలామంది వడదెబ్బ బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. పదుల సంఖ్యలో జనాలు మృత్యువాత పడుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాపాడుకోవడానికి, ఎండగా ఉన్న సమయాలలో బయటకు వెళ్లకుండా ఉంటే మంచిది. అంతేకాకుండా కొన్ని రకాల పానీయాలు కూడా మనలను వడదెబ్బ నుండి కాపాడతాయి అవేమిటో ప్రస్తుతం మనం తెలుసుకుందాం. హీట్ స్ట్రోక్ నుండి కాపాడే పానీయాలలో నిమ్మరసం ముఖ్యం.. వడదెబ్బ వల్ల శరీరం త్వరగా డీహైడ్రేట్ అవుతుంది. ఈ సమస్యను నివారించడం కోసం శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడం చాలా ముఖ్యం. విటమిన్ సి గుణాలు పుష్కలంగా ఉండే నిమ్మరసం వడదెబ్బను నివారించడానికి చాలా బాగా పనిచేస్తుంది. ఇది మన శరీరాన్ని హైడ్రేటెడ్ గా ఉంచడమే కాకుండా, హీట్ స్ట్రోక్ నుండి మనల్ని కాపాడుతుంది. ఇవి తాగితే హీట్ స్ట్రోక్ నుండి ఉపశమనం.. ఇక ఎండాకాలంలో వడదెబ్బ నుండి మనల్ని మనం కాపాడుకోవడానికి కొబ్బరి నీళ్లు కూడా ఒక అద్భుతమైన పానీయం. కొబ్బరి నీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్ హీట్ స్ట్రోక్ సమస్యను నివారిస్తాయి. పెరుగుతో చేసే లస్సీ, అలాగే మజ్జిగ మనల్ని హీట్ స్ట్రోక్ నుండి రక్షించడంలో సహాయపడతాయి. వీటిలో ఉండే పోషకాలు మనకు ఎంతో బాగా ఉపయోగపడతాయి. ఉల్లి, మామిడి తోనూ హీట్ స్ట్రోక్ నివారణ.. వడదెబ్బ సమస్యను నివారించడంలో ఉల్లిపాయ చాలా మేలు చేస్తుంది. ఉల్లి రసంలో కాస్త తేనె కలుపుకొని తాగితే వడదెబ్బ నుండి ఉపశమనం కలుగుతుంది. ఇక పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ తాగడం వల్ల శరీరానికి శక్తి మరియు ఎలక్ట్రోలైట్స్ అందుతాయి. హీట్ స్ట్రోక్ సమస్యతో బాధపడేవారు పచ్చి మామిడికాయ తో తయారు చేసిన జ్యూస్ ను తాగడం చాలా ఉపయోగకరంగా ఉంటుంది.



## లాన్సెట్ నివేదిక: 2040 నాటికి అనేక మిలియన్ల మంది "ఆ" క్యాన్సర్‌తో చనిపోవచ్చు..లక్షణాలు ఇవే

ఇటీవల, లాన్సెట్ నివేదిక 2040 సంవత్సరం నాటికి, రొమ్ము క్యాన్సర్ కారణంగా అనేక మిలియన్ల మంది చనిపోతారని వెల్లడించింది. దాని పూర్తి వివరాలు ఏంటో ఇక్కడ తెలుసుకుందాం.. ప్రపంచవ్యాప్తంగా రొమ్ము క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. ఇది మహిళల్లో కనిపించే తీవ్రమైన క్యాన్సర్ రకం, దీని కారణంగా ప్రతి సంవత్సరం మిలియన్ల మంది మహిళలు మరణిస్తున్నారు. స్థూలకాయం పెరగడం, రేడియేషన్‌కు గురికావడం, చెడు జీవనశైలిని అనుసరించడం వల్ల మహిళల్లో ఈ సమస్య వస్తుంది. ఇటీవల, లాన్సెట్ నివేదిక 2040 సంవత్సరం నాటికి, రొమ్ము క్యాన్సర్ కారణంగా అనేక మిలియన్ల మంది చనిపోతారని వెల్లడించింది. లాన్సెట్ కమిషన్ ప్రకారం, గత కొన్ని సంవత్సరాలుగా రొమ్ము క్యాన్సర్ సాధారణ క్యాన్సర్ గా మారింది. మధుమేహ వ్యాధిగ్రస్తులు చికెన్ తినవచ్చా?ఎలా తింటే ఎక్కువ ప్రయోజనాలు 2040 నాటికి అనేక మిలియన్ల మరణాలు సంభవించవచ్చు లాన్సెట్ నివేదిక ప్రకారం, 2040 నాటికి రొమ్ము క్యాన్సర్ కారణంగా అనేక మిలియన్ల మంది చనిపోవచ్చు. 2040 నాటికి, ప్రపంచవ్యాప్తంగా 3 మిలియన్ల కంటే ఎక్కువ మంది చనిపోవచ్చు. నివేదిక ప్రకారం, తక్కువ-ఆదాయ దేశాల ప్రజలు ఈ సమస్యను ఎక్కువగా ఎదుర్కోవలసి ఉంటుంది. రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న 20 నుండి 30 శాతం మంది మహిళల్లో కొన్ని సమయాల్లో మళ్లీ వచ్చే సమస్య ఉండవచ్చు. రొమ్ము క్యాన్సర్ లక్షణాలు రొమ్ము క్యాన్సర్ విషయంలో, మీ రొమ్ముపై ఒక ముద్ద అలాగే రొమ్ములో వాపు కనిపించవచ్చు. అటువంటి పరిస్థితిలో, కొన్నిసార్లు రొమ్ము పరిమాణం కూడా ప్రభావితమవుతుంది. ఈ స్థితిలో, చనుమొన చుట్టూ ఉన్న ప్రాంతంలో నొప్పి అనుభూతి చెందుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు ఉరుగుజ్జులు నుండి ద్రవం లేదా రక్తస్రావం సమస్యను ఎదుర్కోవచ్చు.రొమ్ము క్యాన్సర్‌ను నివారించే మార్గాలు రొమ్ము క్యాన్సర్‌ను నివారించడానికి, మొదట మీరు మీ ఆహారం మరియు జీవనశైలిని మెరుగుపరచాలి. ఈ క్యాన్సర్‌ను నివారించడానికి, మీ శారీరక శ్రమను పెంచండి మరియు క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. దీని కోసం, ఎప్పటికప్పుడు మామోగ్రామ్ పరీక్ష చేయించుకుంటూ ఉండండి. దీని కోసం, ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడంతోపాటు, ఆల్కహాల్ తాగడం మానుకోవాలి.



## కొబ్బరిబోండంలోని నీటిని నేరుగా తాగేస్తున్నారా..?




ఎండలు చుర్రుమంటున్నాయి. ఒక్కటే దాహం, దాహం అ?న్నంతగా భగభగమంటోంది వాతావరణం. దీంతో శరీరం హైడ్రేట్‌గా ఉంచేందుకు చల్లటి పానీయాలు, పళ్ల రసాలు వెంట పరిగెడతారు అందరూ. ఐతే చాలామంది కొబ్బరినీళ్లు మంచివని. వాటికే ప్రాధాన్యత ఇస్తారు. అందులోనూ కొబ్బరి నీళ్లు రుచిగా ఉండటమేగాక తక్షణ శక్తిని అందిస్తాయి. అందువల్ల కొబ్బరి బోండాలను తాగేందుకు ఇష్టపడుతుంటారు. అయితే వేసవిలో కొబ్బరి బోండాలను కొనగానే నేరుగా తాగేస్తాం. అలా అస్సలు చేయకూడాదట. నేరుగా కొబ్బరి బొండం నుంచి నీళ్లు తాగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అదేంటీ..?నిజానికి ఎండ వేడిలో వస్తూ రోడ్డుపై కొబ్బరి బోండాలు కనిపించగానే హమ్మయ్యా అనుకుని వెంటనే కొబ్బరి బోండాలు కొని నేరుగా తాగేస్తాం. అలా అస్సలు చేయకూడదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. బయటి వాతావరణం వేడిగా ఉంది. ఇక ఈ బోండాలు కూడా ఎంతసేపు ఈ వేడిలోనే ఉన్నాయన్నది తెలియదు. అందువల్ల అలా అస్సలు చెయ్యొద్దని చెబుతున్నారు. ఎందుకంటే వాటిని కుప్పలుగా వేసి విక్రయిస్తుంటారు. అలా చాలా రోజుల నుంచి లేదా చాల సేపటి నుంచి ఎండలో ఉండిపోవడంతో దానిలో ఒక రకమైన ఆకుపచ్చని ఫంగస్ వస్తుందట. అందువల్ల కొబ్బరి బోండాన్ని కొన్న వెంటనే నేరుగా స్ట్రా వేసుకుని తాగేయ్యకుండా..ఓ పారదర్శకమైన గాజు గ్లాస్‌లో వేయించుకుని తాగాలని అంటున్నారు. అందులో నీరు స్పష్టంగా, ఎలాంటి చెడు వాసన లేదని నిర్థారించుకుని తాగడం అనేది ముఖ్యం అంది. ఎందుకంటే ఈ ఎండల ధాటికి ఎలాంటివైనా తొందరగా పాడైపోతాయి. నిల్వ చేయడం కష్టంగా ఉంటుంది. అందువల్ల దాహం అంటూ ఆత్రతగా కొబ్బరి నీళ్లు తాగేయొద్దని సూచిస్తున్నారు. ఈ ఫంగస్ ఎలా వ్యాపిస్తుందంటే.. ఆకు పచ్చని ఫంగస్ ఆహార పదార్థాల ఉపరితలాలపై వస్తుంది. అది ఆహార పదార్థాన్ని కుళ్లిపోయేలా చేయడం ద్వారా పోషకాలు పొందుతుంది. ఇది ఎగురుతూ ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తుంది. చాలా కఠినమైన వాతావరణంలో చాలా వేగంగా వృద్ధి చెందుతుంది. తగినంత నీరు, సేంద్రియ పదార్థాలలో ఉన్న పదార్థాలపై ఇది పెరగడం ప్రారంభించి, నెమ్మదిగా మొత్తం వ్యాప్తి చెందుతుంది. ఎదురయ్యే ఆరోగ్య సమస్యలు.. తీవ్రమైన అలెర్జీ, తుమ్ములు, ఎరుపు లేదా నీటి కళ్లు, చర్మంపై దద్దుర్లు, ముక్కులో దురద, కళ్ల నుంచి నీళ్లు రావడం. దగ్గు, శ్వాస ఆడకపోవడం, తదితర లక్షణాలు ఉంటాయి. ఈ ఫంగస్‌లో హానికరమైన మైకోటాక్సిన్‌లతో నిండి ఉంటాయి. ఇది తీవ్రమైన విషాన్ని కలిగిస్తుంది. కడుపు, మూత్రపిండం, కాలేయం వంటి వాటిల్లో అనేక సమస్యలకు దారితీస్తుంది. ఒక్కోసారి హార్మోన్ల అసమతుల్యతకు దారితీసి క్యాన్సర్ ప్రమాదానికి దారితీస్తుంది.

## మహిళల పీరియడ్స్ సమయంలో ఆ నొప్పికి వంటింటి చిట్కానే బెస్ట్ మెడిసిన్..!



అసలే వేసవికాలం. బయట అడుగుపెట్టాలంటే పట్టపగలే చుక్కలు కనిపిస్తున్నాయి. ఎండ వేడిమికి పలు ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే అవకాశాలున్నాయి. ఇక మహిళలు బయలాజికల్ సమస్యలతో ఈ వేసవికాలంలో మరింత ఎక్కువగా బాధపడుతుంటారు. సాధారణంగా పీరియడ్స్ సమయంలో మహిళలు మరింత చికాకుగా కనిపిస్తారు. ఓవైపు మండే ఎండలు మరో వైపు పీరియడ్స్ సమస్యతో వారు ఉక్కిరిబిక్కిరై పోతుంటారు. నెలసరి సమయంలో తలెత్తే పొత్తు కడుపు నొప్పి సమస్యతో ఎక్కువగా బాధపడుతుంటారు. అలాంటి సమస్య తలెత్తినప్పుడు వంటింటి చిట్కాతో ఉపశమనం పొందొచ్చు. నెలసరి సమయంలో మహిళలు పలు శారీరక సమస్యలకు గురవుతుంటారు. అందులో ప్రధానంగా పొట్ట నొప్పి, వీపు నొప్పి, తలనొప్పి, కాళ్ల నొప్పులు వంటివి ఉంటాయి. ఇక శక్తి స్థాయిలు తగ్గడం, అలసట నీరసం వంటివి కూడా వస్తాయి. కొంతమంది మహిళలైతే పీరియడ్స్ సమయంలో వాంతులు చేసుకుంటారు. ఈ సమయంలో మైగ్రేన్ సమస్య తీవ్రంగా ఉండే అవకాశం ఉంటుంది. ఇక మరికొందరు నిరాశలో మునిగిపోతారు. రక్తస్రావం గురించి భయపడుతారు. నెలసరి సమయంలో హాజరవ్వాల్సిన కొన్ని ముఖ్య కార్యక్రమాలకు కూడా దూరంగా ఉంటారు. ఇక ఇతర సమస్యల గురించి చెప్పాలంటే నిద్రలేమి, అధిక రక్తస్రావం, అసాధారణ రక్తస్రావం అంటే చాలా తక్కువగా లేదా చాలా ఎక్కువగా రక్తస్రావం కావడం వంటివి ఎదుర్కొంటారు.గర్భాశయ కణజాలం శరీరంలోని ఇతర ప్రాంతాల్లో పెరగడం వల్ల కడుపు నొప్పి ఎక్కువగా ఉండటం అధిక రక్తస్రావంకు దారి తీస్తుంది. అయితే వంటింటి చిట్కాతో కడుపు నొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చు. ఒక గ్లాసు వేడి నీటిలో ఒక స్పూన్ అల్లం మరియు అర స్పూన్ పసుపు వేయాలి. 10 నిమిషాల పాటు అలాగే ఉంచి ఆ తర్వాత అర స్పూన్ నిమ్మరసం, తేనే వేసి బాగా కలపాలి. ఇప్పుడు బాగా మిక్స్ అయిన ఈ ద్రవాన్ని త్రాగాలి.ఇలా చేస్తే ఎలాంటి కడుపునొప్పి ఉండదు సరికదా రక్తస్రావం కూడా కంట్రోల్ అవుతుంది. ఈ వంటింటి చిట్కా గురించి మీ మహిళా స్నేహితులకు కూడా తెలియజేయడం వల్ల ఉపయోగం ఉంటుంది.

## ప్రీ డయాబెటిస్ డైట్ ఏంటి?



డయాబెటిస్‌తో పాటు ఇప్పుడు ప్రీ డయాబెటిస్ అన్నది కూడా ఆరోగ్య హెచ్చరికలా డాక్టర్లు చెబుతున్నారు. ఈ దశలో ఉన్నవాళ్లు ఏవైనా ఆహార అలవాట్లు మార్చుకోవడం ద్వారా మధుమేహం రాకుండా పొడిగించుకునే అవకాశం ఉందా. వాళ్లు ఇందుకు ఏం చేయాలో తెలుపగలరు? డయాబెటిస్‌కు ముందు దశలో మనం బరువు పెరగడాన్ని గమనించవచ్చు. దీంతో శరీరంలో ఇన్సులిన్ రెసిస్టెన్స్ వస్తుంది. అస్తవ్యస్తమైన ఆహారపు సమయాలు, అలవాట్లు ఉన్న వాళ్లతో పాటు పీసీఓఎస్ ఉన్నవాళ్లకూ ఈ ఇన్సులిన్ సమస్య వస్తుంది. అలాగే విటమిన్ డి, విటమిన్ బి12 తక్కువగా ఉండటం వల్ల కూడా ఈ ఇబ్బంది తలెత్తుతుంది. ఒకప్పటితో పోలిస్తే ఇప్పటి ఆహార అలవాట్లు, జీవనశైలి చాలా మారింది. ఇప్పుడన్నీ స్మార్ట్. ఎంత కదలకుండా అన్ని పనులూ చక్కబెడితే అంత గొప్ప అనుకుంటున్నాం. కాబట్టి జీవక్రియ దానికి తగ్గట్టే తయారవుతుంది. బరువు పెరిగిపోతున్నాం. మధుమేహం బారిన పడుతున్నాం. అంతేకాదు, ప్రకృతి సహజ ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. శరీరంలోని ఇన్‌ఫ్లమేషన్ (వాపులు)ను ఇవి తగ్గిస్తాయి. అలాగే ఇన్సులిన్ పనితీరు బాగుండేందుకు తక్కువ మోతాదులోనే అయినా విటమిన్-డి 3 చాలా అవసరం. చీజ్, చేపల్లాంటి వాటిలో ఇది ఉంటుంది. లేదా సప్లిమెంట్‌గానూ తీసుకోవచ్చు. అలాగే ఎండలో సమయం గడపడం చాలా ముఖ్యం. క్యాల్షియం, ఐరన్‌లాంటి సూక్ష్మ పోషకాలు కూడా డయాబెటిస్‌ని వాయిదా వేయడంలో తోడ్పడతాయి. వీటికోసం పాలు, పెరుగు, సీ ఫుడ్, క్యాల్షియం ఫోర్టిఫైడ్ ఆహారాలు తీసుకోవాలి. నువ్వులు, బెల్లంలాంటి వాటిలో ఐరన్ దొరుకుతుంది. మైదా, పంచదారలాంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవడం మానేయాలి. పండ్లు, కూరగాయల్లాంటి సహజ ఆహారానికి చోటివ్వాలి. సూర్యరశ్మి పడే సమయంలో కనీసం 45 నిమిషాలు వ్యాయామం చేయాలి. అలాగే ఆకుకూరలు వారానికి మూడు సార్లు తీసుకోవాలి. రాత్రి భోజనం త్వరగా పూర్తి చేయాలి. ఆహారానికి ఆహారానికి మధ్య ఎక్కువ విరామం ఇవ్వకుండా జాగ్రత్తపడాలి. పండ్ల రసాలు ముఖ్యంగా విటమిన్- డి శరీరం శోషించుకునేందుకు నిల్వ ఉంచేందుకు ఉపయోగపడే విటమిన్-సి కలిగిన నారింజ, నిమ్మ, బత్తాయిలాంటి పండ్ల రసాలు, ఇతర పండ్లు తీసుకోవాలి. వీటితో పాటు పీచులు అధికంగా ఉండే చిరుధాన్యాలు, గోధుమల్లాంటివి తినాలి. వాల్‌నట్, బాదం, అవిసెల్లాంటి గింజలు కూడా మేలు చేస్తాయి. ముఖ్యంగా ఆల్కహాల్, సిగరెట్ వదిలేయాలి.

# పాకిస్థాన్‌లో భారత్ పర్యటించదు

## - విదేశాంగ శాఖ కీలక ప్రకటన - భారత మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలి - ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి సూచన

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం టీమిండియా.. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లదని భారత విదేశాంగ శాఖ ప్రకటించింది. ఓవైపు ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహణపై ఐసీసీ సమావేశం జరుగుతున్న వేళ.. భారత విదేశాంగ శాఖ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇప్పటికే పాకిస్థాన్‌లో పర్యటించలేమని, తమ మ్యాచ్‌లను తటస్థ వేదికల్లో నిర్వహించాలని ఐసీసీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సూచించింది. భద్రతాపరమైన కారణాలతోనే పాక్‌లో పర్యటించలేమని స్పష్టం చేసింది. దాంతో హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీని నిర్వహించేందుకు ఐసీసీ ప్రయత్నాలు చేస్తుండగా.. అందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) అంగీకరించడం లేదు. ఈ క్రమంలోనే ఐసీసీ శుక్రవారం కీలక సమావేశం ఏర్పాటు చేసింది. టోర్నీ నిర్వహణపై మరికొద్ది గంటల్లో తుది నిర్ణయం తీసుకోనుంది. ఇంతలోనే పాక్‌కు భారత జట్టును పంపించలేమని భారత విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. 'ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించే విషయంపై ఇప్పటికే బీసీసీఐ తమ ప్రకటనను విడుదల చేసింది. అక్కడ



భద్రతాపరమైన సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేసింది. అందుకే భారత జట్టును పంపించలేమని పేర్కొంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకున్నాం. కాబట్టి, టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లే అవకాశం లేదు.'అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ పేర్కొన్నారు. మరోవైపు హైబ్రిడ్ మోడల్‌కు అంగీకరించవద్దని పీసీబీకిఆ దేశ ప్రభుత్వం సూచించింది. అవసరమైతే టోర్నీ నుంచి తప్పుకోవాలని కూడా సలహా ఇచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకవేళ ఐసీసీ హైబ్రిడ్ మోడల్‌కు పీసీబీ అంగీకరించకపోతే పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం జరగనుంది.

# మెగా వేలంలో శ్రేయస్ అయ్యర్‌ను తీసుకోవాలనుకున్నాం

ఐపీఎల్ 2025 మెగా వేలంలో టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్ రికార్డ్ ధరను దక్కించుకున్న విషయం తెలిసిందే. రూ. 27 కోట్ల భారీ ధరకు అతన్ని లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేసింది. ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా రిషభ్ పంత్‌ను తిరిగి తీసుకునే ప్రయత్నం ఢిల్లీ క్యాపిటల్స్ చేయగా.. లక్నో అమాంతం అతని ధరను పెంచేసింది. దాంతో ఢిల్లీ క్యాపిటల్స్ వెనుకడుగు వేయాల్సి వచ్చింది. వాస్తవానికి మెగా వేలంలో తాము తీసుకోవాలనుకుంది రిషభ్ పంత్‌ను కాదని, టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌ను కొనుగోలు చేయాలనుకున్నామని ఢిల్లీ క్యాపిటల్స్ కో-ఓనర్ పార్థ్ జిందాల్ తెలిపారు. కానీ పంజాబ్ కింగ్స్ అతన్ని రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేయడంతో వెనకడుగు వేసామని చెప్పాడు. తమ తొలి ప్రాధాన్యత ఆటగాడు చేజారడంతోనే పంత్ కోసం ప్రయత్నించామని వివరించాడు. ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్, రిషభ్ పంత్ ఆలోచనలు వేర్వేరుగా ఉండటంతోనే అతన్ని వేలంలోకి వదిలేసామని కూడా పార్థ్ జిందాల్ స్పష్టం చేశాడు.

'ఫ్రాంచైజీని నడిపించే విషయంలో రిషభ్ పంత్‌తో ఢిల్లీ క్యాపిటల్స్ మేనేజ్‌మెంట్ భేదాభిప్రాయాలు వచ్చాయి. అతని నాయకత్వం గురించి మేం (సహ యజమాని కిరణ్ (గ్రంధి, జిందాల్) ఇచ్చిన ఫీడ్ బ్యాక్‌ను రిషభ్ పంత్ మరోలా అర్థం చేసుకున్నాడు. దాంతో భావోద్వేగపూరితమైన నిర్ణయం తీసుకున్నాడు. రిషభ్ పంత్‌ను జట్టులో కొనసాగించేందుకు చేయాల్సిన ప్రయత్నాలన్నింటినీ చేశాం. టీమిండియాకు సారథ్యం వహించాలన్నది అతని కోరిక. ఐపీఎల్‌లో కెప్టెన్‌గా తన సారథ్య ప్రయాణాన్ని మొదలుపెట్టాడు. అతన్ని ఆపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నించాం. కానీ పంత్ వెళ్లిపోవాలనుకున్నాడు. ఎప్పుడైతే పంత్‌ను రిటైన్ చేసుకోలేదో అప్పుడే అతని కోసం వేలంలో మళ్లీ ప్రయత్నించవద్దని అనుకున్నాం. కానీ అతనితో ఉన్న సత్సంబంధాలతోనే వేలంలో ఆర్‌టీఎమ్ కార్డ్ ఉపయోగించాం. వాస్తవానికి పంత్.. వేలంలోకి వెళ్లాలని నిర్ణయించుకున్నప్పుడే నేను, కిరణ్ మరో ప్రత్యామ్నాయ ఆటగాడిని టార్గెట్ చేయాలనుకున్నాం. యస్ అయ్యర్‌ను మా



ప్రైమరీ టార్గెట్‌గా పెట్టుకున్నాం. కానీ అతన్ని పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. మా ప్రైమరీ టార్గెట్ అయిన శ్రేయస్ మిస్సవ్వడం.. అతని తర్వాతే పంత్ వేలంలోకి రావడం.. రూ. 20.75 కోట్ల వద్దే బిడ్ ఆగిపోవడంతో ఆర్‌టీఎమ్ కార్డ్ ద్వారా తీసుకోవాలనుకున్నాం. కానీ లక్నో ధరను భారీగా పెంచేసింది. రూ. 23 కోట్ల వరకైతే పంత్ కోసం పెట్టాలనుకున్నాం.'అని జిందాల్ పార్థ్ చెప్పుకొచ్చాడు.

# జో రూట్ ఖాతాలో మరో రికార్డు



ఇంగ్లండ్ స్టార్ బ్యాటర్ జో రూట్ ఖాతాలో మరో రికార్డు నమోద్కెంది. స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి- స్టీవ్ స్మిత్ రికార్డులను అధిగమించాడు. తన టెస్టు కెరీర్‌లో 150వ మ్యాచ్‌లో ఈ ఘనత సాధించాడు. అయితే కోహ్లి- స్మిత్ ఫ్యాన్స్ మాత్రం ఫుల్ హ్యాపీగా ఉన్నారు. ఎందుకంటే.. ఏ క్రికెటర్ కోరుకోని రికార్డును జో రూట్ అందుకున్నాడు. వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో అత్యధిక డకౌట్లు సాధించిన ఫ్యాబ్-4 బ్యాటర్‌గా రూట్ చెత్త రికార్డు సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు విరాట్ కోహ్లి, ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ పేరిట ఉండేది. వీరిద్దరూ డబ్ల్యూటీసీలో ఏడు సార్లు డకౌటయ్యారు. జోరూట్ ఎనిమిది సార్లు డకౌటై ఈ చెత్త రికార్డు అందుకున్నాడు. ముల్తాన్ వేదికగా పాకిస్థాన్‌పై డబుల్ సెంచరీ సాధించిన తర్వాత జో రూట్ నిలకడగా పరుగులు సాధించలేకపోతున్నాడు. గత అయిదు టెస్టు ఇన్నింగ్స్‌లో 90 పరుగులే చేశాడు. తాజాగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో నాలుగు బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకముందే పెవిలియన్‌కు చేరాడు. అయితే 150వ టెస్టులో డకౌటైన మూడో బ్యాటర్‌గా జో రూట్ మరో కోరుకోని రికార్డు తన పేరిట లిఖించుకున్నాడు. స్టీవ్ వా (2002లో పాకిస్థాన్‌పై), రికీ పాంటింగ్ (2010లో ఇంగ్లండ్‌పై) తమ 150వ టెస్టులో గోల్డెన్ డకౌటయ్యారు. ఇక మ్యాచ్ విషయానికొస్తే.. హాగ్లీ ఓవల్ వేదికగా న్యూజిలాండ్ - ఇంగ్లండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఆసక్తికరంగా సాగుతోంది. రెండో రోజు ఆట ముగిసేసరికి పర్యాటక జట్టు ఇంగ్లండ్ 74 ఓవర్లలో అయిదు వికెట్లు కోల్పోయి 319 పరుగులు చేసింది. యువ స్టార్ బ్యాటర్ హ్యారీ బ్రూక్ (132 బ్యాటింగ్‌బీ 163 బంతుల్లో, 10 ఫోర్లు, 2 సిక్సర్) అజేయ శతకంతో కదం తొక్కాడు. అతనికి తోడుగా కెప్టెన్ బెన్ స్టోక్స్ (37బీ 76 బంతుల్లో, 4 ఫోర్లు) క్రీజులో ఉన్నాడు. కివీస్ కంటే ఇంగ్లండ్ 29 పరుగుల వెనుకంజలో ఉంది. ఒలీ పోప్ (77బీ 98 బంతుల్లో, 8 ఫోర్లు), బెన్ డకెట్ (46బీ 62 బంతుల్లో, 6 ఫోర్లు) రాణించారు. కాగా, ఓవర్‌నైట్ స్కోరు 319/8తో ఇవాళ ఆట ఆరంభించిన న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్‌లో 91 ఓవర్లకు 348 పరుగులకు ఆలౌటైంది. గ్లెన్ ఫిలిప్స్ (58 నాటౌట్‌బీ 87 బంతుల్లో, 6 ఫోర్లు, 1 సిక్సర్) అజేయ అర్ధశతకంతో జట్టుకు కీలక పరుగులు అందించాడు. కేన్ విలియమ్సన్ (93బీ 197 బంతుల్లో, 10 ఫోర్లు) టాప్ స్కోరర్. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రిడన్ కార్స్, షోయబ్ బషీర్ చెరో నాలుగు వికెట్లు, అట్కిన్సన్ రెండు వికెట్లు తీశారు.

# టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత ఆటగాళ్లపై కనక వర్షం


## రూ.259 కోట్లు కురిపించిన ఫ్రాంచైజీలు?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025లో చాలా మంది ఆటగాళ్లు భారీగా డబ్బులు సంపాదించారు. పంత్, అయ్యర్‌లు 25 కోట్లకు పైగా రాగా, వెంకటేష్ అయ్యర్ కూడా 20 కోట్ల రూపాయలకు పైగా రాబట్టగలిగాడు. అయితే, టి20 ప్రపంచకప్ గెలిచిన ఆటగాళ్లు ఐపిఎల్‌లో ఎంత డబ్బు తీసుకుంటున్నారో తెలుసా? టీ20 ప్రపంచకప్‌లో భారత్‌ను ఛాంపియన్‌గా నిలిపిన ఆటగాళ్లు ఐపీఎల్ 2025లో మొత్తం రూ.259 కోట్లు సంపాదించబోతున్నారు. 2025లో ఆ 15 మంది ఆటగాళ్ల మొత్తం జీతం ఎంత అనేది ఇప్పుడు తెలుసుకుందాం?టీ20 ప్రపంచ కప్ విజేత జట్టులో రిషబ్ పంత్ కూడా ఉన్నాడు. ఈ ఆటగాడిని లక్నో సూపర్ జెయింట్స్ 27 కోట్ల రూపాయల భారీ ధరకు కొనుగోలు చేసింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక మొత్తానికి అమ్ముడుపోయిన ఆటగాడిగా పంత్ నిలిచాడు. పంత్ తర్వాత విరాట్ కోహ్లి రూ.21 కోట్లు అందుకోబోతున్నాడు. విరాట్ కోహ్లిని %%=%జదీ% అట్టిపెట్టుకుంది. విరాట్ కోహ్లి ఈ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు కూడా సారథ్యం వహించవచ్చు. మరి బౌలర్లకు ఎంత డబ్బు అందుతుందో తెలుసా? ప్రతి ఒక్కరూ తమ కష్టానికి తగిన ఫలాన్ని పొందారు. 2024 టీ20 ప్రపంచకప్ గెలిచిన బౌలర్లు ఐపీఎల్‌లో కూడా భారీ మొత్తంలో డబ్బు సంపాదిస్తారు. జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లకు రూ.18 కోట్లు, జడేజాలకు రూ.18 కోట్లు లభించనున్నాయి. మహ్మద్ సిరాజ్ రూ.12.25 కోట్లు అందుకోనున్నారు. బ్యాట్స్‌మెన్స్ గురించి మాట్లాడితే, యశస్వి జైస్వాల్, సంజూ శాంసన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.18 కోట్లు అందుకోబోతున్నారు. అక్షర్ పటేల్‌కు రూ.16.50 కోట్లు, సూర్యకుమార్ యాదవ్‌కు రూ.16.35 కోట్లు. కుల్దీప్ యాదవ్‌కు రూ.13.25 కోట్లు. శివమ్ దూబే 12 కోట్లు అందుకోబోతున్నాడు. కాగా, టీ20 ప్రపంచకప్ గెలిచిన కెప్టెన్ రోహిత్ శర్మకు రూ.16.30 కోట్లు అందనున్నాయి. ఈ విధంగా ఈ మొత్తం రూ.259 కోట్లు అవుతుంది. టీ20 ప్రపంచకప్ గెలవడం వల్ల జట్టులోని ప్రతి ఆటగాడు లాభపడ్డాడనేది స్పష్టంగా తెలుస్తోంది. ఈ ఆటగాళ్లందరూ తమ తమ జట్లను గెలిపించడానికి ప్రయత్నిస్తారనడంలో ఎలాంటి సందేహం లేదు.



# స్పోర్ట్స్

## కొనసాగుతోన్న తిలక్ వర్మ జోరు



టీ20 క్రికెట్‌లో టీమిండియా యువ బ్యాటర్ తిలక్ వర్మ జోరు కొనసాగుతోంది. సౌతాఫ్రికా గడ్డపై వరుసగా రెండు శతకాలు నమోదు చేసిన ఈ హైదరాబాద్ బ్యాటర్.. ప్రతిష్టాత్మక దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలోనూ అదే జోరు కొనసాగిస్తున్నాడు. తొలి మ్యాచ్‌లోనే శతకం బాది పొట్టి ఫార్మాట్‌లోనే హ్యాట్రిక్ సెంచరీలు బాదిన తొలి బ్యాటర్‌గా తిలక్ వర్మ చరిత్రకెక్కిన విషయం తెలిసిందే. ఈ టోర్నీలో హైదరాబాద్ జట్టుకు సారథిగా వ్యవహరిస్తున్న తిలక్ వర్మ.. మేఘాలయతో జరిగిన తొలి మ్యాచ్‌లో 151 పరుగులతో చెలరేగాడు. బెంగాల్‌తో జరిగిన తదుపరి మ్యాచ్‌లో 57 పరుగులతో రాణించాడు. రాజస్థాన్‌తో 13 పరుగులే చేసి విఫలమైన తిలక్ వర్మ.. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లో అజేయ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సౌతాఫ్రికా గడ్డపై అందుకున్న ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. విధ్వంసకర బ్యాటింగ్‌తో ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు ప్రత్యర్థి జట్లను హెచ్చరిస్తున్నాడు. తిలక్ వర్మను ముంబై ఇండియన్స్ రూ.8 కోట్లకు రిటైన్ చేసుకున్న విషయం తెలిసిందే. బిహార్‌తో తాజాగా జరిగిన మ్యాచ్‌లోనూ హైదరాబాద్ 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన బిహార్.. నిర్ణీత 20 ఓవరల్లో 9 వికెట్లకు 118 పరుగులు చేసింది. హైదరాబాద్ బౌలర్లలో రవి తేజ(4/26) నాలుగు వికెట్లతో సత్తా చాటగా.. సీవీ మిలింద్, అజయ్ దేవ్ గౌడ్ రెండేసి వికెట్లు పడగొట్టారు. నితిన్ సాయి యాదవ్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం హైదరాబాద్ 12.3 ఓవర్లలో వికెట్ నష్టానికి 119 పరుగులు చేసి ఘన విజయాన్నందుకుంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్(8) విఫలమైనా.. రోహిత్ రాయుడు(33 బంతుల్లో 7 ఫోర్లు, సిక్స్‌తో 56 నాటౌట్), తిలక్ వర్మ(31 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 51 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీలతో రాణించారు. ఈ టోర్నీలో గ్రూప్-ఏలో ఉన్న హైదరాబాద్.. 4 మ్యాచ్‌లకు రెండు గెలిచి రెండు ఓడి నాలుగో స్థానంలో కొనసాగుతోంది.

## సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హార్దిక్ మరోసారి విధ్వంసం

దేశవాళీ టీ20 టోర్నీ సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య విధ్వంసకర బ్యాటింగ్ కొనసాగిస్తున్నాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో 29 పరుగుల ఊచకోతను మరువకముందే త్రిపురపై ఆకాశమే హద్దుగా చెలరేగాడు. పర్వేజ్ సుల్తాన్ వేసిన ఓవర్‌లో నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో 28 పరుగులు పిండుకున్నాడు. బరోడాను మరోసారి విజయతీరాలకు చేర్చాడు. గ్రూప్-బీలో భాగంగా ఇండోర్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో బరోడా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టోర్నీలో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన బరోడా అన్నింట్లోనూ గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన త్రిపుర నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 109 పరుగులు చేసింది. కెప్టెన్ మన్‌దీప్ (50బీ 40 బంతుల్లో, 3 ఫోర్లు, 1 సిక్సర్) అర్ధశతకం సాధించాడు. అభిమన్యు సింగ్ (3/19) మూడు, కృనాల్ పాండ్య (2/22) రెండు వికెట్లు తీశారు.అనంతరం ఛేదనలో బరోడా 11.2 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. హార్దిక్ పాండ్య (47బీ 23 బంతుల్లో, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), మితేశ్ పటేల్ (37బీ 24 బంతుల్లో, 3 ఫోర్లు, 2 సిక్సర్లు) దూకుడుగా ఆడారు. మణిశంకర్, సౌరభ్, పర్వేజ్ తలో వికెట్ తీశారు. అయితే పర్వేజ్ వేసిన 10 ఓవర్‌లో హార్దిక్ శివమెత్తాడు. తొలి బంతిని కవర్స్ మీదుగా సిక్సర్ బాదాడు. రెండో బంతికి పరుగులేమి చేయని హార్దిక్ ఆ తర్వాతి రెండు బంతుల్ని స్క్వేర్ లెగ్, మిడాఫ్ మీదుగా స్టాండ్స్‌కు తరలించాడు. అనంతరం థర్డ్ మ్యాన్ దిశగా బౌండరీ బాదిన ఈ స్టార్ ఆల్‌రౌండర్ ఆఖరి బంతిని మిడాఫ్ మీదుగా మరో సిక్సర్ బాదాడు. తమిళనాడుతో జరిగిన మ్యాచ్‌లో గుర్జప్‌నీత్ సింగ్ వేసిన ఓవర్‌లో హార్దిక్ విధ్వంసం సృష్టించిన విషయం తెలిసిందే. నాలుగు సిక్సర్లు, ఓ బౌండరీతో ఏకంగా 29 పరుగులు వచ్చాయి. ఇటీవల జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో ఎడమచేతి వాటం బౌలర్ గుర్జప్‌నీత్ సింగ్‌ను సీఎస్కే రూ.2.2 కోట్లు వెచ్చించి తీసుకుంది.

## పక్షిలా ఎగిరి క్యాచ్ పట్టిన గ్లెన్ ఫిలిప్స్



ఇంగ్లండ్, న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో గ్లెన్ ఫిలిప్స్ పట్టిన అద్భుతమైన క్యాచ్ క్రికెట్ ప్రపంచాన్ని అబ్బురపరుస్తోంది. ఈ క్యాచ్‌ను చూసి అక్కడున్న వారంతా ఆశ్చర్యానికి గురయ్యారు. బ్యాక్‌వర్డ్ పాయింట్‌లో ఫీల్డింగ్ చేస్తున్న ఫిలిప్స్, ఒంటిచేత్తో డైవింగ్ చేసి క్యాచ్‌ను అందుకోవడం క్రికెట్ చరిత్రలో వన్ ఆఫ్ ది గ్రేట్ క్యాచ్ గా నిలిచిపోవడం ఖాయం. అతడి ఫీల్డింగ్ స్కిల్స్‌ను చూసి నెటిజన్లు 'బెస్ట్ క్యాచ్ ఆఫ్ ది ఇయర్' అని ప్రశంసలతో వెల్లువెత్తుతున్నారు. ఈ సంఘటన 53వ ఓవర్‌లో జరిగింది, ఇంగ్లండ్ బ్యాటర్ ఓలీ పోప్ 98 బంతుల్లో 77 పరుగులు చేస్తుండగా, న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్ టిమ్ సౌథీని బౌలింగ్‌కు రప్పించాడు. పోప్ గాట్ ఫుల్ పిచ్ డెలివరీని కట్ చేయడానికి ప్రయత్నించగా, ఫిలిప్స్ ఒక్కసారిగా ఫ్రేమ్‌లోకి వచ్చి ఒంటిచేత్తో అద్భుతమైన క్యాచ్‌ను అందుకున్నాడు. ఈ క్యాచ్ తో పోప్ ఇన్నింగ్స్‌ను ముగించింది, పోప్ 77 పరుగుల వద్ద అవుటయ్యాడు. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్‌లో 53వ ఓవర్ అనంతరం పోప్ అవుటైన తరువాత, కెప్టెన్ బెన్ స్టోక్స్ క్రీజ్‌లోకి వచ్చినా, బ్రూక్ 86 పరుగులతో బ్యాటింగ్ కొనసాగించాడు. ఈ సమయంలో ఇంగ్లండ్ స్కోర్ 232/5 గా ఉంది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ ఆటగాళ్లు జాక్ క్రాలే (0), బెన్ డకెట్ (46), జాకబ్ బేతెల్ (10), జో రూట్ (0) వంటి ముఖ్యమైన వికెట్లు నష్టపోయారు. ఇతర వివరాలలో, న్యూజిలాండ్ తొలి ఇన్నింగ్స్ 348 పరుగులకు ఆలౌటైంది. కేన్ విలియమ్సన్ 93 పరుగులు చేసి సెంచరీని చేజార్చుకున్నాడు. గ్లెన్ ఫిలిప్స్ 58 నాటౌట్ తో హాఫ్ సెంచరీ చేసి తమ జట్టుకు మంచి భాగస్వామ్యం అందించాడు. టామ్ లాథమ్ (47) మరియు రచిన్ రవీంద్ర (34) కూడా మంచి ఇన్నింగ్స్ ఆడారు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, మ్యాట్ హెన్రీ, విలియమ్ ఒరూర్కీ తలో వికెట్ తీశారు. నాథన్ స్మిత్ 2 వికెట్లు తీసాడు. ఇంగ్లండ్ బౌలర్లలో బ్రైడన్ కార్స్, షోయబ్ బషీర్ హన్మంతా 4 వికెట్లు తీశారు, అలాగే అట్కిన్సన్ 2 వికెట్లు సాధించాడు. కాగా ఈ అద్భుతమైన క్యాచ్‌తో గ్లెన్ ఫిలిప్స్ తన కెరీర్లో మరొక ప్రత్యేకమైన క్షణాన్ని సృష్టించాడు. మ్యాచ్ మొత్తం చూస్తే, ఇంగ్లండ్ 53 ఓవర్లలో 232/5 వద్ద ఉన్నది. "ఇది నిజంగా అద్భుతమైన క్యాచ్! ఏ ఫీల్డర్ అయినా దీన్ని సాధించడం చాలా కష్టం. గ్లెన్ ఫిలిప్స్ చేసిన పని నిజంగా అద్భుతం" అంటూ నెటిజన్లు, క్రికెట్ విశ్లేషకులు సైతం ప్రశంసిస్తున్నారు. ఈ క్యాచ్‌కి సంబంధించిన వీడియో సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. ఇది గ్లెన్ ఫిలిప్స్ కెరీర్లో ఒక మైలురాయిగా నిలిచిపోవడం ఖాయం.



# రెడీ ఫర్ యాక్షన్


## మోక్షజ్ఞ నయా లుక్...

టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ నందమూరి బాలకృష్ణ కుమారుడు మోక్షజ్ఞను గ్రాండ్‌గా లాంచ్ చేస్తున్నాడని తెలిసిందే. అంటూ ఇప్పటికే మోక్షజ్ఞ జీన్స్ అండ్ బ్లాక్ హుడీ వేసుకొని సూపర్ చామింగ్ లుక్‌లో నడుచుకుంటూ వెళ్తున్న ప్రీ లుక్ షేర్ చేయగా.. మోక్షజ్ఞను ప్రశాంత్ వర్మ ఎలా చూపించబోతున్నాడో హింట్ ఇచ్చేస్తూ.. రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. చాలా రోజుల తర్వాత మరో క్రేజీ లుక్‌ను షేర్ చేశారు మేకర్స్. థిక్ హెయిర్ గెటప్‌లో మ్యాచింగ్ మీసం, గడ్డంతో సూపర్ కూల్‌గా కనిపిస్తూ యాక్షన్‌కు రెడీ అంటూ చెప్పకనే చెబుతున్నాడు మోక్షజ్ఞ. ఈ స్టిల్ నెట్టింట హల్ చల్ చేస్తూ అభిమానులు, నందమూరి ఫాలోవర్లలో సూపర్ హైప్ క్రియేట్ చేస్తుంది. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో రాబోతున్న ఈ సినిమాలో..డైరెక్టర్ ఇంతకీ మోక్షజ్ఞ కోసం ఎలాంటి సీన్లు రెడీ చేశాడు.. సిల్వర్ స్క్రీన్‌పై ఈ అప్‌కమింగ్ యాక్టర్‌తో ఎలాంటి మ్యాజిక్ చేయబోతున్నాడోనంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు సినీ జనాలు. మైథలాజికల్ కాన్సెప్ట్‌తో సినిమా రాబోతుందని వార్తలు వస్తుండగా.. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు చివరి దశలో ఉన్నట్టు సమాచారం. ఈ సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలపై మేకర్స్ త్వరలోనే క్లారిటీ ఇవ్వబోతున్నారట.



## పుష్ప-2 నుంచి పీలింగ్స్ సాంగ్ ప్రోమో రిలీజ్


టాలీవుడ్, పాన్ ఇండియాతో పాటు వరల్డ్ వైడ్‌గా మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా పుష్ప 2 ది రూల్. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ ఫ్రాంఛైజీ ప్రాజెక్ట్‌లో అల్లు అర్జున్ మరోసారి టైటిల్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో వరుస అప్‌డేట్‌లను ఇస్తుంది చిత్రబృందం. ఈ మూవీ నుంచి ఇప్పటికే ట్రైలర్‌తో పాటు మూడు పాటలను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మరో సాంగ్‌ను అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి పీలింగ్స్ అనే పాట ప్రోమోను పుష్ప టీమ్ తాజాగా విడుదల చేసింది. కొచ్చిలో జరిగిన మూవీ ఈవెంట్‌లో అల్లు అర్జున్ ఈ పాట గురించి అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ప్రోమోను వదిలారు. ఈ పాటలోని పల్లవి లిరిక్స్‌కు సంబంధించి అన్ని భాషల్లోనూ మలయాళంలోనే ఉండనున్నాయి. ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న ఈ ప్రోమోను మీరు చూసేయండి.



## బిజీగా మారిన త్రిష

### సినిమాల మీద సినిమాలు

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ హీరోయిన్లలో టాప్‌లో ఉంటుంది చెన్నై సోయగం త్రిష. ఈ భామ ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళ భాషల్లో లీడింగ్ హీరోలతో సినిమాలు చేస్తోంది. త్రిష ఖాతాలో అజిత్ కుమార్ నటిస్తోన్న విదాముయార్చి, చిరంజీవి నటిస్తోన్న విశ్వంభర సినిమాలున్నాయి. దీంతోపాటు మాలీవుడ్ యాక్టర్ టొవినో థామస్ నటిస్తోన్న ప్రాజెక్ట్ కూడా ఉంది. కాగా 2025 జనవరిలో త్రిష అభిమానులు, ఫాలోవర్లకు డబుల్ ట్రీట్ ఇవ్వబోతుందన్న వార్త నెట్టింట రౌండప్ చేస్తోంది. విదాముయార్చి 2025 పొంగళ్ కానుకగా రాబోతున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు టొవినో థామస్ సినిమా కూడా జనవరిలోనే రాబోతుంది. టొవినో థామస్‌తో చేస్తున్న ఐడెంటిటీ మలయాళంలో త్రిష రెండో ప్రాజెక్ట్. ఈ రెండు సినిమాల విడుదల తేదీలపై క్లారిటీ రావాల్సి ఉండగా.. తాజా వార్తల ప్రకారం ఒకేసారి త్రిష డబుల్ ట్రీట్ ఇవ్వబోతుండటం ఖాయమైనట్టే. ఈ లెక్కన త్రిష అభిమానులకు మాత్రం పండగే అని చెప్పాలి. మరోవైపు మోహన్ లాల్‌తో రామ్, అజిత్ కుమార్–అధిక్ రవిచంద్రన్ గుడ్ బ్యాడ్ అగ్లీ ప్రాజెక్ట్, మణిరత్నం–కమల్ హాసన్ థగ్ లైఫ్ సినిమాలు కూడా త్రిష లైన్‌లో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన విదాముయార్చి టీజర్‌కు మంచి స్పందన వస్తోంది.



## అవును వచ్చే నెలలోనే నా పెళ్లి : కీర్తి సురేష్


గత కొంత కాలంగా జరుగుతున్న పెళ్లి ప్రచారంపై అగ్ర కథానాయిక కీర్తి సురేశ్ తాజాగా స్పందించారు. ఆ వార్తలను నిజం చేస్తూ.. వచ్చే నెలలో తన బాయ్‌ఫ్రెండ్‌ను పెళ్లాడనున్నట్లు స్పష్టం చేశారు. కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని కీర్తి సురేశ్ సందర్శించుకున్న విషయం తెలిసిందే. శుక్రవారం ఉదయం వీఐపీ విరామ దర్శన సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొన్నారు. దర్శనం అనంతరం ఆలయం వెలుపల కీర్తి సురేశ్ మాట్లాడారు. ఈ మేరకు పెళ్లి వార్తలపై స్పష్టతనిచ్చారు. గోవాలో తన పెళ్లి జరగనున్నట్లు ప్రకటించారు. అందుకే స్వామివారి దర్శనానికి వచ్చినట్లు వెల్లడించారు. మరోవైపు తన రిలేషన్‌షిప్ స్టేటస్‌పై కీర్తి సురేష్ బుధవారం అధికారిక ప్రకటన చేసిన విషయం తెలిసిందే. ప్రియుడు ఆంటోనీతో దీపావళి సందర్భంగా తీసుకున్న ఓ ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసింది. తమ స్నేహబంధం జీవితాంతం కొనసాగనుందని తెలిపింది. ఈ వార్త తెలుసుకున్న పలువురు సినీ సెలబ్రిటీలు కీర్తి సురేష్‌కు శుభాకాంక్షలు అందజేశారు. ఇక రిపోర్ట్స్ ప్రకారం.. డిసెంబర్ 11, 12 తేదీల్లో గ్రాండ్ వెడ్డింగ్ జరగనున్నట్లు తెలిసింది. ఈ వివాహ వేడుకకు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరుకానున్నట్లు సమాచారం.



## ఎలాంటి ఉల్లంఘన జరగలేదు : నయన తరుపున లాయర్

'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార , తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్ దంపతులపై మద్రాసు హైకోర్టులో రెండు రోజుల క్రితం దావా వేశారు. దీనిపై నయన్ తరఫు లాయర్ తాజాగా స్పందించారు. డాక్యుమెంటరీలో ఎలాంటి కాపీరైట్ ఉల్లంఘనా జరగలేదని స్పష్టం చేశారు. డాక్యుమెంటరీలో వినియోగించిన విజువల్స్ సినిమాలోనివి కావని తెలిపారు. అవి బీటీఎస్‌కు సంబంధించినవని స్పష్టం చేశారు. అది వ్యక్తిగత లైబ్రరీలో భాగం అని తెలిపారు. కాబట్టి అది ఉల్లంఘన కిందకు రాదని ఓ ఆంగ్ల మీడియాతో అన్నారు. మరోవైపు ఈ కేసుకు సంబంధించి మద్రాసు హైకోర్టులో తదుపరి విచారణ డిసెంబర్ 2న (సోమవారం) జరగనుంది. కాగా, నయన్.. ధనుష్ మధ్య గతకొంత కాలంగా వార్ కొనసాగుతున్న విషయం తెలిసిందే. నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. అయితే, ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాతగా వ్యవహరించిన 'నేనూ రౌడీనే' మూవీ షూటింగ్ క్లిప్పింగ్స్‌ని వాడుకున్నారు. ఆ క్లిప్పింగ్‌ను డాక్యుమెంటరీలో వాడుకునేందుకు అనుమతి లేకపోవడంతో రూ.10కోట్ల పరిహారం ఇవ్వాలని ధనుష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు నయనతారకు లీగల్ నోటీసులు కూడా పంపారు. ఈ క్రమంలోనే ధనుష్‌ని లక్ష్యంగా చేసుకొని నయనతార ఓ బహిరంగ లేఖను విడుదల చేసింది. చట్టపరంగా తేల్చుకుంటానని తేల్చి చెప్పింది. ప్రస్తుతం ఈ వ్యవహారం తమిళ చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలోనే ధనుష్ కోర్టును ఆశ్రయించడం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.





## గమ్ ఛేంజర్ నుంచి నాలుగో పాట, ట్రైలర్ ప్లాన్ అదుర్స్

స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో గ్లోబల్ స్టార్ రాంచరణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం గేమ్‌ఛేంజర్. బాలీవుడ్ భామ కియారా అద్వానీ, రాజోలు భామ అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 జనవరి 10న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేయనుండగా.. ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది శంకర్ టీం. గేమ్‌ఛేంజర్ నుంచి తాజాగా లాంచ్ చేసిన మూడో సాంగ్ నానా హైరానా ఫుల్ లిరికల్ వీడియో సాంగ్ కలర్‌ఫుల్‌గా సాగుతూ విజువల్ ట్రీట్ పక్కా అని చెబుతోంది. మరోవైపు ఇప్పటికే రిలీజ్ చేసిన రా మచ్చ, జరగండి జరగండి సాంగ్‌కు నెట్టింట మంచి స్పందన వస్తోంది. అప్పుడే నాలుగో పాట విడుదలతోపాటు ట్రైలర్ అప్‌డేట్‌కు సంబంధించిన వార్త అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం నాలుగో సింగిల్ డిసెంబర్ రెండోవారంలో రాబోతుంది. జనవరి మొదటివారంలో ట్రైలర్‌ను లాంచ్ చేయబోతున్నారు. నాలుగో పాట రాంచరణ్, అంజలి కాంబినేషన్‌లో వచ్చే మెలోడీ సాంగ్ అని తెలుస్తుండగా.. ఇది ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్‌లో రాబోతుందట. అయితే మేకర్స్ నుంచి దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో నవీన్ చంద్ర, సునీల్, శ్రీకాంత్, బాలీవుడ్ యాక్టర్ హ్యారీ జోష్, ఎస్‌జే సూర్య, సముద్రఖని, కన్నడ నటుడు జయరామ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్ రాజు నిర్మిస్తుండగా..ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com